RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




14 నవంబర్ 2024 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:140




**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**గాంధీభవన్‌లో బుధవారం మంత్రితో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ, హౌసింగ్ ,సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి భారీగా ప్రజలు తరలివచ్చి తమ అర్జీలను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి పాత్రికేయులతో మాట్లాడారు

లగచర్ల సంఘటనలో అసలు దోషులను త్వరలో మీడియా ముందుకు తీసుకువస్తామని ప్రకటించారు. పింక్ కలర్ ముసుగు అడ్డంపెట్టుకొని విధ్వంసం సృష్టిస్తున్నదెవరో ప్రజలకు తెలుసునన్నారు. ప్రజాసేవ చేసే అధికారులపై దాడులను సహించబోమని మంత్రి స్పష్టం చేశారు.

ప్రతి బుధవారం ప్రజలను కలిసేందుకు గాంధీభవన్‌లో ఈ మంత్రితో ముఖాముఖి కార్యక్రమం

నేను 9వ మంత్రిని-

2 నెలలుగా మంత్రితో ముఖాముఖి ఈ కార్యక్రమం జరుగుతోంది

ప్రజలు వచ్చి తమ సమస్యలు చెప్పుకున్నారు

ఇందిరమ్మ ఇల్లు, ధరణి సమస్యలు ఎక్కువగా నా దృష్టికి వచ్చాయి

ఎక్కువ దరఖాస్తులు ఇందిరమ్మ ఇళ్ల గురించే వచ్చాయి

భూముల ఉన్న వారిని కూడా గత ప్రభుత్వం ఎంతో ఇబ్బంది పెట్టింది

ఎన్నికల టైంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల ఆశలు చూపించారు

మొదటి విడతగా 4 నుంచి 5 లక్షలు ఇండ్లు మంజూరు చేస్తామని చెప్పాము

ప్రతి ఏటా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు జరుగుతుంది . ఇది నిరంతర ప్రక్రియ

400 చదరపు అడుగులో ఇల్లు కట్టుకోవాలి. డిజైన్ల షరతులు లేవు

గ్రామ సభలలో లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది

లబ్దిదారుల ఎంపికకు పైరవీలు అవసరం లేదు

కొత్త ఆర్. ఓ .ఆర్ .చట్టం తో భూ సమస్యలు పరిష్కరించాలని నిర్ణయం తీసుకున్నాము

అసెంబ్లీ లో కొత్త చట్టం వివరాలు వెల్లడిస్తాం

ప్రతిపక్ష నేతలు సలహాలు కూడా కొత్త చట్టం లో తీసుకుంటాం

ధరణిని తీసి బంగాళాఖాతంలో వేస్తామని చెప్పాము

ఇటీవల ధరణి బాధ్యతలు ఎన్ .ఐ .సి .కి ఇచ్చాము

నిరుద్యోగులు కూడా వచ్చి ఉద్యోగాలు అడిగారు

2 లక్షల రుణమాఫీ చేయాల్సి ఉంది, 27 రోజుల్లో 18 వేల కోట్లు చేసాము ఇంకా 13 వేల కోట్లు చేయాలి

2 లక్షల వరకు మాఫీ చేస్తాం

రైతు భరోసా కూడా ఇస్తాం

అప్పులు చేస్తూ ధనిక రాష్ట్రం అని చెప్పం

రైతుల నుంచి చివరి గింజ వరకు కొంటాం

రైతుల సమస్యలపై ధర్నాలు పాదయాత్రలు అవసరం లేదు

ఉదయం సీఎం మంత్రులతో మాట్లాడారు

సన్న ధాన్యంకు రూ. 500 బోనస్ ఇస్తాం

వారు అధికారంలో ఉన్నపుడు రైతుల ను జైళ్లలో పెట్టారు

ఇపుడు పచ్చ కండువా లతో రైతుల దగ్గరకు వస్తున్నారు

రాష్ట్రంలో రైతులు పండించిన చివరి గింజవరకు కొనుగోలుచేస్తాం

రైతాంగం ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

ప్రతిపక్ష పార్టీలు, రైతుబాట, పొలంబాట వంటి యాత్రలు చేయాల్సిన అవసరం లేదు

గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్రంలో భూ సమస్యలు ఏర్పడ్డాయి. ఇండ్ల సమస్య ఎదురైంది.

ఈ రోజుకూడా ప్రజలతో ముఖాముఖిలో ఇందిరమ్మ ఇండ్లు, భూసమస్యలపై దరఖాస్తులు వచ్చాయి

త్వరలో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ప్రారంభిస్తాము.

దేశానికి ఆదర్శంగా ఉండేలా కొత్త ఆర్వోఆర్ చట్టం 2024ను తీసుకురాబోతున్నాం

# కెసిఆర్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు

## సెక్రటేరియట్ ప్రెస్ మీట్ లో ఓప్యూటీ సీఎం భట్టి విక్రమార్క




హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి: పది సంవత్సరాలు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ని అడుగుతున్న ఇలా దాడులు చేయించడం కరెక్టేనా?

బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుడిగా బయటకు వచ్చి ఈ విషయంపై మాట్లాడండి.

ఇట్లా దాడులు చేయించడం పై సమాజానికి ఏం సందేశం ఇస్తారు?

ఈ దాడులు ఎటువైపు దారి తీస్తాయో మీకు తెలియదా?

ప్రజా ప్రభుత్వంలో పనిచేస్తున్న అధికారులకు ప్రభుత్వం అండగా ఉంటుంది..

కుట్రపూరితంగా దుర్మార్గమైన దాడుల పట్ల ప్రభుత్వం కఠినంగా ఉంటుంది..

ఉద్యోగులు అధైర్య పడవద్దు.. మీ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించండి.

నిత్యం పేద ప్రజల కోసం పని చేసే ఒక నిబద్ధత కలిగిన కలెక్టర్..

ఐటీడీఏ లో అమాయకులైన గిరిజన ప్రజల కోసం పని చేసిన అధికారి

ప్రజల కోసం ప్రభుత్వం తరుపున ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద ఎలా ఆదుకోవాలని వచ్చిన జిల్లా మెజిస్ట్రేట్ అధికారి పైన దాడులు చేయిస్తారా ..?

దాడికి కారుకులైన వారు ఎవరైనా వదిలిపెట్టాం.. వెనుక ఎంత పెద్ద వారు ఉన్న చట్ట ప్రకారం శిక్షిస్తాం.

అమాయకులను బలిచేసి లబ్ధిపొందాలని కెసిఆర్,కేటీఆర్,హరీష్ చూస్తున్నారు....

నాడు కూడా ఉద్యమంలో అమాయకులు బలిదానాలు చేసుకుంటే మీ కుటుంబం రాజకీయ లబ్ధి పొందింది....

మరలా ఇప్పుడు కూడా అలాగే అమాయకులను రెచ్చగొట్టి అధికారుల మీద దాడులు చేపించి కెసిఆర్ కుటుంబం రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారు....

వారణాసిలో సాయిబాబా వివాదం

వార్తా 2 లో

# వాయనాడ్ ఉపఎన్నిలో లోక్‌సభ స్థానానికి తన సోదరి ప్రియాంక ను గెలిపించాలి :రాహుల్ గాంధీ

వాయనాడ్, నవంబర్ 13వాయనాడ్ ఉపఎన్నిలో లోక్‌సభ స్థానానికి తన సోదరి ప్రియాంక ప్రయత్నానికి మద్దతు ఇవ్వాలని రాహుల్ గాంధీ వయనాడ్ ఓటర్లను కోరారు. ఆమె పార్లమెంటులో తమ "వాణి"గా ఉంటుందని ఆయన వారికి హామీ ఇచ్చారు.వయనాడ్ ఉపఎన్నికలు: ప్రియాంక గాంధీకి మద్దతుగా వాయనాడ్‌లో జరిగిన బహిరంగ సభలో లోక్‌సభ ప్రతిపక్ష

వాయనాడ్‌లోని ఓటర్లను బయటకు వచ్చి నేటి ఉప ఎన్నికల్లో ఓటు వేయాలని మరియు లోక్‌సభ నియోజకవర్గానికి తన సోదరి ప్రియాంక గాంధీ కి మద్దతు ఇవ్వాలని కోరారు.

సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %శ%లో ఒక పోస్ట్‌లో, ఎల్ ఓ పి ఇలా వ్రాశారు, "నేను వాయనాడ్‌లోని నా కుటుంబాన్ని చేరదీస్తున్నాను-ఈ ఎన్నికల్లో, నా సోదరి ప్రియాంక గాంధీ పార్లమెంట్‌లో మీ వాయిస్‌ని వినిపించడానికి సిద్ధంగా ఉన్నారు."

పోస్ట్ జోడించబడింది, "ఆమె కేవలం ప్రతినిధి మాత్రమే కాదు-ఆమె మీ సోదరి, మీ కుమార్తె మరియు మీ న్యాయవాది. ఆమె వయనాడ్ యొక్క పూర్తి సామర్థ్యాన్ని అన్‌లాక్ చేయడంలో సహాయపడుతుందని నాకు నమ్మకం ఉంది. మీరందరూ బయటకు వచ్చి, ఓటు వేసి, ఆమెకు మద్దతు ఇవ్వాలని నేను కోరుతున్నాను. అందరం కలిసి అద్భుతమైన విజయాన్ని అందుకుంటాం!"కేరళలోని వయనాడ్ లోక్‌సభ నియోజకవర్గంలో బుధవారం నవంబర్ 13న ఉప ఎన్నిక జరుగుతోంది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గతంలో ఆమె సోదరుడు ప్రాతినిధ్యం వహించిన వయనాడ్ నుంచి ఎన్నికల బరిలోకి దిగుతున్నారు.

రాహుల్ గాంధీ 2019 మరియు 2024 లోక్‌సభ ఎన్నికల్లో వయనాడ్‌లో విజయం సాధించారు. అయితే, అతను 2024 సాధారణ ఎన్నికలలో గెలిచిన ఉత్తరప్రదేశ్‌లోని తన రాయ్‌బరేలీ సీటును నిలుపుకోవడం కోసం దానిని ఖాళీ చేశాడు.వాయనాడ్‌లో 1,000కు పైగా బూత్‌లలో ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమైందని, ప్రత్యేక భద్రతా చర్యలు అమలు చేసినట్లు అధికారులు తెలిపారు.

వాయనాడ్‌లో దాదాపు 14 లక్షల మంది ఓటర్లు ఉన్నారు.

జూన్ 4 సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన కొన్ని రోజుల తర్వాత, తన సోదరి ప్రియాంక తన ఎన్నికల అరంగేట్రం చేయడానికి మార్గం సుగమం చేస్తూ, రాయ్‌బరేలీ స్థానాన్ని నిలబెట్టుకుంటారని మరియు వయనాడ్ స్థానాన్ని ఖాళీ చేస్తారని కాంగ్రెస్ ప్రకటించింది.

వాయనాడ్‌లో లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ అభ్యర్థి సత్యన్ మొకేరి, నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ అభ్యర్థి నవ్య హరిదాస్ మరియు మరో 13 మందితో ప్రియాంక పోటీ చేస్తున్నారు ఒకవేళ ఎన్నికైతే, ప్రియాంక పార్లమెంటు సభ్యురాలు (ఎంపీ)గా పార్లమెంటులో అడుగుపెట్టడం ఇదే తొలిసారి. ముగ్గురు గాంధీ కుటుంబ సభ్యులు – సోనియా గాంధీ, రాహుల్ మరియు ప్రియాంక కలిసి పార్లమెంటుకు రావడం కూడా ఇదే మొదటిసారి అవుతుంది

# కొడంగల్ ఘటనపై బిజెపి వ్యాఖ్యలు అర్ధరహితం బిజెపి, బిఆర్‌ఎస్ ఒక్కటే..

## తెలంగాణ భవన్ ఢిల్లీ నుండి...భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్‌రెడ్డి



కొడంగల్ ఘటనపై బిఆర్‌ఎస్ నాయకుల విమర్శలకు బిజెపి మద్దతు ఇవ్వడం సిగ్గుచేటని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి విమర్శించారు.

గత పది ఏండ్ల పాలన అంటే చీకటి జీవోలు, సెక్రటేరియట్ లో మంత్రులు ఉండరు,ముఖ్యమంత్రి ఉండరు,ప్రగతి భవన్ లో ఎవరు ఉండరు.

గత పది సంవత్సరాలు అరాచక పాలన

ప్రతిపక్షాలు అసెంబ్లీకి వస్తారంటే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టి కూడా చర్చిద్దాం

జిల్లా మెజిస్ట్రేట్ పై భౌతికదాడులకు పాల్పడటం అప్రజాస్వామికమని ప్రతిపక్షపార్టీలు ఖండించకపోగా ఘటనకు కాంగ్రెస్ పార్టీ కారణమని చెప్పడం అర్ధరహితమన్నారు.

కలెక్టర్ పై రైతుల దాడి కాదని బిఆర్‌ఎస్ నాయకుల దాడే అని ఋజువైనా బిజెపి ఏమీ జరగలేదని అనడం మరి విచిత్రంగా ఉందని చెప్పారు.

బిజెపి,బిఆర్‌ఎస్ లోపాయకారి ఒప్పందానికి నిదర్శనంగా మహారాష్ట్ర ఎన్నికలలో మద్దతు ఇవ్వడమే అని అన్నారు.

మహారాష్ట్ర లో బిజెపి కి బిఆర్‌ఎస్ మద్దతు ఇవ్వడం చూస్తే ఎన్ని సీట్లు వస్తాయో తెలుస్తుందన్నారు.

కేంద్రప్రభుత్వ సర్వీసు అయిన జిల్లా కలెక్టర్ పై జరిగిన దాడి పట్ల కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి నాయకులే ఏమి కాలేదని బాధ్యతారహితంగా మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు

అమృత్ పథకంలో అవినీతి అని కేటిఆర్ కేంద్ర పెద్దలతో మంతనాలు సాగించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని బిజెపి, బిఆర్‌ఎస్ ఒకేకోవలోకి చెందినవని అన్నారు.

కొడంగల్ లో జరిగిన ఘటనను బిజెపి పార్టీ ఏమి జరిగనట్లుగా ఈ రోజు మాట్లాడడం చూస్తుంటే బిజెపికి బీఆర్‌ఎస్ కి ఏదో జరుగుతున్నట్లుగా తెలుస్తుంది

మహారాష్ట్ర ఎన్నికలో టిఆర్‌ఎస్ పార్టీ ఓపెన్ గా బిజెపికి సపోర్ట్ చేస్తుంది

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పథకాలు అమలు కాలేదని బిఆర్‌ఎస్ చెప్పుకుంటుంది

కానీ మహారాష్ట్రలో బిజెపికి బీఆర్‌ఎస్ పార్టీ సపోర్ట్ చేస్తుంది

కొడంగల్ లో బి ఆర్ ఎస్ నాయకులు కలెక్టర్పై దాడికి ప్రయత్నం చేస్తే మేము వాస్తవాలను ప్రజలకు చెప్పే ప్రయత్నం చేస్తుంటే బిజెపి ముఖ్య నాయకులు ఆ ఘటనను తప్పు పడుతు ఏమి జరగలేదని కాంగ్రెస్ పార్టీ ఈ వ్యవహారాన్ని ప్రాజెక్ట్ చేస్తుందని అంటున్నారు.

తెలంగాణలో బిఆర్‌ఎస్, బిజెపి పార్టీకి 8 సీట్లను ఇక్కడ ప్రాంత ప్రజలిచ్చారు. ఇప్పుడు మహారాష్ట్రలో బిజెపికి బిఆర్‌ఎస్ సపోర్ట్ చేస్తున్నది

ఢిల్లీ లో అమృత్ పథకానికి సంబంధించిన అంశాన్ని అడ్డం పెట్టుకొని మాట్లాడుతుడు,కేటీఆర్ తను కేవలం బిజెపి పెద్దలతో మంతనాలు చేయడానికి ఇక్కడికి వచ్చారని

తెలంగాణ ప్రజలనుకుంటున్నరు, నిన్న ఐఏఎస్ ఆఫీసర్ పై జరిగిన దాడిని సెంట్రల్ లో గవర్నమెంట్లో ఉన్న బిజెపి పార్టీ కూడా బాధ్యత లేకుండా మాట్లాడం చాలా విడ్డూరంగా ఉందని,తెలంగాణ ప్రజల అర్థం చేసుకోవాలి

బిజెపి బీఆరెస్ ఒకటే

సృజన్ అనే వ్యక్తి రేవంత్ రెడ్డి బామ్మర్ది కాదు

కల్వకుంట్ల కన్నారావు కి,కేటీఆర్ కి ఎంత దూరం ఉందో సృజన్ అనే వ్యక్తికి రేవంత్ రెడ్డి కి అంతే దూరం ఉంది

షోద అనే కంపెనీ డైరెక్టర్ దీప్తి గారు పాలేరు ఎమ్మెల్యే కూతురు

కేటీఆర్ గారు ఎప్పుడు వాస్తవాలు మాట్లాడాలి, ప్రభుత్వం పై బురద చల్లడమే కాదు

ఒక జిల్లా కలెక్టర్ పైన దాడి జరిగితే కేటీఆర్ గొప్పగా చెప్పుకుంటుండు, మేము పదేళ్లు పాలనలో ఉన్నాం ఎప్పుడైనా గిట్లాటి సంఘటన లు జరిగాయా అని

అప్పుడు ప్రతిపక్షం లో ఉన్నది కాంగ్రెస్ పార్టీ మీలాగా మేము చేయలేదు

కొడంగల్ అభివృద్ధి జరుగుతుందని అక్కసు తోని కుట్ర పన్ని రైతుల ముసుగులో టిఆర్‌ఎస్ నాయకులు కలెక్టర్ పై దాడి చేశారు

సంక్షేమ పథకాలను ఒకదాని తర్వాత ఒకటి అమలు చేసుకుంటూ వస్తున్నాం

బీజేపీ, %దీ=నా% తెలంగాణ ప్రజలను తప్పుతోవా పట్టిస్తున్నారు

మీలాగా మేము చీకటి టెండర్ లు వేయలేదు

తెలంగాణ ప్రజలకు వస్తావాలు తెలియయాలి

ప్రభుత్వం మీద బురద చల్లడమే కాదు, వాస్తవాలు కూడా మాట్లాడడాలి కేటీఆర్...

ప్రజాబలం

14 నవంబర్ 2024 గురువారం

# కులగణన భవితకు మార్గం

దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేసేదే కుల గణన. ఇది దేశ అభివృద్ధికి తోడ్పడుతుంది. ప్రభుత్వం 50% రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేసి పేదలను, వెనుకబడిన కులాలను వృద్ధి ప్రక్రియలతో మమేకం చేయాలి. కుల గణనను పేదరిక కోణం నుంచి చూడాలి. అప్పుడు ఎవరికీ ఏమీ అభ్యంతరం ఉండదు. కులగణన వలన అందరి అభివృద్ధికి మార్గం ఏర్పడుతుంది. నిరుపేద వర్గాలకు వారి జనాభా దామాషా ప్రకారం సంపద, ఉద్యోగం, రాజకీయ అవకాశాల్లో వారి వాటా వారికి దక్కినప్పుడు దేశ అభివృద్ధి అందరిదీగా ఉంటుంది. అనేక గణాంక వివరాల ప్రకారం, కుల సంఘాల ప్రకారం దేశంలో 80% జనాభా ప్రభుత్వ రాయతీలతో అభివృద్ధికి రావాలని తాపత్రయపడుతున్నారు. లోపభూయిష్టమైన వృద్ధి ఫలితం ఇది. ప్రభుత్వ ఉద్యోగాలు ఘనంగా తగ్గిపోయాయి. పేదరికం పెరిగిపోయింది. కులాల గణాంకాలు తెలియకపోతే పేదరికం. నిరుద్యోగాన్ని అంచనా వేయలేము. అందుకే కుల గణన తెలంగాణలోనే కాకుండా దేశమంతటా నిర్వహించడమే ఈ సమస్యకు పరిష్కారం. చక్రవ్యూహంలో చిక్కుకున్న అభిమన్యుడు లాగా నేడు ప్రభుత్వాల గతి ఉంటోంది. ఇటు రాజ్యాంగం, అటు ప్రజాస్వామ్యం వైఫల్యంతో దేశంలో 80 శాతం మంది తమను ఆదుకోవాలని అంటున్నారు. ప్రజల ఈ దుస్థితిని మార్చాలి. కులం వర్గం ఒకటిగా ఉన్న మన సమాజాన్ని సమ సమాజంగా ఎలా మార్చేది? నిలువునా చీలిన సమాజాన్ని సమాంతర పరిచేది ఎవరు? కులాల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలియకుంటే ప్రభుత్వాలు చేపట్టే పథకాలు ఉపాధి అవకాశాలు ఎలా పేదలకు చేరుతాయి? 78 వసంతాల స్వాతంత్ర్య భారతావనిలో ఏ కులం వారు ఏ మేరకు ఆర్థికంగా, రాజకీయంగా సామాజికంగా అభివృద్ధి చెందారు? అసలు అభివృద్ధిలో పాలుపంచుకున్నారా? లేదా అని తెలుసుకోవడం తక్షణావసరం. కులాల గణాంకాలు తెలియకపోతే పేదరికం నిరుద్యోగాన్ని అంచనా వేయలేము. ఇంకా కొన్ని కులాలే సమాజాన్ని శాసిస్తు న్నాయన్న వాదన వాస్తవం అవునా కాదా తేల్చకపోతే సమాజం సంఘర్షణకు లోనై దేశం అస్తవ్యస్తమైపోయే ప్రమాదం ఉంది. దేశ ప్రజల సామాజిక ఆర్థిక స్థితిగతులు తెలుసుకోవాలంటే ఎస్సీ, ఎస్టీ జన గణన మాదిరిగానే మిగతా కులాల జనాభా లెక్కల సేకరణ కూడా జరగాల్సి ఉంది. దేశంలోని సుమారు 65 శాతం జనాభా 35 ఏళ్ల లోపు వారు. వీరికి నిరుద్యోగం చదువుకు తగిన ఉద్యోగం లేకపోవడం ప్రధాన సమస్యలు దేశంలో సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామనే వాగ్దానం ఆసరాగా 2014లో బీజేపీ అధికారంలోకి వచ్చింది కానీ అలా జరగలేదు. దేశంలో నిరుద్యోగం పరిష్కారానికి వృద్ధిరేటు పెంపుదలకు దారి ఏమిటో చర్చ ముమ్మరంగా కొనసాగుతూనే ఉంది. నేడు దేశంలో ఆర్థిక వృద్ధి కొందరిదిగానే ఉంది. అది అందరిదీ కావాలంటే కులగణన చేసి పేదలను గుర్తించి వారిని వృద్ధి ప్రక్రియలో మమేకం చేయాలి గాని ఉచితాలతో నోరు ఊరించే వారి భవిష్యత్తును నిర్వీర్యం చేయకూడదు. కుల వ్యవస్థ వివక్ష వల్లే దేశంలో అసమానతలు ఉన్నాయి. అసమానతల వలన ప్రజల కొను గోలు శక్తి అత్యల్ప స్థాయిలో ఉంది. దీని వలన వృద్ధి ప్రక్రియ పురోగమనంలో లేదు. ఇది దేశ భవిష్యత్తుకు మార్గ నిర్దేశం చేస్తుంది. అలాగే దేశ జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న వృత్తి కులాల జనాభా ఎంతో, వారి స్థితిగతులు ఏమిటో జనాభాలో అత్యధికంగా ఉన్నా, అధికారంలో మాత్రం తమ వాటా దక్కకపోవడంలోని అంతరం ఏమిటో, ఈ దోపిడీ అంతు తేల్చాలంటే కులాల వారీగా సమగ్ర జనగణన సేకరణ అత్యంత ఆవశ్యంగా గుర్తించాలి. లేకపోతే ప్రభుత్వాలు అగ్ర వర్ణాల ప్రభుత్వాలుగా మిగిలిపోతాయి. ఏ కులం ప్రజలు తాము అభివృద్ధి చెందలేదని వాపోతున్నారో తెలుసుకుని చేయూతనివ్వాలి. అంతేగాని కులాల మధ్య చిచ్చు పెట్టే రిజర్వేషన్ రాజకీయాలతో రాజకీయ పదవులకు పాలకులు ఆశపడితే సమాజం సంఘర్షణకు లోనై శాంతిభద్రతలు లోపించి అభివృద్ధి కుంటుపడుతుంది. మానవ అభివృద్ధి అంటే అన్ని కులాల అభివృద్ధి ముఖ్యమే కదా. రాజ్యాంగ పదవులలో ఉన్నవారు కులాల పెద్దలుగా ఉండక సామాజిక పెద్దలుగా ఉండాలి. కుల రాజకీయాలు చేయకూడదు. కొన్ని కులాలను వెనుకబడిన తరగతులు చేర్చడం, మరలా తీసేయడం వల్ల వారు అధోగతి పాలయ్యారు. దేశంలో ఎవరి దగ్గర ఎంత ఆర్థిక వనరులు ఉన్నాయో తేలాలి. కొన్ని సర్వేల ప్రకారం మన దేశంలో ఉన్నత ఆదాయ వర్గాలకు చెందిన ఒకే ఒక శాతం చేతిలో 40 శాతం పైగా సంపద ఉన్నది. ఇలాంటి అసమానతలు తొలగించాలంటే దేశ సంపద అందరికీ చెందాలంటే రిజర్వేషన్ పరిమితి 50% తొలగించి పేదలకు అందే విధంగా రిజర్వేషన్లు పెంచి తద్వారా దేశాభి వృద్ధిలో అందరూ పాలుపంచుకునే విధంగా ఉండాలి. లేనియెడల సాంఘిక సంఘర్షణకు దారితీస్తుంది. ప్రభుత్వాలు జాగ్రత్తగా రాజ్యాంగ పరిమితులకు లోబడి ముందుగా నిరుపేదలు ఎవరో తేల్చాలి. ఇప్పటివరకు జరిగిన అభి వృద్ధిలో బాధితులు ఎవరో తేల్చాలి వారికి భవిష్యత్తు భరోసా కల్పించాలి. అదే దేశాభివృద్ధి అజెండాగా ఉండాలి. కులగణన లెక్కల సేకరణ కాకూడదు. సమ సమాజం వైపు దేశాన్ని నడిపించేదిగా కులగణన దోహదపడాలి. దేశ అభివృద్ధిలో ఎవరు పాలుపంచుకుంటున్నారో లేరో తెలిసేది కుల గణనలతోనే అని ఎప్పటినుంచో ఎందరో చెబుతుంటే ప్రభుత్వాలు తాత్సారం ఎందుకు చేస్తున్నాయి? దేశంలో ఎవరు ఏ మేరకు స్వదేశీ పాలనలో అభివృద్ధి ఫలాలు అందుకున్నారు? ఎవరు అభివృద్ధిలో సమ్మిళితమైనారు. అభివృద్ధి ఫలాలు ఎవరు పొందలేకపోయారు? ఇలాంటి వాటిని అంచనా వేయడానికి కులాలవారీగా జనాభా సేకరణ దేశంలో అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలు చేపడితే దేశ ప్రజల ఆర్థిక పరిస్థితి తెలుసుకునేందుకు వీలవుతుంది. విభజించు పాలించు విధానంతో కులాల మధ్య చిచ్చు పెడుతూ, మతాల మధ్య చిచ్చుపెడుతూ పాలన సాగించే విధానానికి స్వస్తి చెప్పి కుల, జనగణ సేకరణను చేపట్టడం ప్రభుత్వాల తక్షణ కర్తవ్యం. కులం అనేది సామాజిక వర్గం అది వెనకబడిపోతే ఆర్టికల్ 16 (4) ప్రకారం ప్రభుత్వం వెనుకబడిన కులంగా ప్రకటించాలి ఆర్టికల్ 15(4), 15(5) ప్రకారం సామాజికంగా, విద్యాపరంగా వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రభుత్వాలు సహాయ సహకారం అందించి అభివృద్ధి పరచాలి.

# నేతన్న కుటుంబానికి రెండు లక్షల ఆర్థిక సహాయం::ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**నేతన్నలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వ చర్యలు**

**త్వరలోనే ముఖ్యమంత్రి చేతుల మీదుగా నూలు డిపో ఏర్పాటు**

**తక్షణ సహాయం కింద 2 లక్షల చెక్కును అందించి నేతల కుటుంబాన్ని ఓదార్చిన ప్రభుత్వ విప్**



**సిరిసిల్ల ప్రజాబలం ప్రతినిధి:** సిరిసిల్ల పట్టణంలో ఆత్మహత్య చేసుకున్న నేతన్న కుటుంబానికి ప్రభుత్వం తరపున రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు.

బుధవారం ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం గణేష్ నగర్ లోని నేత కార్మికుడు ఎర్రం కొమురయ్య కుటుంబాన్ని పరామర్శించారు.

ఇబ్బందులు తాళ లేక నేత కార్మికుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన సిరిసిల్ల జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. సిరిసిల్ల పట్టణంలోనే గణేష్ నగర్ కు చెందిన ఎర్రం కొమురయ్య అనే వ్యక్తి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ బుధవారం నేరుగా నేతన్న ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస మాట్లాడుతూ కొమురయ్య మరణం చాలా బాధ కలిగించిందని, సిరిసిల్ల చేనేత కార్మికులు ఆత్మహత్య చేసుకోవడం సమస్యకు పరిష్కారం కాదని, ధైర్యంగా ఉండాలని అన్నారు. మనపై ఆధారపడి ఉన్న కుటుంబ సభ్యులను బాధ పెట్టవద్దని అన్నారు. కొమురయ్య భార్య దివ్యాంగురాలు ఉందని, ప్రభుత్వం తరపున తక్షణ సహాయం కింద రెండు లక్షల రూపాయలను కుటుంబానికి అందించామని,

ఈ సంఘటన గురించి తెలియగానే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్లి కుటుంబానికి సహాయం అందెలా చేసామని అన్నారు.

నేత కార్మికులు ఎవరు ఒత్తిడికి గురికాకుండా కుటుంబ సభ్యులను చూసుకునేందుకు నిలబడాలని, ఇలాంటి ఘటనలకు ప్రేరేపితులు కావద్దని, ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని ఎటువంటి ఆందోళన అవసరం లేదని అన్నారు. నేత కార్మికులు ఏదైనా సమస్య ఉంటే అధికారుల దృష్టికి తీసుకుని వెళ్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు.

రాబోయే రోజులలో నేత కార్మికులకు మెరుగైన రీతిలో ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రజా ప్రభుత్వం పదవి బాధ్యతలు తీసుకున్న తర్వాత అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. రైతన్నలు నేతన్నలు నిరుద్యోగ యువత మహిళలు అన్ని వర్గాలకు సంక్షేమానికి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.

రెండు రోజుల క్రితం భార్యా భర్తలు మరణించిన ఘటన కూడా చాలా బాధ కలిగించిందని , ఆ కుటుంబంలోని పిల్లలకు ఉన్నత చదువులు చదివినందుకు ప్రభుత్వ తరపున సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.

ఆసాములు, నేత కార్మికులకు పని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, వేములవాడ క్లస్టర్ జోన్లు త్వరలోనే నూలు యాడ్ 50 కోట్లతో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించుకుంటామని అన్నారు.

నూలు డిపో ద్వారా 80 శాతం క్రెడిట్ ద్వారా ఆసాములకు అందించి తయారుచేసిన బట్టను ప్రభుత్వమే కొనుగోలు చేసేలా ప్రణాళిక తయారు చేశామని అన్నారు. చేనేత క్లస్టర్ గా ఉన్న మన జిల్లాలో నూలు యార్డు రావడం మనకు బాగా ఉపయోగపడుతుందని అన్నారు.

బ్యాంకు ద్వారా చేనేత సంఘాలకు అవసరమైన రుణాలు కూడా అందిస్తామని అన్నారు.నేత కార్మికులకు శాశ్వతంగా మంచి ఉపాధి చూపించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఆత్మహత్య లాంటి నిర్ణయాలు తీసుకోవద్దని ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల తహశీల్దార్ ఎం.ఉమారాణి, ఎడి హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ సాగర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడి వర్సెస్ జేసీ...



అనంతపురం, నవంబర్ 13, ఏపీ రాజకీయాల్లో రాయలసీమ ప్రాంతం కీ రోల్ పోషిస్తుంటుంది. కానీ ఉమ్మడి అనంతపురం జిల్లా గుంతకల్ నియోజకవర్గం మాత్రం సైలెంట్ గానే ఉండేది. ఏపీ విభజన తర్వాత ఒకసారి టీడీపీ తరఫున జితేంద్ర గౌడ్.. వైసీపీ తరఫున వెంకట్రామిరెడ్డి గెలిచారు. ఇద్దరు కూడ ఎక్కడ పెద్దగా వార్తల్లో నిలిచేవారు కాదు. వీరిద్దరిపై కూడా పెద్దగా రాజకీయ ఆరోపణలు లేవు. పెద్దగా వార్తల్లో నిలవని ఈ నియోజకవర్గాన్ని తన ఎంట్రీతోనే హాట్ టాపిక్ గా మార్చారు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం. వైసీపీ హయాంలో కర్నూలు జిల్లా ఆలూరు ఎమ్మెల్యేగా గెలుపొంది. 2022లో మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో మంత్రిగా ఛాన్స్ కొట్టేశారు. గత ఎన్నికల సమయంలో గుమ్మనూరు జయరాంను ఆలూరు నుంచి తప్పించి కర్నూలు ఎంపీ అభ్యర్థిగా ప్రకటించింది వైసీపీ. ఆలూరు ఇన్‌చార్జ్‌గా జయరాం వ్యతిరేక వర్గానికి చెందిన జడ్పీటీసీ విరుపాక్షను ప్రకటించింది. దాంతో అలకబూనిన జయరాం.. టీడీపీ గురికి చేరి.. గుంతకల్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా గెలిచే వరకు బాగున్నా.. ఆ తర్వాత తన సోదరులను, కుమారుడిని నియోజకవర్గంలో పెట్టి.. ఏదో చుట్టపుచూపుగా నియోజకవర్గానికి వస్తూ పోతున్నారని విమర్శలు వస్తున్నాయట. గుంతకల్ లో తన కుమారుడిని.. గుత్తిలో తన సోదరుడికి బాధ్యతలు అప్పగించి.. ఆయన మాత్రం ఆలూరు పైనే ఫోకస్ పెంచారట. ఇక్కడ సోదరుడు, కుమారుడు షాడో ఎమ్మెల్యేలుగా అధికారం చెలాయిస్తున్నారని.. ప్రత్యర్థి పార్టీతో పాటు అధికారపక్షం సభ్యులు కూడ పెద్ద ఎత్తున రాజకీయ ఆరోపణలు చేస్తున్నారట.ఇదంతా ఒక ఎత్తైతే.. రాష్ట్రంలో మొట్టమొదటిగా ఇసుక అక్రమణా రవాణా స్టార్ట్ అయింది గుంతకల్ నియోజకవర్గం నుంచి అని పెద్దఎత్తున వార్తలు వచ్చాయి. అందులోనూ పక్క నియోజకవర్గం అయిన తాడిపత్రిలో.. ఇసుక అక్రమ రవాణా చేస్తుండడంతో అప్పట్లో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. దీనిపై తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే ప్రస్తుతం మున్సిపల్ చైర్మన్ జేసీ భాకర్ రెడ్డి.. ఆ సదరు ఎమ్మెల్యే పేరు చెప్పకుండానే.. వార్నింగ్ ఇస్తున్న అంటూ సంచలనం రేపారు. ఒకవేళ నా నియోజకవర్గంలో నువ్వు వేలు పెడితే.. నేను నీ నియోజకవర్గంలో ఎంటర్ అవ్వాల్సి వస్తుంది అంటూ స్టేట్మెంట్ ఇవ్వడం కలకలంగా మారిందట.రేషన్ బియ్యం రవాణాలో కూడా గుంతకల్ నియోజకవర్గం నుంచే స్టార్ట్ అయ్యిందని వాదనలు వినిపిస్తున్నాయట. దీనిపై విచారణ జరిపి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారట. అంతే కాకుండా మద్యం షాపులు టెండర్లపై కూడా ఎమ్మెల్యే వర్గీయులే పెత్తనం సాగించారని టీడీపీ నేతలే ఆరోపిస్తున్నారట. ఇక ఇటీవల ఓ టీడీపీ మహిళ కార్యకర్త తన భూమిని ఎమ్మెల్యే బంధువులు కబ్జా చేశారని ధర్నా చేయడంతో వారి అనుచరగణం టెన్షన్ లో పడ్డారట. దీంతో ఎమ్మెల్యే హుటాహుటిన జిల్లా కలెక్టర్ ని కలిసి.. తన పేరుతో కొంతమంది బెదిరింపులకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారట.మరోవైపు ఎమ్మెల్యేపై వస్తున్న ఆరోపణల సంగతి అటు ఉంచితే.. గెలిపించిన నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా.. ఆలూరు పైనే దృష్టిని సారించారని చర్చ నడుస్తోందట. ఉమ్మడి అనంతపురం జిల్లాలోకి మంత్రులు వచ్చినా కూడా జయరాం.. అటువైపు కూడా వచ్చి పలకరించకుండా ఉంటున్నారని కూటమి నేతలు మండిపడుతున్నారట. ఇటీవల అనంతపురం జిల్లాలో డీఎస్పీ ల పాసింగ్ ఔట్ పరేడ్ కు హోం మంత్రి అనిత, డీజీపి ద్వారక తిరుమల రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారట. తొలిసారిగా అనంత పర్యటనకు వచ్చిన హోం మంత్రిని కలిసేందుకు జిల్లాలో అందరు ఎమ్మెల్యేలు వచ్చారట. కానీ ఒక్క గమ్మనూరు జయరాం మాత్రమే ఆ కార్యక్రమానికి హాజరు కాకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారట.నాడు వైసీపీలో ఫైర్ బ్రాండ్ అనిపించుకొని.. టీడీపీ గూటికి చేరిన ఎమ్మెల్యే జయరాం తనపై వస్తున్న ఆరోపణలకు ఏ విధంగా చెక్ పెడతారు ? జేసీ వార్నింగ్ కి బదులిస్తారా ? షాడో ఎమ్మెల్యేల వ్యవహారాన్ని చక్కబెట్టి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటారా అనే ప్రశ్నలు చర్చనీయాంశంగా మారాయట. మరి కూతమి తమ్ముళ్లు ఎమ్మెల్యే వైఖరిపై ఎలా స్పందిస్తారు అనేది కూడా సస్పెన్స్ గా మారింది.

# వారణాసిలో సాయిబాబా వివాదం

కాశీ, నవంబర్ 13, (న్యూస్ పల్స్) తిరుపతి లడ్డూ వివాదం కొనసాగుతుండంగానే... దేశంలో మరో వివాదం తెరమీదకు వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో సాయిబాబా విగ్రహాల తొలగింపు ఇప్పుడు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. అసలు ఏం జరుగుతుంది.. ఎందుకు విగ్రహాలు తొలగిస్తున్నారో తెలియాలంటే ఈ వార్తా కథనం చదవాల్సిందే. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో 14 ఆలయాల్లోని సాయిబాబా విగ్రహాలను 'సనాతన్ రక్షక్ సేన' అనే సంస్థ తొలగించింది. మరికొందరు సాయిబాబా విగ్రహాలకు ముసుగులు వేశారు. అజయ్ శర్మ అనే వ్యక్తి ఈ సనాతన్ రక్షక్ సేనకు నాయకత్వం వహిస్తున్నారు. అయితే వారణాసిలోని మరో 28 ఆలయాల్లోని సాయిబాబా విగ్రహాలను తొలగించడమే లక్ష్యంగా ఈ సంస్థ ముందుకు సాగుతోంది.సాయిబాబా విగ్రహాల తొలగింపుపై అజయ్ శర్మ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. "సాయిబాబా భక్తులు ఆయనకు సంబంధించిన దేవాలయంలో మాత్రమే పూజలు చేయాలి.సనాతన ధర్మం గురించి తెలియని కొందరు ఇతర దేవాలయాల్లో సాయిబాబా విగ్రహాలను ప్రతిష్టించారు. చనిపోయిన వ్యక్తి విగ్రహం.. గుడిలో ఉండకూడదు. సనాతన ధర్మంలో ఇది లేదు. సూర్యుడు, విష్ణువు, శివుడు,శక్తి, గణేశుడు.. ఈ ఐదుగురు దేవుళ్లను, దేవతా విగ్రహాలను మాత్రమే ఆలయంలో ప్రతిష్టించి పూజించాలి. మరోవైపు ఈ అంశంపై శంకరాచార్య స్వామి స్వరూపానంద సరస్వతి కూడా స్పందించారు. సాయిబాబా హిందూ దేవుడు కాదు. ప్రాచీన గ్రంథాలలో సాయిబాబా పేరు ప్రస్తావన లేదు. అసలు సాయిబాబా ఎవరు? ఆయన భగవంతుడు కాదు. మీరు పూజ చేయాలనుకుంటే ఇంట్లోనో.. మరోచోటనో పెట్టి పూజించండి. హిందూ దేవతామూర్తుల విగ్రహాలు ఉన్న చోట సాయిబాబా విగ్రహాలు పెట్టడాన్ని మేం వ్యతిరేకిస్తున్నాం" అని ఆయన అన్నారు.సాయిబాబాను పూజించేందుకు తాము వ్యతిరేకం కాదని సనాతన్ రక్షక్ సేన సభ్యులు కూడా తెలిపారు. హిందూ దేవుళ్ల ఆలయాల్లో సాయిబాబా విగ్రహాలను పెట్టేందుకు అనుమతిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు సాయిబాబా విగ్రహాల తొలగింపుపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వివాదం చర్చనీయాంశమైంది. ఇది రాజకీయంగా కూడా విమర్శలకు తావిస్తోంది. పలువురు రాజకీయ నాయకులు, సాయిబాబా భక్తులు ఈ చర్యలను ఖండించారు. బీజేపీతో పాటు.. ప్రతిపక్ష కాంగ్రెస్ ఈ చర్యను వ్యతిరేకించాయి.

19వ శతాబ్దినాటి సాధువు అయిన సాయిబాబాను అగౌరవపరిస్తే సహించేది లేదంటూ హెచ్చరించాయి. సాయిబాబాను అవమానిస్తే సహించేది లేదని మహారాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు చంద్రశేఖర్ బావన్‌కుళె అన్నారు. సాయి విగ్రహాల తొలగింపు కార్యక్రమాన్ని తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.సాయిబాబాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న వారిపై షిర్డీ సాయి సంస్థాన్ ట్రస్ట్ కేసులు పెట్టింది. ఇప్పటివరకు నాలుగు చోట్ల ఎఫ్ఐఆర్ నమోదు చేయడంతోపాటు సోషల్ మీడియాలో సాయిబాబాపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తుండడంపై మహారాష్ట్ర సైబర్ క్రైం విభాగానికి ఫిర్యాదు చేశారు. అయోధ్య రామ మందిర నిర్మాణానికి షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ నుంచి నిధులు ఇవ్వలేదంటూ మరో వివాదం సోషల్ మీడియాలో కొనసాగుతోంది. అయోధ్యలో రామ మందిర నిర్మాణానికి నిధులు ఇవ్వలేదంటూ గత కొన్ని రోజులుగా కొందరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారు.అంతేకాకుండా డబ్బును సంచిలో నింపుతున్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో గత కొన్ని నెలలుగా వైరల్ అవుతోంది. షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ నిధులను హిందూ ఆలయాలకు కాకుండా మరో మతానికి ఇస్తున్నారని కొందరు పోస్ట్ చేసిన వీడియో వివాదంగా మారింది.

# రేపటి భారత భాగ్యవిధాతలు బాలలు

భారత తొలి ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, మేధావి, న్యాయవాది, రచయిత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినం వేదికగా ప్రతి ఏట దేశవ్యాప్తంగా 1957 నుంచి “బాలల దినోత్సవం లేదా బాల దివస్” నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారింది. జాతిపిత గాంధీని అన్నగా భావించడంతో జవహర్‌లాల్ నెహ్రూను పిల్లలు ముద్దుగా “చాచా నెహ్రూ” అని పిలుచుకునే వారని మనకు తెలుసు. బాలల పట్ల అవ్యాజమైన ప్రేమను, వారి పరిపూర్ణ వ్యక్తిత్వవికాసానికి అవసరమైన నిర్భంధ ఉచిత విద్యను కల్పించి, బాలల హక్కులను పరిరక్షిస్తూ రేపటి భావిభారత పౌరుల అభ్యున్నతికి పునాదులు వేయగలిగారు. 1855లో బాలల ఫిలిమ్ సొసైటీని స్థాపించి పిల్లల ఇతివృత్తంగా సినిమాలు రావాలని కోరుకున్న ఘనుడు మన నెహ్రూ. బాలల సమ్మిళిత అభివృద్ధిని కాంక్షిస్తూ అన్ని వర్గాల పిల్లల సమగ్రాభివృద్ధిని కోరుకొని ఆ దిశగా అడుగులు వేశారు. బాలల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ ప్రతి ఏట 20 నవంబర్ రోజున “ప్రపంచ బాలల దినం”, 01 జూన్ రోజున “అంతర్జాతీయ బాలల దినం” నిర్వహించడం పరిపాటి అవుతున్నది. నెహ్రూ మరణానంతరం భారత పార్లమెంట్ తీసుకున్న తీర్మానం ప్రకారం 14 నవంబర్‌న బాలల దినం జరుపుకోవడం ప్రారంభమైనది. చాచా నెహ్రూ 14 నవంబర్ 1889న జన్మించారని మనకు తెలుసు. నేటి భరతమాత బిడ్డలు, రేపటి ఉజ్వల భవిత కలిగిన అన్ని వర్గాల భారత బాలలకు ఉచిత విద్య, వైద్యం, హక్కుల పరిరక్షణ, కనీస అవసరాల కల్పన, పారిశుద్ధ్యం జరిగినప్పుడే రేపటి భారతం అభివృద్ధి దిశగా ఎదుగుతుంది. స్వతంత్ర భారత శతాబ్ది ఉత్సవాలు జరుపుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న భారతంలో బాలల సమస్యలు ఇంకా మనల్ని వెంటాడుతూనే ఉన్నాయి. అందరికీ విద్య అందడం లేదు. పేదరికంలో మగ్గుతూ పోషకాహారానికి దూరం అవుతున్నారు. బాల కార్మిక వ్యవస్థ మనల్ని వెక్కిరిస్తున్నది. బాలల అక్రమ రవాణా సంక్షోభం దినదినం పెరుగుతున్నది. బాల్య వివాహాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. అందరికీ ఆరోగ్యం అందని ద్రాక్షే అవుతున్నది. నాణ్యమైన ఉచిత విద్య కలగానే మిగిలి పోయింది. వీధి బాలలు నేటి డిజిటల్ భారతాన్ని వెక్కిరిస్తున్నారు. బలవంతపు భిక్షాటన మన కళ్ల ముందు జడలు విప్పుతోంది. బాలికలను అక్రమ రవాణా చేసి బలవంతంగా వ్యభిచార వృత్తిలోకి దించుతున్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత ఎండమావులే అవుతున్నాయి. ప్రమాదకరమైన పరిశ్రమల్లో చిన్నారుల భవిష్యత్తు మడి మసిబొగ్గు అవుతున్నది. నేటి ప్రతి చిన్నారి రేపటి ఓ అద్భుత నిధి. భావిభారత బాలల పెంపకం, విద్య, పోషకాహారం, బాలల హక్కులు, ఆరోగ్యం లాంటి పలు సమస్యల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి నేటి బాలల దినోత్సవ వేదికలు వినియోగించబడాలి. రేపటి భారత చరిత్రను ప్రభావితం చేయగల నేటి చిన్నారుల నిర్లక్ష్యం దేశానికే పెను శాపంగా మారుతుందని కోలుసుకోవాలి. బాలల దినోత్సవ వేదికగా పిల్లలకు సంబంధించిన కార్యక్రమాలను నిర్వహించడం అనాదిగా జరిగుతోంది. విద్యాలయాల్లో పోటీలు, కల్చరల్ ఆక్టివిటీస్, ర్యాలీలు, వ్యాసరచన, ప్రసంగాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం, చిన్నారుల భవిష్యత్తుకు పెద్దలు కంకనబద్దులు కావడం జరగాలి. బాల్యం ఓ అద్వితీయ భాగ్యం. బాల్య దశలో పిల్లల్ని స్వేచ్ఛగా కలలు కనినిద్దాం, వాటి సాకారానికి దోహదపడదాం. తోటలో మొక్కలు మన భారతావనిలో బాలలు. వారిని సుగంధానికి పువ్వులుగా వికసించడానికి కావలసిన పెట్టుబడిని పెట్టడం మన పౌరసమాజ కనీస బాధ్యత. రేపటి భారతానికి వారే అమూల్య వనరులు, సుస్థిరాభివృద్ధికి ఊతం ఇవ్వగల పౌరులు. నేటి బాలల సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తూ తల్లితండ్రులు, ఉపాధ్యాయులు, ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌరసమాజం అందరూ కలిసి పిల్లల తలరాతను మార్చి భరతమాత సంతోషానికి కారణం అవుదాం, పిల్లల్ని పువ్వుల్లో పెట్టి పెంచుకుందాం, వారి స్వచ్ఛమైన చిరునవ్వుకు కారణం అవుదాం. చిన్నారుల భవితకు భరోసానిద్దాం.

## ‘మధుమేహ రాజధాని’గా భారతం !

ప్రపంచ దేశాల్లో మధుమేహం లేదా డయాబెటిస్ అత్యధికంగా విస్తరించి ఉన్న దేశంగా భారత్ మరో చరిత్రను సృష్టించడంతో పాటు “ప్రపంచ మధుమేహ రాజధాని భారత్” అనే ప్రతికూల ఖ్యాతిని మూటగట్టుకుంటున్నది. “ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్” వివరాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 40 ఏండ్లు దాటిన ప్రతి 8 మంది వయోజనుల్లో ఒక్కరు మధుమేహంతో బాధపడుతున్నారని తేలింది. డయాబెటిస్ రుగ్మత “ఓ నిశ్శబ్ద విధ్వంసం”గా రూపాంతరం చెందుతున్నది. భారత్‌లో అత్యధికంగా 100 మిలియన్లకు పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. 2015 వివరాల ప్రకారం 60 శాతం మంది పిల్లల్లో షుగర్ లెవల్స్ సాధారణం కన్న అతిగా ఉన్నట్లు తేలింది. ప్రపంచవ్యాప్తంగా మధుమేహ రుగ్మత వల్ల మానవాళిపై అత్యంత సామాజిక ఆర్థిక భారం పడుతున్నది. భారత్‌లోని గోవా(26.4%), పుదుచ్చెరి(26.3%), కేరళ (25.5%) రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో అత్యధికంగా మధుమేహం ఉన్నట్లు తేలగా, యూపీలో అత్యల్పంగా 4.8 శాతం మాత్రమే ఉన్నట్లు అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అందువల్లనే గోవా/కేరళ రాష్ట్రాలను “భారత మధుమేహ రాజధానులు”గా పిలుస్తున్నాం. కేవలం ఢిల్లీ మహానగరంలోనే 29.8 లక్షల మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉన్నారని విశ్వేషించబడింది. దేశ మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో దాదాపు మూడవ వంతు పట్టణాల్లోనే ఉన్నారని, గ్రామీణుల్లో డయాబెటిస్ తక్కువగా ఉన్నట్లు గమనించారు. మధుమేహ వ్యాధి వ్యాప్తి పెరగడం, ప్రమాదకరంగా మారడంతో దాని పట్ల ప్రజల్లో అవసర అవగాహనను కల్పించడానికి 1992 నుంచి ప్రతి ఏట 14 నవంబర్ రోజున “ప్రపంచ మధుమేహ దినం” పాటించుట ఆనవాయితీగా మారింది. ప్రపంచ మధుమేహ దినం–2024 థీమ్‌గా “అవరోధాలను దాటుదాం, అంతరాలను పూడ్చుదాం(బ్రేక్ బారియర్, బ్రిడ్జ్ గ్యాప్” అనే అంశాన్ని తీసుకున్నారు. కృత్రిమ ఇన్సులిన్‌ను కనుగొన్న “ఫ్రెడ్రిక్ బాంటింగ్” గౌరవార్థం వారి జన్మదినం సందర్భంగా 14 నవంబర్‌న ప్రపంచ డయాబెటిస్ దినం పాటిస్తున్నాం. మధుమేహ వ్యాధికి గల కారణాలు, వ్యాధి లక్షణాలు, నియంత్రణ మార్గాలు, చికిత్స విధానాల పట్ల అవగాహన కలిగిస్తూ “మధుమేహ నిశ్శబ్ద విధ్వంసాన్ని” ఆపడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. భారత్‌లో మధుమేహం కోరలు చాచడానికి ప్రధాన కారణాలుగా ఆర్థిక/పోషకాహార మార్పులు, స్థూలకాయం, అధిక కాలరీలు/కొవ్వులు/షుగర్స్ కలిగిన ఆహారాలను లొట్టలేసుంటూ తినడం, ఇన్సులిన్ నిరోధకత, శారీరక శ్రమ లోపించడం, సంపన్న జీవనశైలిని కౌగిలించుకోవడం, అధిక పని భారం, మానసిక ఒత్తిడి పెరగడం, ఫాస్ట్/జంక్ ఫుడ్ తినడం, పొగ/ఆల్కహాల్ తాగడం లాంటి పలు అంశాలు దోహదపడుతున్నాయి. మధుమేహ భూతాన్ని తరమడానికి జీవనశైలిలో సానుకూల మార్పులు చేసుకోవడం ప్రధానమైనది. శరీర బరువును అదుపులో ఉంచుకోవడం, క్రమం తప్పకుండా శారీరక శ్రమ కనీసం 30 నిమిషాలు చేయడం, పొగ/ఆల్కహాల్ తాగడాన్ని మానుకోవడం, గంటల తరబడి కూర్చొని నిశ్చల స్థితిలో పని చేయడాన్ని తప్పించడం, వైద్యుల సలహాలను తరుచుగా తీసుకోవడం, షుగర్ పరీక్షలను చేయించుకోవడం లాంటి మార్పులు చేసుకోవాలి. మధుమేహం మూడు రకాలుగా కనిపిస్తుంది. టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్, గెస్టేషనల్ (గర్భిణి స్త్రీల్లో) డయాబెటిస్ అనే మూడు రకాల మధుమేహ వ్యాధిగ్రస్తులు కనిపిస్తారు. టైప్ 1 మధుమేహం చిన్నతనంలోనే రావచ్చు. దీనిని నిరోధించలేము. నియంత్రించగల టైప్ 2 డయాబెటిస్ వ్యాధి 40 ఏండ్లు దాటిన వారిలో అధికంగా కనిపిస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో 90 శాతం మంది టైప్ 2 డయాబెటిస్ బారిన పడ్డారని తెలుస్తున్నది. శరీరానికి అవసరమైన ఇన్సులిన్ విడుదల కాకపోవడం లేదా అవసరానికి మించి షుగర్స్ తినడం వల్ల మధుమేహం ప్రారంభమవుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు గుండె జబ్బులు, స్ట్రోక్, కాళ్లు చేతి భాగాల తొలగింపు, బిపీ, పుండ్లు మానకపోవడం, దాహంగా ఉండడం, తరుచుగా మూత్రం రావడం, బరువు తగ్గడం, బలహీనంగా ఉండడం, అలసట, మానసిక ఉద్రిక్తతలు, కంటి చూపు మందగించడం, నాడీమండలం ప్రభావితం కావడం, మూత్ర పిండాలు చేడు పోవడం, కంటి చూపుపై ప్రభావం పడడం, వినికిడి సమస్యలు ఉత్పన్నం కావడం, కాళ్ల ఇబ్బంది, అల్జీమర్స్ వ్యాధి రావడం, చర్మ/చిగుర్లలో ఇన్‌ఫెక్షన్స్ లాంటి తీవ్రమైన జబ్బులు లేదా వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. ఒకసారి డయాబెటిస్ నిర్ధారణ అయితే జీవితకాలం దానిని పెరగకుండా అదుపులో ఉండే విధంగా నియంత్రించుకోవడమే ఏకైక మార్గంగా తెలుస్తున్నది. ఇలాంటి జీవనశైలి రుగ్మతలు దరికి చేరకుండా చూసుకోవడమే ఉత్తమం. చాప కింద నీరులా “సైలెంట్ కిల్లర్” రూపంలో ప్రపంచ మానవాళిని కుదిపేసేందుకు సిద్ధంగా ఉన్న మధుమేహాన్ని దగ్గరకు రాకుండా చూసుకోవడానికి సిద్ధంగా ఉందాం, డయాబెటిస్‌ను కట్టడి చేద్దాం.

# నవభారత నిర్మాత పండిట్ నెహ్రూ

హిందూ స్త్రీల దాస్య విముక్తికి, సమానత్వ సాధనకు కృషిచేసి సంఘ సంస్కరణ కర్తగా, స్వతంత్ర భారతావని సాంప్రదాయాలు, విధానాల రూపశిల్పిగా, నవభారత నిర్మాతగా, పేరెన్నిక గన్నారు చాచా నెహ్రూ. వివాహం కనీస వయస్సును, 12 నుండి 15 కి పెంచడం, సతులు... పతుల నుండి విడాకులు తీసుకుని ఆస్తి వారసత్వ హక్కు పొందడం, వరకట్న పద్ధతిని చట్టవిరుద్ధం చేయడం, దేశ తొలి ప్రభుత్వాధినేతగా, సమాజ సంస్కరణలలో సఫలీకృతులయ్యారు, జవహర్ లాల్. న్యాయవాదిగా పరిపూర్ణ రాజకీయవేత్తగా, రచయితగా, దేశ స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధానిగా, భారత రాజకీయాలను అత్యంత ప్రభావితం చేసిన నెహ్రూ –గాంధీ కుటుంబ అ మూలపురుషుడిగా సుపరిచితుడు అయిన నెహ్రూ, నేటి ఉత్తర ప్రదేశ్ లోని అలహాబాద్ నగరంలో కాశ్మీరీ బ్రాహ్మణ వంశంలో, ధనిక కుటుంబంలో, ప్రముఖ న్యాయవాది మోతిలాల్ నెహ్రూ, స్వరూప రాణిల తొలి సంతానంగా నవంబర్ 14, 1989లో జన్మించారు. సోదరీమణులైన కృష్ణ విజయలక్ష్మి పండిట్ లతో పాటు, “ఆనంద భవన్” లో ఆంగ్ల సాంప్రదాయ శిష్ట పద్ధతులలో పెరిగారు. బాల్యంలోనే హిందీ, సంస్కృతాలు, భారత సారస్వత గ్రంథాల పఠనా సక్తులు అయినారు. ఇండియన్ సివిల్ సర్వీసులో అర్హత పొందాలని తండ్రి కోరికను అనుసరించి, ఇంగ్లాండ్ నందలి హేర్రో వెళ్ళాడు. పాఠశాల విద్య అక్కడ పూర్తిచేసి, 1907లో, కేంబ్రిడ్జ్ లో ప్రవేశ పరీక్ష రాసి, జీవశాస్త్ర అధ్యయనానికి కళాశాలకు వెళ్లి, 1910లో పట్టా పొందారు. అనంతరం న్యాయశాస్త్ర అ అధ్యయనానికి ఇన్నెర్ టెంపుల్ వెళ్లి, 1912లో ఉత్తీర్ణుడై అక్కడే న్యాయవాద వృత్తి చేపట్టాడు. వెనువెంటనే భారతదేశానికి తిరిగి రావడం జరిగింది. 1919లో జలియన్వాలా బాగ్ దుర్ఘటనకు ప్రభావితుడై, కాంగ్రెస్ ఆధ్వర్యంలో, దేశ స్వాతంత్ర్య సంగ్రామానికి ఆకర్షితుడై, సంగ్రామంలో తన శక్తులు లోడ్డుటకు ఉద్యుక్తుడయ్యాడు. మొదట మోతిలాల్ నెహ్రూ కుమారుని నిర్ణయాన్ని వ్యతిరేకించినా, తర్వాత ఆయన సైతం సంగ్రామంలో భాగస్వామి అయినాడు. అనంతరం మహాత్ముని నమ్మిన బంటుగా నెహ్రూ గుర్తింపు పొందాడు. ఆ సమయంలో 9 ఏళ్ళు జీవితం అనుభవించాడు. జీవితం సమయంలోనే 1334 లో “గ్లింప్సెస్ ఆఫ్ వరల్డ్ హిస్టరీ’, 1936 లో తన జీవిత చరిత్ర 1946లో “ది డిస్కవరీ ఆఫ్ ఇండియా” రచనలు పూర్తిచేశాడు తొలిసారిగా గాంధీ నాయకత్వ పోరాటంలో, 1929 లో భారత జాతీయ కాంగ్రెస్ నేతగా, లాహెూర్ సమావేశాలకు నాయకత్వం వహించాడు. 1936,1937,1940 లలో, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైనాడు. యువకునిగా ఉన్న నాటి నుండే జాతీయ కాంగ్రెస్ లో, వామపక్ష భావజాల ప్రభావితుడై, సంపూర్ణ స్వాతంత్ర్య సముపార్జన ఆసక్తుడై, గాంధీ సలహాలతో, ప్రజాకర్షణ గల నేతగా, సంస్కరణవాదిగా స్వాతంత్ర్య సంగ్రామంలో ముఖ్య భూమిక నిర్వహించి గాంధీ అనంతరం, రెండవ అగ్రశ్రేణి నాయకుడిగా గుర్తించబడి నాడు. 1916లో కాశ్మీరీ బ్రాహ్మణ వంశస్థులు రాలైన కమలా కౌల్ తో వివాహితుడైన నాడు. ఫలితంగా కుమార్తె ఇందిరా ప్రియదర్శిని 19 17 నవంబర్ 19న జన్మించింది. కమలా నెహ్రూ 19 46 లో క్షయ వ్యాధితో మృతి చెందగా, కుమార్తె ఇందిర, సోదరి విజయలక్ష్మిలపై, ఎక్కువగా ఆధార పడడం జరిగింది. 1947 నుండి 64 వరకు దేశ ప్రధానిగా ఉన్న నెహ్రూ, సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపు లో ప్రధాన పాత్ర పోషించి, 1952 లో దేశ తొలి ప్రధానిగా ఎన్నుకొనబడినాడు. 1947 ఆగస్టు 15న స్వతంత్ర్య భారత పతాకాన్ని ఎగరవేసిన తొలి భారతీయుడిగా, గౌరవం దక్కించుకున్న ఘనత ఆయనది. పార్లమెంటరీ తరహాలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, స్వేచ్ఛావాదం, పేద అణగారిన వారి పట్ల అనురాగం, ప్రధానిగా ఆయన రూపొందించిన విధానాలపై ప్రభావం చూపాయి. 1964 మే 27న తన 74వ ఏట పరమపదించాడు. పంచశీల సూత్ర అనువర్తిగా, అలీనోద్యమ స్థాపనకులలో ఒకరిగా, యుద్ధానంతర కాల అంతర్జాతీయ ప్రముఖుడిగా, గౌరవసూచకంగా “పండిట్” గా పిలువబడిన నెహ్రు, సుధీర్ఘ పదవీకాలం అనుభవాన్ని రంగరింప చేసుకున్న కూతురు ఇందిర, మనమడు రాజీవ్, ప్రధాని పదవులు పొందడానికి స్ఫూర్తి పొందా రనాడంలో, రవంతైనా అతిశయోక్తి లేదు.

# కోర్ట్ ఆఫ్ రికార్డ్ అమలు జరుగుతోందా?

ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్–1 నియామక ప్రక్రియలో భాగంగా విడుదల చేసిన జీవో 29 విషయంలో జరిగిన రచ్చ అంతా ఇంత కాదు. ఆ జీవో వల్ల సామాజిక రిజర్వేషన్లకు విఘాతం కలుగుతుందని కుల సంఘాల నాయకులు, మేధావులు సోషల్ మీడియా వేదికగా పట్టుబడుతున్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన ఉత్తర్వులను పరిగణనలోకి తీసుకున్న కింది కోర్టులు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను సైతం పెడచెవిన పెడుతున్నాయని అది “కోర్ట్ ఆఫ్ రికార్డ్” ను ముమ్మాటికి ఉల్లంఘించడమే అవుతుందని పలువురు రాజ్యాంగ నిపుణులు, న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్ల విషయంలో పై కోర్టు ఇచ్చిన పలు తీర్పులు కింది కోర్టుల ద్వారా అమలుకు నోచుకోకపోవడం గమనార్హం. వాటిలో కొన్నింటిని పరిశీలిద్దాం. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను “కోర్ట్ ఆఫ్ రికార్డ్” గా పరిగణిస్తారు. దానికి వ్యతిరేకంగా కింది కోర్టులు తీర్పులు ఇవ్వరాదు. అయితే ఆచరణలో మాత్రం అది విరుద్ధంగా కనబడుతున్నది. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులు అమలుకు నోచుకోవడం లేదు. దీనికి అనేక దృష్టాంతాలు వెలుగులోకి వచ్చాయి. సామా జిక రిజర్వేషన్లకు చెందిన అభ్యర్థులు ఓపెన్ కోటాలో అవకాశం పొందితే వాటిని రిజర్వేషన్ కేటగిరీ కింద పరిగణించరాదని సౌరవ్ యాదవ్ కేసులో పేర్కొనగా, సామాజిక రిజర్వేషన్లను అన్ని స్టేజీలలో అమలు చేయాలని దీపేందర్ యాదవ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఈ రెండు తీర్పులను విభే దిస్తూ తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన జీవో 29 అందుకు విరుద్ధంగా ఉన్నప్పటికీ, దానిపై తలెత్తిన వివాదానికి హైకోర్టు పరిష్కారం చూపకపోగా తాత్సారం చేస్తోందని సామాజికవేత్తలు, రాజ్యాంగ పండితులు గర్హిస్తున్నారు. ఇదిలా ఉండగా రాజేష్ కుమార్ దరియా కేసులో వర్టికల్, హారిజంటల్ రిజర్వేషన్ల విషయంలో విస్పష్టమైన తీర్పు వెలువడింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు మాత్రమే సామాజిక రిజర్వేషన్లు వర్తిస్తాయని, వాటిని వర్టికల్‌గా అమలు చేయాలని మిగిలిన రిజర్వేషన్లు అన్నీ ప్రత్యేక రిజర్వేషన్లుగా పరిగణిస్తూ వాటిని హారిజంటల్‌గా అమలు చేయాలని పేర్కొంది. తెలంగాణ ప్రభుత్వం హారిజంటల్ రిజర్వే షన్‌ను అమలు చేయకపోవడాన్ని సవాలు చేయగా సుమారు సంవత్సరకాలం పాటు వాద ప్రతివాదనలు జరిగాక, మహిళలకు హారిజంటల్ రిజర్వేషన్లను వర్తింపజేశారు. కానీ వికలాంగుల కోటాకు, స్పోర్ట్స్ కోటాలకు కూడా దీనిని వర్తింప చేయకపోగా వర్టికల్ విధానాన్నే అనుసరిస్తున్నారు. ఈ విషయాన్ని కూడా సవాలు చేస్తూ మరో పిటిషన్ దాఖలు అయ్యింది. ఇప్పటికీ సుమారు 8 నెలలు గడుస్తున్నా ఇంతవరకు తీర్పు వెలువడలేదు. అంటే సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పులకు దిక్కే లేకుండా పోయిందని న్యాయ నిపుణులు వాపోతున్నారు. ఇక “మండల్” తీర్పుగా పరిగణించే ఇందిరా సహాని కేసులో సామాజిక రిజర్వేషన్లు 50% దాటకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చిన తమిళనాడు రిజర్వేషన్లకు తప్ప మిగతా వాటికి ఇది వర్తిస్తుంది. రాజ్యాంగ సవరణ చేసిన తర్వాత రాష్ట్రపతి ఉత్తర్వుల ద్వారా మాత్రమే రిజర్వేషన్ల పెంపు చేయాలి. కానీ దానికి విరుద్ధంగా ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ఒక జీవో ద్వారా ఎస్టీ రిజర్వేషన్లను 6% నుండి 10% కు పెంచింది. దీన్ని సవాలు చేస్తూ హైకోర్టులో వేసిన పిటిషన్ సింగిల్ బెంచ్ నుండి డివిజన్ బెంచ్‌కి, డివిజన్ బెంచ్ నుండి సింగిల్ బెంచ్‌కి బదిలీ అవుతూ ఊగిసలాడుతుందే తప్ప పరిష్కా రానికి నోచుకోవట్లేదు. మరో పక్క ఉద్యోగ భర్తీ ప్రక్రియలో భాగంగా వివిధ రాష్ట్రాలు అమలు పరుస్తున్న రోస్టర్ విధానాలకు మార్గదర్శక సూత్రాలను సుప్రీంకోర్టు 1996 ఆర్కే సబర్వాల్ కేసులో వెలువరించింది. ఒక కేడర్‌కు చెందిన ఏదేని ఒక రిజర్వేషన్ కేటగిరీ 100% స్థాయి పొందితే ఆ తరువాత ఏర్పడ్డ ఖాళీలలో ఓపెన్/రిజర్వేషన్ కేటగిరిలను గుర్తించి సంబంధిత అభ్యర్థుల ద్వారా భర్తీ చేయాలి. ఉదాహరణకు ఒక కేడర్ స్ట్రెంత్ మొత్తం 200 పోస్టులు ఉన్నాయంటే ఎస్సీలకు 30(15%), ఎస్టీలకు 12(6%), బీసీలలో అన్ని గ్రూపులకు కలిపి 58(29%) వచ్చేవరకు రోస్టర్ విధానం అమలులో ఉంటుంది. ఆ తర్వాత కేడర్‌లో ఏర్పడ్డ ఖాళీలో ఏ స్థానాల్లో ఖాళీ ఏర్పడితే సంబంధిత ఓపెన్/రిజర్వేషన్ అభ్యర్థులతో అంటే “పోస్ట్ బేస్డ్ రిజర్వేషన్” విధానంలో భర్తీ చేయాలని స్పష్టంగా ఉన్నప్పటికీ, దానికి విరుద్ధంగా ఏర్పడ్డ ఖాళీలను బట్టి రిజర్వేషన్ విధానం అంటే 100 పాయింట్స్ సైకిల్ రోస్టర్ ద్వారా “వేకెన్సీ బేస్డ్ రిజర్వేషన్”ను అమలు పరుస్తున్నారు. దీన్ని సరి చేయవలసి ఉన్నది. ఇక ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అమలు చేసే విషయంలో కూడా వివాదం రోజురోజుకు రాజుకుంటూనే ఉన్నది. బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక రిజర్వేషన్లు పోనూ మిగిలిన 50% ఓపెన్ కోటాలో మాత్రమే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు అమలు చేయాలని మధ్యప్రదేశ్ హైకోర్టు ఇటీవల తీర్పు వెలువరించింది. మరోపక్క ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ప్రత్యేక రిజర్వేషన్లని, వాటిని హారిజాంటల్‌గా అమలు చేయాలని తెలంగాణ హైకోర్టులో ఒక పిటిషన్ దాఖలు అయింది. దానిపై కూడా కోర్టులు ఇంకా ఇంతవరకు ఏమీ తేల్చలేదు. “న్యాయం ఆలస్యం అవడం అంటే న్యాయాన్ని నిరాకరించడమే” అవుతుందని పలువురు న్యాయ కోవిదులు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో “కోర్ట్ ఆఫ్ రికార్డ్” ను గౌరవిస్తూ కింది కోర్టులు సకాలంలో తీర్పులు వెలువరించి ఏకీ కృత న్యాయ వ్యవస్థను కాపాడాలని రాజ్యాంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరి కోర్టులు ఎలా స్పందిస్తాయో చూడాలి.

## ఈ సారి కేడర్ కు ప్రాధాన్యం

కడప, నవంబర్ 13, వైసీపీ అధినేత జగన్ మొన్నటి ఎన్నికలతో చాలా వరకూ డీలా పడిపోయారు. ఆయన ఊహించని అపజయాన్ని చవి చూశారు. ఆయన అంచనాలకు అందని ఓటమి ఇది. ఎన్నికలకు సంబంధించి ఈవీఎంలు కారణమని ఆయన చెబుతున్నప్పటికీ ప్రజల్లో కూడా కొంత వ్యతిరేకత వస్తుందని ఆయనకు అర్థమయింది. క్యాడర్ కూడా తమకు సరిగా సహకరించలేదని పూర్తిగా అర్థమయింది. సొంత జిల్లా కడపతో పాటు రాయలసీమలోని అన్ని జిల్లాల్లో కూటమి దాదాపు ఎక్కువ స్థానాలలో విజయం సాధించడంతో ఆయనకు ఏం జరిగిందో కూడా అర్థం కావడం లేదు. కనీసం ఓటమికి గల కారణాలను వెతుక్కునేందుకు కూడా జగన్ సిద్ధపడటం లేదు. ఎందుకంటే ఏ కారణం వెతికినా.. చివరకు ఓటమికి ప్రధాన కారణం తనవైపు అన్ని వేళ్లు చూపిస్తుండటమేనని అనుకోవాలి. తన పోకడ వల్లనే వైసీపీ క్యాడర్ దూరమయిందని ఆయనకు తెలిసినా జరగాల్సిన నష్టం జరిగిపోయింది. అందుకే ఈసారి అధికారంలోకి వస్తే కార్యకర్తలకు ప్రాధాన్యత ఇస్తానని పదే పదే చెబుతున్నారు. సామాజిక వర్గాల నినాదం కూడా పనిచేయలేదు. అభ్యర్థులను మార్చినా ఫలితం మారలేదు. ఎన్ని కోట్ల రూపాయలు బటన్ నొక్కి లబ్దిదారుల ఖాతాల్లో చెప్పిన సమయానికి జమ చేసినా ఈవీఎంల బటన్ మాత్రం తనకు అనుకూలంగా పడలేదు. దీంతో తాను చేసిన తప్పొప్పులను జగన్ లోలోపల సమీక్షించుకునే పరిస్థితికి వచ్చారు. మరోవైపు ఒంటరిపోరాటం కూడా ఓటమికి ఒక కారణంగా ఆయన చూస్తున్నారు. చంద్రబాబు నాయుడు కూటమి గట్టినప్పుడల్లా విజయం సాధించి ముఖ్యమంత్రి అవుతున్నారు. ఓట్లు బదిలీ జరగడంతో పాటు పోలింగ్ కేంద్రాల వద్ద సరైన విధంగా ఏర్పాట్లు, క్యాడర్ అందుబాటులో ఉండేందుకు పొత్తు ఉపయోగపడుతుందన్నది చంద్రబాబు ఆలోచన కార్యరూపం దాల్చిన తర్వత జగన్ కూడా అర్థమయింది. అందుకే జగన్ ఆలోచనల్లో కూడా మార్పు వస్తున్నట్లు కనిపిస్తుంది. ఈసారి ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేసే కంటే పొత్తులతో కలసి వెళ్లడం మంచిదన్న అభిప్రాయంతో జగన్ ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీని వల్ల ప్రతిపక్ష బలం పెరగడం అటుంచి.. నైతికంగా మద్దతు లభిస్తుందని ఆయన అభిప్రాయపడుతున్నారు. అయితే ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలన్న దానిపై జగన్ ఇంకా ఒక నిర్ణయానికి రాలేదు. కాంగ్రెస్ తో చేతులు కలపలేరు. అలాగే కూటమిలో ఉన్న బీజేపీని బయటకు తెచ్చి పొత్తు పెట్టుకోలేని పరిస్థితి. ఈ నేపథ్యంలో జగన్ చూపు వామపక్ష పార్టీలపై పడిందని చెబుతున్నారు. కొన్ని స్థానాలు ఇచ్చి కూటమి ఏర్పాటు చేసుకుంటే తనకు నైతిక బలం పెరుగుతుందని, వాయిస్ కూడా ఎక్కువవుతుందని జగన్ భావిస్తున్నట్లు తెలియవచ్చింది. అయితే ప్రతిపాదన వారి నుంచి వస్తే జగన్ కాదనలేని పరిస్థితిలో ఉన్నారు. జగన్ మాత్రం నేరుగా వారి వద్దకు పొత్తుకు రా.. రా రమ్మని మాత్రం అడగరట. వామపక్షాలు వస్తామంటే కాదనరట.


# పెన్షను కోసం ఐదేండ్ల నుండి వృద్ధురాలి పోరాటం

**అధికారుల తప్పిదాలతో లేని భూములకు ఆధార్ లింకు**

**మూడు మండలాలలో వృద్ధురాలి పేరున నమోదైన 11 ఎకరాల భూమి**

**ధరణిలో కానరాని భూములు "చేయూత"వెబ్ సైట్లో ప్రత్యక్షం**







భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి నవంబర్ 13 (ప్రజాబలం ): అధికారుల నిర్లక్ష్యంతో 74 ఏండ్ల వృద్ధురాలు ఐదేండ్ల నుండి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ వృద్ధ్యాప్య పెన్షను కోసం చెప్పులరిగేలా తిరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పెన్షకు మంజూరు చేసినా అందని ద్రాక్ష లా ఆమె చేతికి అందడం లేదు. అసలు తనకు పెన్షను ఎందుకు ఇవ్వడం లేదని ఏ అధికారిని అడిగినా సరైన సమాధానం లేదు. తన పేరున భూమి ఉందని అందుకే పెన్షను రాదని అధికారుల చెప్తున్న సమాధానాలు వింటూ ఆ ముసలి ప్రాణం ఆశ చావక ఇంకా ప్రభుత్వ కార్యాలయ వద్ద పడిగాపులు కాస్తుంది. నూరేళ్ళు తోడుంటాడనకున్న భర్త కాలం చేశాడు. ఆసరాగా ఉండాల్సిన కొడుకు తన కళ్ళ ముందే కాటికి వెళ్ళాడు. ఏ దిక్కూ లేని ఆ ముసలి అవ్వ కూలి పనులకు వెళ్ళడానికి శక్తి చాలక బుక్కెడు బువ్వ కోసం నానా పాట్లు పడుతుంది. ఒకవైపు గంజి నీళ్ళు దొరకక అష్ట కష్టాలూ పడుతుంటే మరోవైపు తన పేరున పదెకరాలకు పైగా పట్టా భూములు ఉన్నట్లు అధికారులు చెప్పడంతో ఏం చేయాలో ఎవరిని అడగాలో తెలియని ఆ ముసలి ప్రాణం కనబడిన వారినల్లా సహాయం చేయమని ప్రాధేయపడుతుంది.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన కొమరం సమ్మక్క అనే వృద్ధురాలికి 2019 లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా వృద్ధాప్య పెన్షను మంజూరు చేసింది. కానీ ఆమె పేరున 11 ఎకరాలకు పైగా భూమి ఉందని చేయూత వెబ్ సైట్లో దర్శణమియ్యడం తో మంజూరు అయిన ఆ పెన్షను ను కాస్తా అధికారులు నిలిపివేశారు. పెన్షను రాకపోవడానికి అసలు కారణమేమిటో తెలుసుకున్నాక ముసలవ్వకు షాక్ కొట్టినంత పనయ్యింది. తన పేరు మీద 11 ఎకరాలకు పైగా భూమి ఎక్కడనుండి వచ్చిందో అర్థం కాక ఆ వివరాలు తొలగించాలని గ్రామ సర్పంచ్ దగ్గర నుండి ఎంపీడీఓ వరకు కనబడిన వారినందరినీ ప్రాధేయపడుతుంది. చివరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త అయిన గంగాధర కిశోర్ కుమార్ ఆ వృద్ధురాలు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో దీనంగా వచ్చే పోయే అధికారులను చూస్తూ అక్కడక్కడే తచ్చాడుతుండడం గమనించి విషయం ఏమిటని ఆరా తీస్తే వృద్ధురాలు ఐదేండ్ల నుండి పెన్షను కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్న సంగతి తెలిసింది. ఆమె దరఖాస్తు తీసుకుని పరిశీలిస్తే ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2019 లో ఇచ్చిన ఆసరా పెన్షను గుర్తింపు కార్డు కనబడింది. మణుగూరు ఎంపీడీఓ కార్యాలయంలో వృద్ధురాలి కి పెన్షను రాకపోవడానికి కారణం తెలుసుకుంటే పంచాయతీ రాజ్ శాఖ వారి చేయూత వెబ్ సైట్లో ఈ వృద్ధురాలి పేరున మూడు వేరు వేరు టి. నంబర్లలో సుమారు 11ఎకరాలకు పైగా విస్తీర్ణం గల భూమి ఉన్నట్లు రిమార్క్స్ లో ఎంటర్ చేయబడింది. కానీ కొమరం సమ్మక్క అనే వృద్ధురాలి తన పేరున ఎలాంటి భూములు లేవని తేల్చి చెప్పింది. ఈ వివరాలను మణుగూరు ఎంపీడీఓ స్థానిక తహసీల్దార్ కార్యాలయానికి పంపగా ధరణి వెబ్ సైట్లో ఈ వివరాలు కొమరం సమ్మక్క వివరాలతో సరిపోలలేదు.

ధరణిలో లేకున్నా చేయుత వెబ్ సైట్లో వృద్ధురాలి పేరున మూడు మండలాల్లో భూములు

పంచాయతీ రాజ్ శాఖ వారు నిర్వహిస్తున్న చేయూత వెబ్ సైట్లో కొమరం సమ్మక్క పేరున మూడు వేరు వేరు టి. నంబర్లలో సుమారు 11 ఎకరాలకు పైగా విస్తీర్ణం గల భూమి ఉన్నట్లు రిమార్క్స్ లో ఎంటర్ చేసారు. మూడు టి. నంబర్ల గురించి విచారిస్తే ప్రభుత్వ యంత్రాంగాల సమన్వయ లోపం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక మణుగూరు మరియు కరకగూడెం మండలాల్లోని మూడు రెవెన్యూ గ్రామాలలోని భూములు కొమరం సమ్మక్క పేరున చేయూత వెబ్ సైట్లో కనబడుతున్నాయి. కానీ కొమరం సమ్మక్క ఆధార్ నంబరు ఇతర వివరాలతో ధరణి వెబ్ సైట్లో సెంటు భూమి కూడా లేదు. కొమరం సమ్మక పేరున ధరణిలో లేని భూములు పంచాయతీ రాజ్ శాఖ వారు నిర్వహిస్తున్న చేయూత వెబ్ సైట్లోకి ఎలా వచ్చాయన్న ప్రశ్నకు అధికారుల వద్ద సమాధానం లేదు. పినపాక మండలం పొట్లపల్లి రెవెన్యూ గ్రామంలో టి.27200180003 నంబరు మీద 2.36 ఎకరాల భూమి కొమరం రామయ్య సన్నాఫ్ రామచంద్రయ్య పేరున నమోదు చేయబడి ఉంది. మణుగూరు మండలం రామనూజవరం రెవెన్యూ గ్రామంలో టి.27170010423 నంబరు మీద 2.36 ఎకరాల భూమి కొమరం సారమ్మ వైఫ్ ఆఫ్ ముసలయ్య పేరున ఉండగా కరకగూడెం మండలం రేగల్ల రెవెన్యూ గ్రామంలో టి.27140090105 నంబరు మీద 5.32 ఎకరాల భూమి కొమరం సమ్మక్క వైఫ్ ఆఫ్ సూరయ్య పేరున నమోదు చేయబడి ఉంది. ఐతే కనీసం ఆధార్ కార్డుతో కూడా అనుసంధానం కానీ అసలు సంబంధమే లేని భూములు పంచాయతీ రాజ్ శాఖ వారు నిర్వహిస్తున్న చేయూత వెబ్ సైట్లో కొమరం సమ్మక్క పేరున ఎవరు ఎంటర్ చేసారు అన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

నెల రోజులు గడిచినా ప్రజావాణి దరఖాస్తు పెండింగులోనే

బువ్వ పెట్టే దిక్కులేక కోడలు పంచన కాలం వెళ్ళబుచ్చుతున్న కొమరం సమ్మక్క 74 ఏండ్ల ముదిమి వయసులో అధికారుల చుట్టూ తిరుగుతూ పెన్షను కోసం అలుపెరుగని పోరాటం చేస్తుంది. ఎక్కడివో కూడా తెలియని భూములు తన పేరున ఎలా వచ్చాయో వాటిని తొలగించి తనకు పెన్షను ఎవరు ఇప్పిస్తారో అని ఆశగా చూస్తుంది. జీవిత చరమాంకంలో మనవళ్ళు మనవరాళ్ళతో హాయిగా గడపాల్సిన ఆ వృద్ధురాలి దీనస్థితి గమనించి మానవ హక్కుల కార్యకర్త జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ప్రజావాణి ద్వారా సమస్యకు పరిష్కారం చూపల్సిందిగా దరఖాస్తు చేశాడు. కలెక్టర్ పెషీ నుండి డిఆర్ డిఎ కార్యాలయానికి అక్కడ నుండి ప్రస్తుతం మణుగూరు ఎంపీడీఓ కార్యాలయనికి ప్రజావాణి దరఖాస్తు వచ్చింది. అయినా ఇంకా అధికారులు వృద్ధురాలి సమస్యను పరిష్కరించలేదు. 74 ఏండ్ల ముదిమి వయసులో ఒక వృద్ధురాలు పెన్షను డబ్బుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయడం చూస్తూంటే ప్రభుత్వాధికారుల నిర్లక్ష్యం ప్రభుత్వ యంత్రాంగాల సమన్వయం లోపం కళ్ళకు కట్టినట్లు కనబడుతుంది. ఇప్పటికైనా అధికారులు ఆ పండుటాకు బాధను చూసి పెన్షను ఇప్పిస్తే ఆమెకు న్యాయం చేసినవారవుతారు.

## వెల్నెస్ హాస్పిటల్స్ లో జరిగిన బైపాస్ సర్జరీలలో 99% సక్సెస్ రేట్

## హాస్పిటల్ ఎండి అసద్ ఖాన్




ఖైరతాబాద్ ప్రజాబలం ప్రతినిధి:వెల్నెస్ హాస్పిటల్, అమీర్ పేట్ 2 సంవత్సరాల వ్యవధిలో 516 బైపాస్ సర్జరీస్ చేసిన సందర్భంగా ఆపరేషన్ చేయించుకున్న వారిని హాస్పిటల్ కి ఆహ్వానించి వారికి అవసరమైన టెస్టులతో పాటు డాక్టర్ కన్సల్టేషన్ కూడా ఫ్రీగా ఇవ్వడం జరిగింది. అలాగే సర్జరీ తర్వాత వారి జీవితం ఎలా ఉందో కనుక్కొని వాళ్లకు కొన్ని జాగ్రత్తలు కూడా చెప్పడం జరిగింది.

ఈ సందర్భంగా హాస్పిటల్ ఎండి అసద్ ఖాన్ మాట్లాడుతూ వెల్నెస్ హాస్పిటల్స్ లో జరిగిన బైపాస్ సర్జరీలలో 99% సక్సెస్ రేట్ ఉందని తెలిపారు.



దానితోపాటు హాస్పిటల్ నుంచి ఒక కమ్యూనిటీ కార్డు కూడా లాంచ్ చేయడం జరిగింది దీనిలో అన్ని కన్సల్టేషన్ ఫ్రీ గా ఉంటాయి దానితోపాటు ఫార్మసీలో 10% డిస్కౌంట్ డయాగ్నస్టిక్ సర్వీస్ లో 20% డిస్కౌంట్ కూడా ఉంటుంది.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ ఎండి సుమన్ గౌడ్, వివేక్ రెడ్డి, సి టి వి ఎస్ సర్జన్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ రమేష్ బాబు, డాక్టర్ శృతి ,డాక్టర్ కార్తీక్ ,డాక్టర్ రంజిత మరియు మెడికల్ డైరెక్టర్ తిరుపతి రెడ్డి హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ రాజేష్, శ్రీనివాస్ మరియు టీం పాల్గొనడం జరిగింది.

## 2 నెలల తర్వాతే డీఎస్సీ.,,,

గుంటూరు నవంబర్ 13,అసెంబ్లీ సమావేశాల సందర్భంగా విద్యా శాఖ మంత్రి లోకేష్‌ను.. పీడీఎఫ్ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు కలిశారు. వీరిద్దరి మధ్య డీఎస్సీ నోటిఫికేషన్ గురించి చర్చ జరిగింది. అయితే.. ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయిన తరువాతే డీఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని, మరో రెండు నెలల సమయం పట్టొచ్చని తనతో మంత్రి లోకేష్ చెప్పినట్లు.. ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు వెల్లడించారు.ఇప్పటికే రాష్ట్రంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ కోసం లక్షలాది మంది అభ్యర్థులు ఎదురు చూస్తున్నారు. తొలిత 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదల చేస్తామని షెడ్యూల్ చేశారు. నారా లోకేష్ విదేశీ పర్యటనలో ఉండటంతో వాయిదా పడింది. ఆ తరువాత నవంబర్ 6న నోటిఫికేషన్ విడుదల చేస్తామని ప్రకటించారు. అప్పుడు కూడా నోటిఫికేషన్ వాయిదా పడింది. ఈ నేపథ్యంలో మంత్రి లోకేష్ త్వరలోనే నోటిఫికేషన్ విడుదల చేస్తామని జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా ప్రకటించారుఅయితే ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణకు మార్గదర్శకాలు విడుదల చేయకుండా, ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి చేయకుండా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడానికి లేదని.. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ప్రకటించారు. దీంతో కూటమి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై కసరత్తు ప్రారంభించింది. ఎస్సీ వర్గీకరణ పూర్తయిన తరువాతే, మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఆ విషయాన్ని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుకి మంత్రి నారా లోకేష్ వివరించారు.డీఎస్సీ అభ్యర్థులకు మరో కీలక అప్‌డేట్ ఇచ్చారు మంత్రి ఎస్.సవిత. ఈనెల 16 నుంచి బీసీ స్టడీ సర్కిల్స్ ఆధ్వర్యంలో ఉచిత డీఎస్సీ కోచింగ్ ప్రారంభం అవుతుందని తెలిపారు. డీఎస్సీ పరీక్షలకు సన్నద్ధమయ్యే బీసీ అభ్యర్థులకు స్టడీ సర్కిళ్ల ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 26 జిల్లా కేంద్రాల్లోనూ బీసీ స్టడీ సర్కిళ్లలో డీఎస్సీ కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.గుంటూరులో డీఎస్సీ కోచింగ్ సెంటర్లను తాను ప్రారంభించనున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో కోచింగ్ సెంటర్‌లో 200 మంది అభ్యర్థులకు కోచింగ్ ఇవ్వనున్నట్లు వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా 5,200 మందికి కోచింగ్ ఇవ్వనున్నామన్నారు. బీసీలకు 66 శాతం, ఎస్సీలకు 20 శాతం, ఎస్టీలకు 14 శాతం చొప్పున సీట్లు కేటాయించామన్నారు.

## సచివాలయ సేవలు వర్సెస్ మీ సేవలు

విజయవాడ, నవంబర్ 13, ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజలకు ఒరిగిన మేలేమిటో కానీ చిక్కులు మాత్రం తప్పడం లేదు. గడప వద్దకే సుపరిపాలన నినాదంతో ఆర్భాటంగా ఏర్పాటు చేసిన వ్యవస్థల్లో పౌర సేవల్లో జవాబుదారీతనం తీసుకు రాకుండానే ఐదేళ్లు గడిపేశారు. ఇంటింటికి పెన్షన్ల పంపిణీ మినహా సచివాలయాలతో సాధించిన సాధికారత ఏమిటో నిర్దిష్టంగా చెప్పుకోలేని పరిస్థితి నెలకొంది.ఏపీలో కూటమి ప్రభుత్వం వచ్చి ఐదు నెలలు గడిచిపోయాయి. గ్రామ, వార్డు సచివాలయాలను పునర్వ్యస్థీకరిస్తామని ప్రభుత్వం ప్రకటించినా అందులో కూడా తాత్సారం కొనసాగుతోంది. కొత్త ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి ప్రతి నెల మొదటి తేదీల్లో ఇంటింటికి పెన్షన్ల పంపిణీ మినహా లక్షా 34వేల సచివాలయ సిబ్బంది ఏ పని లేకుండా పోయింది. గత ప్రభుత్వంలో దాదాపు 23రకాల డిబిటి పథకాలు, నాన్ డిబిటి పథకాలతో ఏటా క్యాలెండర్ ప్రకారం సచివాలయ సిబ్బందికి ఎంతో కొంత పని ఉండేది. ప్రస్తుతం పెన్షన్లు మినహా మిగిలిన పథకాలు నిలిచిపోవడంతో కొన్ని నెలలుగా కార్యాలయాలకు వచ్చి వెళ్లడం మినహా సచివాలయ సిబ్బందికి ఏ పని లేకుండానే గడిచి పోతోంది.వైసీపీ ప్రభుత్వం హడావుడిగా ఏర్పాటు చేసిన గ్రామ, వార్డు సచివాలయాల్లో ఒక్కో సచివాలయానికి సగటున ఎనిమిది సిబ్బందిని నియమించారు. రాష్ట్ర వ్యాప్తంగా 15వేల పైచిలుకు సచివాలయాలు ఉన్నాయి. దశల వారీగా 500కుపైగా పౌరసేవల్ని సచివాలయాల్లో అందిస్తామని జగన్ ప్రభుత్వం పదేపదే చెప్పుకున్నా ఆచరణలో మాత్రం సాధ్యం కాలేదు.ప్రజలకు క్షేత్ర స్థాయిలో పౌరసేవల్ని అందించే రెవిన్యూ, వ్యవసాయం, సివిల్ సప్లైస్, ఎలక్ట్రికల్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్ వంటి మాతృశాఖల ద్వారా ప్రభుత్వ సేవల్ని అందించేందుకు సచివాలయాలను ఏర్పాటు చేశారు. అయితే అయా శాఖల నుంచి అధికారాలను మాత్రం సచివాలయాలకు బదలాయించలేదు. ప్రభుత్వ కార్యాలయాలకు ప్రజలకు మధ్య మరో సమాంతర ప్రభుత్వ వ్యవస్థను ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారు. సాంకేతికంగా చెప్పాలంటే సచివాలయ సిబ్బందికి ఎలాంటి అధికారాలు లేవు. కేవలం దరఖాస్తుల్ని ప్రాసెస్ చేయడానికి మాత్రమే వారు పరిమితం అయ్యారు. దానినే గ్రామ స్వరాజ్యంగా ప్రచారం చేసుకున్నారు.గ్రామ, వార్డు సచివాలయాల రాకతో అంతకు ముందు ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాలు మరుగున పడిపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలకు పౌరసేవల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఏపీ టెక్నాలజీ సర్వీసెస్, టీసీఎస్ భాగస్వామ్యంలో మీ సేవా కేంద్రాలను ఏర్పాటు చేశారు. చంద్రబాబు మొదటి సారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన సమయంలోనే దశల వారీగా మీ సేవా కేంద్రాల్లో టెక్నాలజీ ఆధారిత పౌర సేవలు అందుబాటులోకి వచ్చాయి.2019లో గ్రామ సచివాలయాలు ఏర్పాటయ్యాక మీసేవా కేంద్రాల అవసరం తగ్గిపోయింది. దీంతో మీ సేవా కేంద్రాలు హైకోర్టును ఆశ్రయించడంతో వారిని కొనసాగించాలని ఆదేశించడంతో కొన్ని చోట్ల అవి కొనసాగుతున్నాయి.సచివాలయాల్లో పౌర సేవలు, ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చిన ప్రభుత్వం ప్రకటించింది. వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసినా ఇళ్ల వద్దకే ధృవీకరణ అందిస్తారని చెప్పుకున్నారు. మీ సేవా కేంద్రాల్లో ఇదే రకమైన సేవలు అందేవి. గతంలో 2014-19 వరకు దాదాపు 350రకాల సేవల్ని మీ సేవా కేంద్రాల్లో అందించేవారు.రెవిన్యూ ధృవీకరణ పత్రాలు, క్యాస్ట్, ఇన్‌కమ్, సమీకృత ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకుంటే స్థానిక ఎమ్మార్వో కార్యాలయాలలో అమోదించిన తర్వాత వాటిని తిరిగి మీసేవా కేంద్రాల్లో ముద్రించి ఇచ్చేవారు.స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు సంబంధించి ఎన్‌కంబరెన్స్ సర్టిఫికెట్, ఆస్తులకు సంబంధించిన సర్టిఫైడ్ కాపీలు, ఆస్తులు, వ్యవసాయ భూముల కొనుగోళ్లలో మ్యుటేషన్ పత్రాలను కూడా మీ సేవా కేంద్రాల్లోనే చేసేవారు. ప్రస్తుతం ఈ తరహా సేవలన్ని రద్దు చేశారు. ఆస్తి కొనుగోళ్లలో ఈసీలు కావాలంటే సంబంధిత ఆస్తి నమోదైన రిజిస్ట్రార్ కార్యాలయంలోనే దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. గతంలో రాష్ట్రంలో ఎక్కడి ఆస్తులకు ఎక్కడైనా ఈసీలు పొందే వెసులుబాటు ఉండేది. సచివాలయాల రాకతో అవన్నీ మాయం అయ్యాయి.మీసేవల్లో రద్దైన సేవలను గ్రామ, వార్డు సచివాలయాల్లో అందిస్తున్నారా అంటే అది కూడా లేదు. సచివాలయ సిబ్బంది తాము ప్రభుత్వ ఉద్యోగులు కావడంతో ప్రజల నుంచి అర్జీలను తీసుకుని వాటిని ఆన్‌లైన్ నమోదు చేయడం నమోషీగా భావిస్తున్నారు. దీంతో ప్రజలు తిరిగి మీ సేవా కార్యాలయాలను ఆశ్రయిస్తున్నారు. సచివాలయ ఉద్యోగులు చేయాల్సిన ఉద్యోగాలు, విధులపై జాబ్ ఛార్ట్‌ను ఖరారు చేయకపోవడమే ఈ రకమైన సమస్యకు కారణం అవుతోంది. మహిళా పోలీసు వంటి ఉద్యోగాల్లో ఉన్నవారు విధులు, వారు ఏ పని చేస్తున్నారనే దానిపై కూడా ఇప్పటికీ క్లారిటీ లేదు. పేరుకు పోలీస్ అయినా వారిని యూనిఫాం సిబ్బంది సేవల పరిధిలో చేర్చే విషయంలో న్యాయపరమైన చిక్కులు ఇంకా తొలగలేదు.పౌరసేవల్ని అందించే విషయంలో సచివాలయాలతో గ్రామ స్వరాజ్యం వచ్చేసినట్టేనని గతంలో విస్తృత ప్రచారం చేసుకున్నారు. లైన్ డిపార్ట్‌మెంట్లతో సచివాలయ సిబ్బందికి ఎలాంటి సంబంధం లేకపోవడంతో ప్రజలు దరఖాస్తు చేయడం మొదలుకుని వాటిని పరిష్కరించుకోవడం వరకు అయా శాఖలనే ఆశ్రయించాల్సి వస్తోంది.ఇక సచివాలయాల్లో జారీ చేసే ధృవీకరణ పత్రాల విషయంలో మరో సాంకేతిక సమస్య ఎదురవుతోంది. మీ సేవా కేంద్రాల్లో నిర్ణీత రుసుము చెల్లిస్తే ఎన్ని కాపీలైనా ప్రింట్ చేసే అవకాశం ఉంటుంది. సచివాలయాల్లో ప్రస్తుతం డిజిటల్ కాపీలను మాత్రమే జారీ చేస్తున్నారు. క్యాస్ట్, ఇన్‌కమ్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ వంటి వాటికి ఒక్క కాపీ మాత్రమే మంజూరు చేస్తున్నారు. ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు ఆస్తి పంపకాల్లో కీలకం. ఒకటి కంటే ఎక్కువ పత్రాలను మంజూరు చేయకుండా పిడిఎఫ్ కాపీలను మాత్రమే సచివాలయాల్లో జారీ చేస్తున్నారు.సచివాలయాల్లో జారీ చేసే డిజిటల్ కాపీలను మీ సేవా కేంద్రాల్లో ప్రింట్ చేసుకోవాలని ఉద్యోగులు ఉచిత సలహాలు ఇస్తున్నారు. పిడిఎఫ్ కాపీలకు ఎవరైనా నకిలీ పత్రాలను సృష్టిస్తే తాము చిక్కుల్లో పడతామని, సచివాలయాలు జారీ చేసే పత్రాలను ముద్రించడానికి మీ సేవా కేంద్రాలు నిరాకరిస్తున్నాయి. సచివాలయాలు, మీ సేవా కేంద్రాల మధ్య నెలకొన్న గందరగోళంతో జనానికి మాత్రం చుక్కలు కనిపిస్తున్నాయి.

# వైసీపీ సరే... ఇతర పార్టీల సంగతేంటీ,,,,



విజయవాడ, నవంబర్ 13, ఆంధ్రప్రదేశ్‌లో సోషల్ మీడియా ట్రోలింగ్ మూకలపై పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. వైసీపీ తరపున సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లపై చెలరేగిపోతున్న వారిపై కేసులు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో మిగిలిన పార్టీల ముసుగు మూకల మాటేమిటనే చర్చ కూడా జరుగుతోంది. దేశంలో ఎక్కడా లేనంత నీచ రాజకీయాలకు ఏపీ చాలా కాలం క్రితమే వేదికగా మారింది. ఆంధ్రప్రదేశ్ రాజకీయల్లో సోషల్ మీడియా బాధితురాలంటే మొదట ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు, జగన్ సోదరి షర్మిల పేరునే చెప్పుకోవాలి. ?ఫేస్‌బుక్ అప్పుడప్పుడే విస్తరిస్తున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని వీడి జగన్ సొంత కుంపటి పెట్టుకోవడం ఆ తర్వాత అరెస్టై జైలుకెళ్లిన తర్వాత అన్న కోసం పాదయాత్ర మొదలు పెట్టినపుడు రాజకీయ ప్రత్యర్థులకు ఆమె సాఫ్ట్ టార్గెట్ అయ్యింది. పుష్కర కాలం క్రితమే షర్మిల వ్యక్తిత్వాన్ని కించపరిచేలా ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో దుష్ప్రచారం జరిగేది. ఇదంతా అప్పట్లో రాజకీయ పార్టీలకు వినోదంగా ఉండేది. 2014నాటికి దేశ రాజకీయాల్లో పొలిటికల్ కన్సల్టెంట్ల హవా మొదలైంది. జనం చేతుల్లోకి మొబైల్ ఫోన్లు, డేటా అందుబాటులోకి వస్తున్న దశలోనే సోషల్ మీడియాలో ముసుగు ముఖాలతో ఖాతాలు మొదలయ్యాయి. ఊరు,పేరు ఖాతాల నుంచి రాజకీయ ప్రత్యర్థులపై దుష్ప్రచారం, అబద్దాల దాడి చేయడం 2014కు ముందే మొదలైంది. క్రమంగా అన్ని రాజకీయ పార్టీలు ఇందులో భాగం అయ్యాయి. సాంప్రదాయక మీడియా కంటే వేగంగా అబద్దాల ప్రచారం జనంలోకి వెళ్లడం మొదలైంది.పత్రికలు, టీవీల కంటే సోషల్ మీడియాను వాడుకుని జనం మెదళ్లను ట్యూన్ చేయడానికి కన్సల్టెంట్లు ప్రాధాన్యత ఇచ్చాయి. ఏదో ఒక ఇష్యూను పెద్దది చేయడం, సమాజంలో అశాంత, అభద్రత, అనుమానాలు పెంచేలా విషబీజాలు నాటడం, జరగని విషయాలు జరిగిపోతున్నట్టు భ్రమ కల్పించడం, నేరాలు, అత్యాచారాలకు విస్తృత ప్రచారం కల్పించడం, అధికార పార్టీల అసమర్థతను విస్తృతంగా ప్రచారం చేయడం, నకిలీ ఖాతాలో అబద్దాలను సర్క్యులేట్ చేయడం సోషల్ మీడియా రాకతో సులువైపోయింది.సోషల్ మీడియా మార్కెటింగ్, అందులో లాభాలు, ప్రజలు ప్రభావితం అవుతున్న తీరును గణాంకాలతో వివరిస్తుండటంతో 2019నాటికి అన్ని రాజకీయ పార్టీలు సోషల్ మీడియా బాట పట్టాయి. ఈ క్రమంలో ప్రత్యర్థుల్ని దెబ్బతీయడానికి రాజకీయ నాయకుల కుటుంబాల్లో మహిళల్ని టార్గెట్ చేసుకోవడం మొదలైంది. వ్యక్తిత్వ హననం, అక్రమ సంబంధాలను అంటగట్టడం, బురద చల్లడం ద్వారా రాజకీయ ప్రత్యర్థుల్ని మానసికంగా కుంగదీయొచ్చని ట్రోలింగ్ మూకలు భావించాయి.ఫలితంగా అన్ని ప్రధాన పార్టీల నాయకులు సోషల్ మీడియా బాధితులు అయ్యారు. వైసీపీలో జగన్ చెల్లెలు షర్మిల, భార్య భారతి ప్రధాన బాధితులైతే, టీడీపీలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి, కోడలు బ్రాహ్మణి, ఇతర మహిళా నాయకురాళ్లు ఈ విష ప్రచారాలకు బలయ్యారు.జనసేనలో పవన్ కళ్యాణ్ మాత్రమే ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్నా ఆయన సోదరుడు చిరంజీవి కుటుంబ సభ్యులు, పవన్ కళ్యాణ్ కుమార్తెలు, నాగబాబు కుమార్తెను లక్ష్యంగా చేసుకుని రాజకీయ ప్రత్యర్థి మూకలు విష ప్రచారం చేశాయి. ఈ రాజకీయ వ్యవహారాల్లో వారి కుటుంబ సభ్యులకు, ముఖ్యంగా మహిళలకు ఎలాంటి సంబంధం లేకపోయినా వారినే లక్ష్యంగా చేసుకుని దుష్ప్రచారం సాగించాయితమ కుటుంబంలోని మహిళల్ని ప్రత్యర్థి పార్టీల అభిమానులు ట్రోల్ చేస్తుంటే వారి కుటుంబంలోని మహిళల్ని తమ వాళ్లు ట్రోల్ చేస్తున్నారనే భావనలో ఏపీ పొలిటికల్ పార్టీలు ఉండిపోయాయి. పొరుగున ఉన్న తెలంగాణలో సైతం ఇలాంటి రాజకీయాలు కనిపించవు. అక్కడ సోషల్ మీడియా ట్రోలింగ్‌లో కేవలం రాజకీయ ప్రత్యర్థుల్ని మాత్రమే చేసుకుని సాగేవి. ఒకరిద్దరు కీలక నాయకులపై వ్యక్తిగత విమర్శలు వచ్చినా వారి కుటుంబ సభ్యుల జోలికి ప్రత్యర్థులు వెళ్లిన సందర్భాలు తక్కువ. ఏపీలో మాత్రం వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు తమ రాజకీయాల కోసం మహిళల్ని కించపరచడాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహించాయి.సోషల్ మీడియాలో దుష్ప్రచారంలో మహిళలపై జరుగుతున్న దాడుల్ని ఖండించడానికి ఏ రాజకీయ పార్టీ గతంలో ప్రయత్నం చేయలేదు. రాజకీయ వ్యవహారాలతో సంబంధం లేని మహిళలపై జరుగుతున్న విమర్శల్ని ఖండించడం, అదుపు చేయడం పార్టీలకు సులువే అయినా అలాంటి ప్రకటన కూడా వాటి నుంచి రాలేదు. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జనసేన తరపున మొదట ఈ తరహా ప్రకటన వచ్చింది. మహిళలు, చిన్నపిల్లల జోలికి పోవద్దని పవన్ కళ్యాణ్ మొదట తమ పార్టీ కార్యకర్తలకు సూచించారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా సోషల్ మీడియాలో మహిళల జోలికి వెళ్లొద్దని, నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుసోషల్ మీడియా దుష్ప్రచారాలపై ఏపీ పోలీసులు చేపట్టిన చర్యలు ఎంత మేరకు సత్ఫలితాలనిస్తాయనేది అసలు ప్రశ్న. ఏపీలో వైసీపీ సోషల్ మీడియా బృందాలను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదవుతున్నాయి. అదే సమయంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ సతీమణి భారతిని కించపరిచేలా పోస్టుల్ని వైరల్ చేస్తున్నారు. జనసేన, టీడీపీ అభిమానులు, సోషల్ మీడియా శ్రేణులు ఈ తరహా పోస్టులు పెడుతున్నారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అధికారంలో ఉండటంతో తమ వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారని, తాము వచ్చినపసుడు బదులు తీర్చుకుంటామని వైసీపీ చెబుతోంది. సమస్యకు మూల కారణం, దాని పరిష్కారం గురించి ఇప్పటికీ రాజకీయ పార్టీలలో చిత్తశుద్ధి కనిపించడం లేదు. వైసీపీ క్యాడర్‌ను నియంత్రించేందుకు పోలీస్ కేసులు ఉపకరిస్తాయేమో కానీ దుష్ప్రచారాలకు అడ్డుకట్ట వేయలేకపోవచ్చు. అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో తమ పార్టీ కార్యకర్తల్ని నియంత్రణలో ఉంచేలా చేయడమే దీనికి ప్రస్తుతం ఉన్న పరిష్కారంగా కనిపిస్తుంది. అదే సమయంలో పొలిటికల్ కన్సల్టెన్సీలు కూడా ఈ విష ప్రచార వ్యాపారంలో మహిళల్ని టార్గెట్ చేయకుండా చూడాల్సి ఉంది.తమ కుటుంబంలోని మహిళల్ని ప్రత్యర్థి పార్టీల అభిమానులు ట్రోల్ చేస్తుంటే వారి కుటుంబంలోని మహిళల్ని తమ వాళ్లు ట్రోల్ చేస్తున్నారనే భావనలో ఏపీ పొలిటికల్ పార్టీలు ఉండిపోయాయి. పొరుగున ఉన్న తెలంగాణలో సైతం ఇలాంటి రాజకీయాలు కనిపించవు. అక్కడ సోషల్ మీడియా ట్రోలింగ్‌లో కేవలం రాజకీయ ప్రత్యర్థుల్ని మాత్రమే చేసుకుని సాగేవి. ఒకరిద్దరు కీలక నాయకులపై వ్యక్తిగత విమర్శలు వచ్చినా వారి కుటుంబ సభ్యుల జోలికి ప్రత్యర్థులు వెళ్లిన సందర్భాలు తక్కువ. ఏపీలో మాత్రం వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు తమ రాజకీయాల కోసం మహిళల్ని కించపరచడాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రోత్సహించాయి.సోషల్ మీడియా దుష్ప్రచారాలపై ఏపీ పోలీసులు చేపట్టిన చర్యలు ఎంత మేరకు సత్ఫలితాలనిస్తాయనేది అసలు ప్రశ్న. ఏపీలో వైసీపీ సోషల్ మీడియా బృందాలను లక్ష్యంగా చేసుకుని కేసులు నమోదవుతున్నాయి. అదే సమయంలో వైసీపీ అధ్యక్షుడు జగన్ సతీమణి భారతిని కించపరిచేలా పోస్టుల్ని వైరల్ చేస్తున్నారు. సోషల్ మీడియా కాంపెయినింగ్ విషయంలో పోలీసు దర్యాప్తు జరుగుతున్న తీరు కూడా సందేహాలకు తావిస్తోంది. ఈ ప్రచారాల పుట్టినిళ్లను కనిపెట్టాల్సిన బాధ్యత వారిపై ఉంది.జనసేన, టీడీపీ అభిమానులు, సోషల్ మీడియా శ్రేణులు ఈ తరహా పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో అధికారంలో ఉండటంతో తమ వారిని లక్ష్యంగా చేసుకుంటున్నారని, తాము వచ్చినపసుడు బదులు తీర్చుకుంటామని వైసీపీ చెబుతోంది. సమస్యకు మూల కారణం, దాని పరిష్కారం గురించి ఇప్పటికీ రాజకీయ పార్టీలలో చిత్తశుద్ధి కనిపించడం లేదు. వైసీపీ క్యాడర్‌ను నియంత్రించేందుకు పోలీస్ కేసులు ఉపకరిస్తాయేమో కానీ దుష్ప్రచారాలకు అడ్డుకట్ట వేయలేకపోవచ్చు.అన్ని రాజకీయ పార్టీలు ఈ విషయంలో తమ పార్టీ కార్యకర్తల్ని నియంత్రణలో ఉంచేలా చేయడమే దీనికి ప్రస్తుతం ఉన్న పరిష్కారంగా కనిపిస్తుంది. అదే సమయంలో పొలిటికల్ కన్సల్టెన్సీలు కూడా ఈ విష ప్రచార వ్యాపారంలో మహిళల్ని టార్గెట్ చేయకుండా చూడాల్సి ఉంది.

## విజయసాయిరెడ్డికి ఎందుకంత ప్రేమ

విశాఖపట్టణం, నవంబర్ 12,టీడీపీ నేతలపై ఆ వైసీపీ నేతకు ఉన్నట్లుండి ఒక్కసారిగా ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు చిగురించాయి. ఏకంగా ఆ నేతలకు సంఘీభావంగా ట్వీట్ కూడా చేశారు ఆ వైసీపీ నేత. వారికి అన్యాయం జరుగుతోంది.. నేను ఒప్పుకోననే రీతిలో ఆ నేత ట్వీట్ చేసిన తీరుకు సొంత పార్టీ నేతలే షాకయ్యారట. ఇంతకు ఆ నేత ఎవరో తెలుసా.. సాక్షాత్తు వైసీపీ నేత విజయసాయిరెడ్డి.మాజీ సీఎం జగన్ సొంత జిల్లా కడప. ఈ జిల్లాలో ఎన్నికల వేళ ప్రజలు ఇచ్చిన తీర్పు వైసీపీకి షాక్ అని చెప్పవచ్చు. ఉమ్మడి జిల్లా పరిధిలో కేవలం 3 ఎమ్మెల్యే సీట్లు మాత్రమే వైసీపీకి దక్కాయి. మిగిలిన సీట్లన్నీ టీడీపీ కూటమి సొంతమయ్యాయి. జిల్లా కేంద్రమైన కడప నియోజకవర్గం కూడా టీడీపీ వశమైంది. 2019 ఎన్నికలలో వైసీపీ క్లీన్ స్వీప్ చేయగా, 2024 ఎన్నికలకు మాత్రం టీడీపీ కూటమి హవా సాగింది. అయితే ఎంతైనా మాజీ సీఎం జగన్ స్వంత జిల్లా కావడంతో, ఈ ఫలితాలు కొంచెం వైసీపీకి మింగుడు పడని పరిస్థితి. ఊహించని ఫలితాలతో టీడీపీ ఈ జిల్లాలో కూడా జోష్ పెంచిందని చెప్పవచ్చు.తరుణంలో తాజాగా వైసీపీ నేత, ఎంపీ విజయసాయిరెడ్డి ఏకంగా కడప టీడీపీ నేతలకు మద్దతుగా ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్ ద్వారా తాను టీడీపీ నేతలకు మద్దతుగా ఉన్నట్లు చెప్పకనే చెప్పారు విజయసాయిరెడ్డి.ఇంతకు ఆ ట్వీట్ లో ఏముందంటే.. మాజీ సీఎం జగన్ స్వంత జిల్లా కడప జిల్లా టీడీపీ నేతలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఇటీవల ప్రకటించిన తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీలో కూడా చోటు దక్కలేదని, అలాగే నామినేటెడ్ పదవుల్లో సరిపడా పదవులు లేకపోవడంతో కడప నుండి టీడీపీ, స్వంత నేతలను కూడా పక్కన పెడుతోందని విమర్శించారు. అంతేకాదు రెండు సంవత్సరాలలోగా తప్పనిసరిగా కడప టీడీపీ నేతలందరూ వైసీపీలో చేరడం ఖాయమంటూ జోస్యం చెప్పారు.ఈ ట్వీట్ ను చూస్తే కడప టీడీపీ నేతలను రెచ్చగొట్టే ధోరణిలో వైసీపీ ప్రయత్నిస్తుందని టీడీపీ నేతలు అంటున్నారు. ఎవరికి ఎప్పుడు ప్రాధాన్యత ఇవ్వాలన్నది తమ పార్టీ అధినేత అభిప్రాయమని, ఇటువంటి వాటిని తాము లెక్క చేసేది లేదంటున్నారు టీడీపీ నేతలు. ఏదిఏమైనా టీడీపీ నేతలపై విజయసాయి రెడ్డి ఆప్యాయత అనురాగాలు చూస్తుంటే, వైసీపీ చూపు కడప వైపే ఉందన్న అభిప్రాయం కూడా వ్యక్తం చేస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.

# సైనికుల్లో కానరాని ఉత్సాహం...

కాకినాడ, నవంబర్ 13, ఎన్నికలకు ముందు జనసైనికుల అంచనాలు వేరుగా ఉన్నాయి. తమ నాయకుడు శాసించే స్థాయిలో ఉంటారని భావించారు. అయితే నామినేటెడ్ పోస్టుల భర్తీ చూసిన తర్వాత జనసైనికుల్లో ఒకింత నిరుత్సాహం ఏర్పడింది. తాము ఎన్నికలకు ముందు ఊహించుకుంది వేరు.. ప్రస్తుతం జరుగుతున్నది వేరుగా ఉండటంతో ఒకింత నిరాశకు లోనవుతున్నారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా జనసైనికుల్లో పెద్దగా ఉత్సాహం కనిపించడం లేదు. కనీసం పట్టుబట్టి పదవులు సాధించుకోవాల్సిన సమయంలోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ అవలంబిస్తున్న ధోరణి వారికి మింగుడుపడకుండా ఉంది. అయితే బయటకు కక్కలేక, మింగలేక అవస్థలుపడుతున్నారు. ఊహించుకున్నట్లుగా. కూటమి ఏర్పాటుకు పవన్ కల్యాణ్ కావడంతో అధికారంలోకి వస్తే ఖచ్చితంగా పవన్ కల్యాణ? తో పాటు జనసేనకు కూడా ప్రాధాన్యత ఉంటుందని భావించారు. కేబినెట్ లోనూ మూడు మంత్రి పదవులు ఇవ్వడంతో కొంత తేలిపోయారు. ఇప్పుడు నామినేటెడ్ పోస్టుల రెండు జాబితాల్లోనూ తమకు అన్యాయం జరిగిందన్న ఫీలింగ్ లో గాజు గ్లాస్ పార్టీ కార్యకర్తలున్నారు. పార్టీ జెండాను పట్టుకున్న వారికి పదవులు ఇవ్వాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ పట్టుబట్టకుండా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఏది ఇస్తే అది తీసుకునేందుకు సిద్ధపడటంతో ఒకింత ఇబ్బందిగా ఫీలవుతున్నారు. ఈపరిస్థితిని తాము ఊహించలేదంటున్నారు.. నిజానికి పవన్ కల్యాణ్ పట్టుబడితే మరికొన్ని నామినేటెడ్ పోస్టులు జనసేన నేతలకు దక్కి ఉండేవనభావన వ్యక్తమవుతుంది. జమిలి ఎన్నికలు వస్తున్నాయన్న నేపథ్యంతో పాటు 2027 ఎన్నికల్లో కలసి పోటీ చేయాలన్న ఉద్దేశ్యంతో ఉన్న చంద్రబాబు నుంచి వీలయినన్ని పదవులను సంపాదించి పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన సమయంలో పవన్ కల్యాణ్ ఇలా వ్యవహరించడమేంటన్న ప్రశ్నలు సహజంగానే కార్యకర్తల్లో వినిపిస్తున్నాయి. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన వారిని కాదని, వేరే వారికి పదవులు ఇవ్వడం, రాష్ట్ర కార్యాలయంలో టచ్ లో ఉన్నవారికే ఎక్కువ పదవులు కట్టబెట్టడం కూడా జనసైనికుల కోపానికి కారణంగా కనిపిస్తుంది. అయితే అది పెద్ద స్థాయిలో కనిపించకపోయినప్పటికీ పవన్ కల్యాణ్ ను నేరుగా ప్రశ్నించడానికి కూడా వారికి అవకాశం లేదు. ప్రశ్నించిన వారికి సరైన సమాధానం లేకపోగా పక్కన పెడుతుండటం కూడా వారి మౌనానికి కారణంగా తెలుస్తుంది. తమకు అవకాశం ఉన్నప్పుడు పదవులతో పార్టీని బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని గుర్తించకుండా కేవలం అధికార పార్టీని కీర్తిస్తూ ఉండటం వల్ల పార్టీ ఎలా బలోపేతం అవుతుందన్న ప్రశ్న కింది స్థాయి క్యాడర్ నుంచి వినిపిస్తుంది.

దీంతో జనసైనికులు ఇప్పటికిప్పుడు బయట పడకపోయినా.. పవన్ కల్యాణ్ వ్యవహరిస్తున్న తీరు మీద మాత్రం ఒకింత అసంతృప్తి .. అసహనం మాత్రం బయలుదేరిందనే చెప్పాలి.

# వైసీపీ ఎమ్మెల్యేల యూ టర్న్... అసెంబ్లీకి వెళ్దామంటూ సూచనలు

విజయవాడ, నవంబర్ 13,అసెంబ్లీకి వెళ్లేదే లేదని పార్టీ ఎమ్మెల్యేలను కూడా ఓ మాట అడగకుండా సొంతంగా నిర్ణయం తీసుకోవడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. వచ్చింది 11 సీట్లే అవడంతో టెక్నికల్ గా ప్రధాన ప్రతిపక్ష హోదా దక్కదు. మరి 40 శాతం ఓట్ షేర్ దక్కించుకున్న పార్టీ ప్రజల పక్షాన సభలో ఎలా నిలబడాలో తెలియదా అన్న ప్రశ్నలు వస్తున్నాయి. సభలో ఏదో జరుగుతుందని లేనిపోని డౌట్లు పెట్టుకుని వెళ్లకుండా ఉండడం ఏంటని అంటున్నారు. చంద్రబాబుకు 23 మంది సభ్యులు ఉన్నారు. ఐదుగురిని లాగేస్తే 17-18 మంది అవుతారు. అప్పుడు ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఉండదు లాగేద్దాం అని కొందరన్నారని, అలా చేసి ఉంటే ఆయనకు ప్రతిపక్ష నేత హోదా కూడా ఉండేది కాదు. అక్కడ కూర్చుని ఉండేవారు కాదంటూ మాట్లాడారు. అంటే ప్రతిపక్ష హోదా దక్కాలంటే ఏ పార్టీకైనా 10 శాతం సీట్లు ఉండాలన్నది అందరికి తెలిసిన లెక్కే కదా.

మరి ఇప్పుడు 11 సీట్లతో ప్రధాన ప్రతిపక్ష హోదా అడగడమే అసలైన వింతవాదన.ఇప్పుడు అసలు టాపిక్ ఏంటంటే.. అసెంబ్లీకి వెళ్లేది లేదని జగన్ అంటున్నారు. దూరంగా ఉంటున్నారు కూడా. కారణం.. అందరు ఎమ్మెల్యేల మాదిరే తనకు కూడా 2 నిమిషాలే మైక్ ఇస్తారని, కావాలనే తనకు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదని చెబుతున్నారు. మాజీ సీఎం అసలు అసెంబ్లీకి వెళ్లను అనడానికి ఇదే మెయిన్ రీజనా.. మరేదైనా ఉందా అన్న విషయం చుట్టూ చర్చ జరుగుతోంది. అయితే తెరవెనుక లెక్కలు చాలానే ఉన్నాయంటున్నారు. ఏపీ అసెంబ్లీలో సీట్లు గెలిచినవి నాలుగే పార్టీలు. అందులో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. అవి అధికార పక్షం. మరి సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాల్సింది వైఎస్సార్ సీపీ మాత్రమే. కానీ తాము అక్కడ మాట్లాడం.. సభ బయటే మాట్లాడుతాం అంటోంది వైసీపీ. నిజానికి అసెంబ్లీకి వెళ్లకూడదు అన్న నిర్ణయం తీసుకోవడంపై వైసీపీలో అంతర్గతంగా రకరకాల చర్చలు జరుగుతున్నాయి.ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టాలి. నేను అక్కడికి రాను.. ఇక్కడికి రాను.. అనడం ప్రజాస్వామ్యానికే పెద్ద ముప్పు అన్న వాదన కూడా పెరుగుతోంది. రైట్.. వైసీపీ అధినేత జగన్ సభకు వెళ్లకూడదని బలమైన నిర్ణయం తీసుకున్నారు. బాగానే ఉంది.. మరి మిగితా 10 మంది ఎమ్మెల్యేల అభిప్రాయం అసలు తీసుకున్నారా లేదంటే ఏకపక్షంగా తన నిర్ణయాన్ని అందరిపై రుద్దారా అన్న చర్చ పార్టీలో అంతర్గతంగా నడుస్తోంది. కొత్త ప్రభుత్వం వచ్చి ఆర్నెళ్లు కూడా కాలేదు. ఇప్పటి నుంచే సభకు వెళ్లకుండా ఉండడం అంటే రాజకీయంగా పార్టీకి పెద్ద దెబ్బే పడుతుందన్నది టాక్. ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యేగా ఎన్నికై? ప్రజాసమస్యలు ప్రస్తావించాల్సిన అసెంబ్లీకి హాజరుకాకపోతే ప్రజలు మనల్ని క్షమించరేమో అని అటు ఓడిపోయిన ఎమ్మెల్యేలు, గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలు తెగ బాధపడిపోతున్నారట.ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే అదే ప్రజల తరపున ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాల్సింది పోయి ఇలా ప్రతిపక్ష హోదా ఇవ్వలేదనే కారణాలతో అసెంబ్లీకి వెళ్లకపోవడం ఏంటని మదనపడిపోతున్నారట. ఇలా చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజల దగ్గరకు ఏ ముఖం పెట్టుకుని వెళ్తాం అన్నది కూడా లోలోన ఇబ్బందిపెడుతున్న మ్యాటర్. గతంలో 151మంది ఎమ్మెల్యేల బలం వైసీపీకి ఉన్నపుడు కేవలం 23సీట్లు మాత్రమే గెలిచిన చంద్రబాబు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారని అలాంటప్పుడు మనం మాత్రం ఎందుకు హాజరుకాకూడదన్న పాయింట్ చుట్టూ వైసీపీలో సీరియస్ గా చర్చ సాగుతోందంటున్నారు. అసెంబ్లీ సమావేశాలకు వెళ్లాలా.. వద్దా అన్న విషయంపై తమ అభిప్రాయం తీసుకోకుండా.. జగన్ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవడం చుట్టూ కూడా ఇంటర్నల్ గా డిస్కషన్ నడుస్తోందంటున్నారు.సభకు ఎందుకు వెళ్లొద్దో.. అధినేతను నేరుగా పట్టుకుని అడగలేరు. అదే సమయంలో తమ నియోజకవర్గాల్లో ప్రజలకు సరైన జవాబు చెప్పలేరు. ఎందుకంటే ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని, మైక్ 2 నిమిషాల్లోనే కట్ చేస్తారని చెప్పడం ఏమాత్రం ప్రజలు నమ్మే విషయాలుగా కనిపించడం లేదు. అసలు సభకు వస్తే కదా.. మైక్ ఎన్ని నిమిషాల్లో కట్ చేస్తారో తెలిసేది అన్న పాయింట్ కూడా వినిపిస్తున్నారు. ఓవరాల్ గా ఏ లెక్కన చూసినా? అసెంబ్లీకి హాజరుకాకపోవడం అనేది.. పార్టీకి పెద్ద దెబ్బ అని దిగులుపడుతున్న పరిస్థితి. పైకి మాత్రం జగన్ నిర్ణయాన్ని సమర్థిస్తున్నట్టు మాట్లాడుతున్నప్పటికీ.. అంతర్గతంగా మాత్రం నేతలంతా ఇదే అంశాన్ని చర్చించుకుంటున్నారట.గతంలో టీడీపీలో గెలిచిన 23మందిలో నలుగురు ఎమ్మెల్యేలు వైసీపీలో చేరిన తర్వాత మిగిలిన ఎమ్మెల్యేలను అసెంబ్లీ స్పీకర్ సభ నుంచి సస్పెండ్ చేసిన తర్వాత చంద్రబాబు ఒక్కరే.. అసెంబ్లీలో సింగిల్ గా ఉండి వైసీపీని ప్రశ్నించారని గుర్తుకు తెస్తున్నారు. ఆ నాడు వైసీపీకి చెందిన 151మంది ఎమ్మెల్యేలు ఒక పక్క. చంద్రబాబునాయుడు మాత్రమే మరోపక్క నిలబడి వాయిస్ వినిపిస్తే? ఇప్పుడు 11 సీట్లతో ఉన్న వైసీపీ అసలు సభకే వెళ్లొద్దనుకోవడం కచ్చితంగా చారిత్రక తప్పు అవుతుందన్న వాయిస్ వినిపించుకుంటున్నారంటున్నారు. నిజానికి చంద్రబాబు సతీమణి గురించి సభలో తప్పుగా మాట్లాడడంతో ఆయన.. మళ్లీ సీఎం అయ్యాకే సభకు వస్తానని చెప్పారు.అయితే ఆ తర్వాత టీడీపీ ఎమ్మెల్యేలు సభకు వచ్చారు. ఆ కాంటెక్స్ట్ వేరు.

అంతెందుకు మాజీ సీఎం జగన్ విషయమే చూద్దాం. 2014-2019 మధ్య 23 మంది వైసీపీ ఎమ్మెల్యేలను టీడీపీలో చేర్చుకోవడం, అందులో ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకోవడంతో 2017 అక్టోబర్ 25న నిర్వహించిన వైఎస్సార్‌సీపీ శాసన సభాపక్ష సమావేశంలో జగన్.. ఇక తాను అసెంబ్లీకి వెళ్లనని, ప్రజాక్షేత్రంలోనే తేల్చుకుంటానని ప్రకటించారు. అప్పటి నుంచి అసెంబ్లీకి వెళ్లని జగన్ 2019 ఎన్నికల్లో 151 ఎమ్మెల్యే సీట్లతో సీఎం అయిన తర్వాతే శాసన సభలో అడుగుపెట్టారు. ఇలా నిర్ణయం తీసుకోవడం మరో లెక్క. కానీ ఇప్పుడు సీన్ చూస్తే ఎవరూ ఏమీ అనలేదు. ఎవరూ ఎవర్ని చేర్చుకోలేదు.

అయినా సరే సంబంధం లేని టాపిక్ లు తెరపైకి తెచ్చి సభ నుంచి తప్పుకోవాలని చూస్తున్నారన్న పాయింట్ ను కూటమి పార్టీలు వినిపిస్తున్నాయి.ఇక అసెంబ్లీకి వెళ్లకుండా.. మీడియా ముందే ప్రభుత్వాన్ని నిలదీస్తానంటూ జగన్ చెప్పిన మాటని కూడా తప్పుబడుతున్నారట ఆ పార్టీ నేతలు. ఒకవేళ మీడియా ముందు మాత్రమే నిలదీస్తానన్న జగన్.. అన్ని మీడియా సంస్థల్ని ఆ ప్రెస్ మీట్లకు పిలవకుండా కేవలం తనకు అనుకూలంగా ఉండే వారిని మాత్రమే పిలిచి మాట్లాడితే అది కూడా మైనస్ అవుతుందంటున్నారు. ప్రెస్ మీట్లో చెప్పదలుచుకున్న విషయం చెప్పడం కాదు.. ప్రశ్నలు అడిగితే చెప్పే పరిస్థితి కూడా ఉండాలన్న వాయిస్ ను అటు సొంత పార్టీ నేతలు, ఇటు ప్రత్యర్థి పార్టీ నేతలు వినిపిస్తున్నారు. సో ఏ లెక్కన చూసుకున్నా? సభకు వెళ్లొద్దని మాజీ సీఎం జగన్ తీసుకున్న నిర్ణయం అసలే కరెక్ట్ కాదన్న వాదనైతే వినిపిస్తోంది.


# పెద్దపల్లి జిల్లాలో పట్టాలు తప్పిన గూడ్స్ రైలు.. నిలిచిపోయిన రైళ్లు

పెద్దపల్లి రాఘవాపూర్‌లో అర్ధరాత్రి గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. కర్ణాటకలోని బల్లారి నుంచి యూపీలోని ఘజియాబాద్‌కు స్టీల్‌లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలులో 11 బోగీలు అదుపు తప్పి బోల్తా పడ్డాయి. రాఘవాపూర్ సమీపంలోని కన్నాల రైల్వే గేటుకు కొద్ది దూరంలో ఈ ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో లోలో పైలట్, గార్డు సురక్షితంగా బయటపడ్డారు. 44 బోగీలతో వెళ్తున్న ఈ గూడ్స్ రైలు అధిక లోడ్ వల్లే పట్టాలు తప్పినట్లు అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రమాదం వల్ల మూడు ట్రాక్‌లు దెబ్బతిన్నాయి. దీంతో అప్రమత్తమైన ఉన్నతాధికారులు ఖాజీపేట ? బల్లార్షా మార్గంలో వెళ్లాల్సిన పలు రైళ్లను ఆయా స్టేషన్ల వద్ద నిలిపివేశారు. ప్రమాదంజరిగిన కొద్దిసేపటికే పెద్దపల్లి స్టేషన్‌లో సంపర్క్ క్రాంతి, భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌లను నిలిపివేశారు. అలాగే బిజిగిరి షరీఫ్ దగ్గర నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌ను ఆపివేశారు.అనంతరం ఘటనాస్థలి వద్ద మరమ్మతు పనులు మొదలు పెట్టారు. రైలు పట్టాల పునరుద్ధరణ, బోల్తా పడిన బోగీలను తొలగించి రైళ్ల రాకపోకలను ప్రారంభించేందుకు 24 గంటల సమయం పట్టే అవకాశం ఉంది.కేంద్రమంత్రి ఆరా రైలు ప్రమాదం గురించి తెలిసిన వెంటనే కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ స్పందించారు. రైల్వే అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తక్షణమే ట్రాక్‌ను పునరుద్ధరించాలని కోరారు. అలాగే ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

# ఆరోగ్యం



# హార్లిక్స్ పొడి ఇంట్లోనే ఇలా తయారు చేసేయండి..



పాలు మన ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయి. ముఖ్యంగా పిల్లల ఎదుగుదలకు పాలు చాలా అవసరం. అయితే పాలు చూడగానే పిల్లలు తాగేందుకు ఇష్టపడరు. పిల్లలకు నచ్చేలా ఏదైనా తీపిగా ఉండే పౌడర్ ను అందులో కలిపితేనే తాగుతారు. మార్కెట్లో ఎన్నో రకాల ఎనర్జీ పౌడర్లు ఉన్నాయి. అందులో ఒకటి హార్లిక్స్. ఇది ఎక్కువ మంది పిల్లలకు నచ్చుతుంది. దీన్ని ఇంట్లోనే చాలా సులువుగా చేసేయచ్చు. ఈ హార్లిక్స్ పొడి పాల రుచిని పెంచడమే కాకుండా అదనపు ప్రయోజనాలను అందిస్తాయి. అయితే బయట అమ్మే ఉత్పత్తుల కన్నా ఇంట్లోనే దీన్ని తయారు చేస్తే అన్ని రకాలుగా పిల్లలకు ఆరోగ్యమే. ఇందులో మనము ఆర్టిఫిషియల్ స్వీట్ నెర్ వాడకుండా తయారు చేయవచ్చు. మీరు ఇంట్లో పిల్లల కోసం రుచికరమైన ప్రోటీన్ పౌడర్ తయారు చేయడం మంచిది. దీన్ని తయారుచేయడం చాలా సులభం.ఇంట్లో ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన ప్రోటీన్ అధికంగా ఉండే పౌడర్ తయారు చేయడానికి కొన్ని ఉత్పత్తులు అవసరం. ఒక కప్పు గోధుమలు, యాభై గ్రాముల బాదం, యాభై గ్రాముల వేరుశెనగ పలుకులు, యాభై గ్రాముల పాల పొడి, ఒక టీస్పూన్ యాలకుల పొడి, ఒక టీస్పూన్ కోకో పౌడర్ తీసుకోవాలి. హార్లిక్స్ పొడిని ఇంట్లోనే తయారు చేయడం చాలా ముఖ్యం. ఇది రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్యాన్ని అందిస్తుంది. ముందుగా గోధుమలను శుభ్రంగా కడిగి ఒకటి రెండు రాత్రులు నానబెట్టాలి. గోధుమలు మెత్తగా అయ్యే వరకు నానబెట్టాలి. గోధుమల రెండు రోజుల పాటూ నానబెడితే నీటిని మధ్యమధ్యలో మారుస్తూ ఉండండి.ఆ తర్వాత గోధుమలు మెత్తగా అయ్యాక వాటిని మొలకెత్తించాలి. దీని కోసం గోధుమలను సన్నని వస్త్రంలో కట్టి ఉంచాలి. గోధుమలు ఒకటిన్నర రోజుల్లో మొలకెత్తడం ప్రారంభిస్తాయి. మొలకలు వచ్చాక, వాటిని బాగా ఆరనివ్వండి. మీరు వాటిని ఎండలో లేదా ఫ్యాన్ కింద ఆరబెట్టవచ్చు. గోధుమలలో తేమ లేకుండా చూసుకోవాలి. గోధుమలు బాగా ఎండిన తర్వాత స్టవ్ మీద కళాయి పెట్టి తక్కువ మంట మీద కాసేపు వేయించాలి. మంచి సువాసన వచ్చే వరకు వేయించాలి. ఇప్పుడు ఈ వేయించిన గోధుమలను మిక్సీలో వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. దీన్ని వీలైనంత మెత్తగా గ్రైండ్ చేస్తే పాలలో బాగా కరుగుతుంది. ఈ పొడిని బాగా జల్లించాలి. ఇప్పుడు స్టవ్ మీద కళాయి పెట్టి వేరుశెనగ పలుకులు, బాదం పప్పులను చిన్న మంట మీద వేయించాలి. వేరుశెనగలు వేయించిన తర్వాత పైన పొట్టును తీసేయాలి. ఇప్పుడు వాటిని బాగా గ్రైండ్ చేయాలి. ఇప్పుడు మిక్సీలో బాదం, పంచదార వేసి మెత్తగా పొడి చేసుకోవాలి. దాన్ని కూడా చల్లించి పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒకగిన్నెలో గోధుమపిండి, వేరుశెనగ పొడి, పాలపొడి మిశ్రమం వేసి కలుపుకోవాలి. దాన్ని ఒక కంటైనర్లో వేసి భద్రపరుచుకోవాలి. అంటే ఇంట్లో హెల్తీ హార్లిక్స్ పొడి తయారైపోయింది. ఇప్పుడు పాలల్లో ఈ పొడిని వేసి బాగా కలుపుకోవాలి. రుచి కోసం యాలకుల పొడిని కూడా వేసుకుని కలుపుకుంటే టేస్టీగా ఉంటుంది. పిల్లలకు చాక్లెట్ ఫ్లేవర్ ఎక్కువగా నచ్చితే కోకో పౌడర్ ను ఇందులో కలపవచ్చు. దీని వల్ల హోమ్ మేడ్ హార్లిక్స్ పొడి రుచి పెరుగుతుంది.

# బెండకాయను వీరు తినకూడదు..!



బెండకాయ ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే పోషకాలు బరువు తగ్గడంలో సహాయపడతాయి. అంతేకాకుండా జీవక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటీస్ ఉన్న వారు ఎటువంటి భయం లేకుండా దీనిని తినవచ్చు. ఎందుకంటే ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా పనిచేస్తుంది. ఇందులో ఎక్కువగా ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఇవి మాత్రమే కాదు బెండకాయను తినడం వల్ల మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే, ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ బెండకాయ కొందరి ఆరోగ్యానికి మంచిది కాదు. వారు పొరపాటున కూడా దీనిని తినకూడదు. ఇందులో లెక్టిన్ అనే ప్రొటీన్ ఉంటుంది. ఇది కొంతమందికి అలెర్జీని కలిగిస్తుందని నిపుణులు సూచిస్తున్నారు. జీర్ణ సమస్యలు: జీర్ణ సమస్యలు ఉన్న వారు ఈ బెండకాయను తినకపోవడమే మంచిది. మలబద్ధకం, చిరాకు, కడుపు ఉబ్బరంగా ఉన్నప్పుడు దీనిని తినకూడదు. ఒకవేళ తిన్నట్లైతే ఈ సమస్యలు మరింత ఎక్కువ అవుతాయి. అలెర్జీ: అలెర్జీ ఉన్నవారు బెండకాయను తప్పలు తినకూడదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఒకవేళ దీనిని తిన్నట్లైతే దురద, బొబ్బలు, దద్దుర్లు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, కడుపు నొప్పి వంటి సమస్యలు వస్తాయి. డయాబెటీస్: డయాబెటీస్ ఉన్న వారికి బెండకాయ మంచి ప్రయోజనాలను కలిగిస్తుంది. ఎందుకంటే ఇది రక్తంలోని చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. కానీ, డయాబెటీస్‌ను కంట్రోల్ చేయడానికి మందులు వాడుతున్న వారు మాత్రం దీనిని అస్సలు తినకూడదు. ఒకవేళ తినాలని అనుకుంటే వైద్యుడిని సంప్రదించండి. కిడ్నీ సమస్య: బెండకాయను కొంతమంది పచ్చిగా తినడానికి ఇష్టపడుతుంటారు. కానీ, కిడ్నీ సమస్యలు, జలుబు ఉన్నవారు బెండకాయ తినకపోవడమే మంచిది. ఎందుకంటే ఇందులో కాల్షియం ఆక్సలేట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలను పెంచుతుంది. బెండకాయలో విటమిన్-ఎ, విటమిన్-సి, ఫోలెట్, విటమిన్-కె, మెగ్నీషియం, విటమిన్-బి6 లు పుష్కలంగా ఉంటాయి. ఇది కంటిచూపును మెరుగుపరుస్తుంది. బెండకాయలో ఉండే ఫైబర్ కంటెంట్ కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. అంతేకాకుండా బరువు తగ్గడంలోనూ ఇది సహాయపడుతుంది. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, కణాలను దెబ్బతీసే ఫ్రీరాడికల్స్ నుంచి కాపాడుతాయి.

# పెరుగును ఈ ఆహారాలతో తింటున్నారా!



పెరుగు అంటే చాలా మందికి ఇష్టం. భోజనం చేసేటప్పుడు చివర్లో పెరుగు లేకుండా పూర్తి చేయలేరు కొందరు. వేసవికాలంలో అయితే.. మరీ ఎక్కువగా పెరుగును తింటుంటారు. పెరుగు అనేక విధాలుగా ఆరోగ్యానికి మేలు చేసే ఒక రుచికరమైన పోషకమైన ఆహారం. పెరుగు తినడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. అలాగే.. ప్రోబయోటిక్ పెరుగు తినడం వల్ల పేగు ఆరోగ్యంగా ఉంటుంది. పెరుగు పేగుల్లో మంచి బ్యాక్టీరియాను పెంచి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. అంతేకాకుండా.. మలబద్ధకం నయమవుతుంది. పెరుగు తింటే ఎముకల సాంద్రత పెరిగి ఎముకలు దృఢంగా తయారవుతాయి. పెరుగులో లాక్టిక్ యాసిడ్ అనేది ఉంటుంది.. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేసి.. ఆరోగ్యంగా చేస్తుంది. అంతేకాకుండా.. ముఖంపై ఉన్న మొటిమలు, ముడతలను తొలగించడంలో పెరుగు చాలా ప్రభావవంతంగా ఉంటుంది. పెరుగు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది.. శరీరం ఆరోగ్యంగా ఉంటుంది. అంతేకాకుండా.. బరువు అదుపులో ఉంటుంది. పెరుగులో తక్కువ కేలరీలు ఉంటాయి, ఇది చాలా సమయం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. పెరుగు తినడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో అద్భుత ప్రభావాన్ని కలిగి ఉంటుంది. పెరుగులో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి బీపీని సాధారణీకరిస్తాయి. పెరుగును రోజూ తినడం వల్ల అమృతం వంటి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. అయితే.. కొన్నిసార్లు తినేటప్పుడు పెరుగుతో పాటు ఇతర ఆహారాలను కలిపి తింటారు. అది ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. పెరుగును కొన్ని ఆహార పదార్థాలతో కలిపి తింటే ప్రమాదంగా మారే అవకాశం ఉంది.. ఇంతకీ ఆ ఆహార పదార్థాలేమిటో తెలుసుకుందాం.

చాలా తరచుగా ప్రజలు పెరుగు రైతాను తయారు చేస్తారు. అందులో ఉల్లిపాయలు, టమోటాలు కూడా వేస్తారు. కానీ ఉల్లిపాయను పెరుగుతో అస్సలు తినకూడదు. ఉల్లిపాయను పెరుగుతో కలిపి తింటే జీర్ణక్రియ దెబ్బతింటుంది. పెరుగు-ఉల్లిపాయల కలయిక అసిడిటీ, వాంతులు, ఎగ్జిమా, సోరియాసిస్ వంటి సమస్యలను కలిగిస్తుంది. పెరుగులో రుచి కోసం ఇతర ఆహారాలను తినాలనుకుంటే.. చక్కెర, బెల్లం, తేనె, ఎండుమిర్చి, గరం మసాలా కలిపి తినవచ్చు. పెరుగును మజ్జిగ చేసి తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిది.

# బిస్కెట్లను ఎక్కువగా తింటున్నారా?



బిస్కెట్లను పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అందరూ ఇష్టపడి తింటుంటారు. ఇటీవల కాలంలో చాలా మంది బిస్కెట్లను అధికంగా తింటున్నారు. ఇందులో రకరకాల బిస్కెట్లను స్నాక్ ఐటమ్‌గా ఎక్కువగా తింటుంటారు. అయితే, వీటిని ఎక్కువగా తినడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయి. ఎందుకంటే ఇందులో చక్కెర, ట్రాన్స్ ఫ్యాట్, ప్రాసెస్డ్ పదార్థాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఆరోగ్యపరమైన సమస్యలక కారణం అవుతాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి రుచితోపాటు కొంత కడుపు నిండడానికి ఉపయోగపడిన్పపటికీ.. కొన్ని సందర్భాల్లో దీర్ఘకాలిక సమస్యలకు కారణం అవుతాయి. కొన్ని రకాల బిస్కెట్లలో అధిక కొవ్వు ఉంటుంది. అంతేకాకుండా ఇందులో ఉండే చక్కెర, రక్తంలోని చక్కెర స్థాయిని పెంచుతుంది. కొన్ని రకాల బిస్కెట్లలో కొవ్వు అధికంగా ఉంటుంది. ఇది ఒక రకమైన ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్. ఇటువంటి వాటిని ఎక్కువగా తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ కంటెంట్ పెరుగుతుంది. ఇది గుండె సంబంధ వ్యాధులకు కారణం కావచ్చు. మరికొన్ని రకాల బిస్కెట్లలో పిండి, పంచదారతో పాటు ఇతర పదార్థాలు ఉంటాయి. వీటిని ఎక్కువగా తింటే చర్మంపై చిరాకు, అలర్జీ వంటివి వచ్చే అవకాశం ఉంది. వీటిలో పోషకాలు ఉన్నప్పటికీ వాటిని రెగ్యులర్‌గా తింటే, శరీరానికి అవసరమైన ఇతర పోషకాల కొరత ఏర్పడి, పోషకాహారంలో అసమతుల్యత ఏర్పడుతుంది.

# చలికాలంలో రోజూ క్యారెట్ జ్యూస్ తాగితే?



క్యారెట్‌లో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. దీన్ని జ్యూస్ చేసి తాగడం వల్ల బాడీలో ఇమ్యునిటీ పవర్ పెరుగుతుంది. దీనివల్ల సగం అనారోగ్య సమస్యలు దరిచేరవు. అనేక ఇన్ఫెక్షన్లు రాకుండా విటమిన్ సి కాపాడుతుంది. ముఖ్యంగా ఉదయం సమయంలో రోజూ ఒక గ్లాసు క్యారెట్ జ్యూస్ తాగడం వల్ల అలసట లేకుండా యాక్టివ్‌గా ఉంటారు.శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్, వ్యర్థాలను తొలగించడంలో కూడా క్యారెజ్ జ్యూస్ బాగా ఉపయోగపడుతుంది. క్యారెట్‌లోని ఫైబర్ జీర్ణ సమస్యలను కూడా తగ్గిస్తుంది. ఇందులో బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుంది. అలాగే ఎలాంటి కంటి సమస్యలు రాకుండా కూడా చేస్తుంది. క్యారెట్‌లో బీటా - కెరోటిన్ పుష్కలంగా ఉంటుంది. వీటిని మన మానవ శరీరం విటమిన్- ఎ కిందకు మార్చుకుంటుంది. ఇది శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇది ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. క్యారెట్‌లో ఉండే విటమిన్ సి ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. ఇన్ఫెక్షన్ల నుంచి శరీరాన్ని రక్షిస్తుంది. శీతాకాలంలో ఎక్కువగా వేధించే.. జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సమస్యల నుంచి రక్షిస్తుంది. ఈ సీజన్‌లో రోజూ క్యారెట్ జ్యూస్ తాగితే.. ఆరోగ్యంగా ఉంటారు.క్యారెట్‌లో ఉండే పోషకాలు చర్మ సౌందర్యాన్ని పెంచడంలో బాగా ఉపయోగపడతాయి. రోజూ ఈ జ్యూస్ తాగడం వల్ల చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. క్యారెట్‌లోని విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇవి చర్మం నేచురల్‌గా కాంతివంతంగా ఉండేలా చేస్తాయి.



# వ్యాపారం



## గోల్డ్ లవర్స్‌కి గోల్డెన్ న్యూస్..
## ఒక్క రోజులోనే భారీగా తగ్గిన ధర



డోనాల్డ్ ట్రంప్ ఎఫెక్ట్ బంగారంపై గట్టిగానే పడింది. అమెరికా ఎన్నికల్లో ట్రంప్ భారీ విజయంతో గెలిచిన నాటి నుంచి బంగారం ఏకంగా రూ. 4,140 మేరకు తగ్గింది. గత రెండు రోజుల్లోనే గోల్డ్ రేట్ రూ. 2 వేల వరకు తగ్గడం గమనార్హం. ఈ ధరల తగ్గుముఖం మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉందని బిజినెస్ విశ్లేషకులు చెబుతున్నారు. ఒకానొక దిశలో బంగారం ధర రూ. 60 వేలు చేరినా ఆశ్చర్యపోనక్కర్లేదని చెబుతున్నారు. ఇక మంగళవారంతో పోలిస్తే ఇవాళ నమోదైన గోల్డ్ రేట్స్‌లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. గ్లోబల్ మార్కెట్ నుంచి నెగిటివ్ సంకేతాలు, అంతర్జాతీయంగా బంగారం నిల్వలు, ద్రవ్యోల్బణం వంటి అంశాలు గోల్డ్ ధరలను ప్రభావితం చేస్తున్నాయి. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో గోల్డ్ రేట్స్ ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా.. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ70,990 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.77,430 దగ్గర కొనసాగుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,280 దగ్గర కొనసాగుతోంది. ఇక కోల్‌కతాలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,280 దగ్గర కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,280 దగ్గర కొనసాగుతోంది. చెన్నైలో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,280 దగ్గర కొనసాగుతోంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల తులం బంగారం ధర రూ. 70,840 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 77,280 దగ్గర కొనసాగుతోంది. విజయవాడ, విశాఖపట్నంలోనూ ఇదే ధర కొనసాగుతోంది. వెండి ధరలు కూడా గత రెండు రోజులుగా భారీగా తగ్గుతున్నాయి.

## ఆన్‌లైన్ షాపింగ్ చేసేటప్పుడు
## ఈ విషయాలను గుర్తుంచుకోండి




ఆన్‌లైన్ షాపింగ్ క్రేజ్ చాలా పెరిగింది. భారతదేశంలో అధిక సంఖ్యలో ప్రజలు షాపింగ్ కోసం ఆన్‌లైన్ వెబ్‌సైట్‌లను ఆశ్రయిస్తున్నారు. కానీ పెరుగుతున్న ప్రజాదరణతో స్కామర్ల ద్వారా మోసం చేసే మార్గాలు కూడా పెరిగాయి. ఇప్పుడు రకరకాల పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్నారు. ప్రభుత్వం హెచ్చరిక జారీ! పండగల సందర్భంగా ఆన్‌లైన్ షాపింగ్ సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇది చూసి ప్రభుత్వం అనేక హెచ్చరికలు కూడా చేసింది. ప్రభుత్వం కూడా మోసాల బారిన పడకుండా అనేక చర్యలు చేపడుతోంది. ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ హ్యాండిల్ ట్వీట్ చేసింది. ఆన్‌లైన్ షాపింగ్ ద్వారా మోసాన్ని ఎలా నివారించవచ్చో వివరించింది. చాలా సార్లు స్కామర్లు పేరు స్పెల్లింగ్‌ని మార్చడం ద్వారా ప్రజలను మోసం చేస్తారు. ఆ స్పెల్లింగ్‌లను సరిగ్గా చెక్ చేసుకోండి. యూఆర్ఎల్‌లో ఒక అక్షరం మార్చి మోసాలకు పాల్పడుతుంటారు. చెల్లింపు కోసం సురక్షితమైన గేట్‌వేని ఎంచుకోండి – చెల్లింపు చేయడానికి ఎల్లప్పుడూ సురక్షిత గేట్‌వే అంటే సురక్షిత మార్గాలను ఉపయోగించండి. చాలా సార్లు స్కామర్‌లు డిస్కౌంట్‌లు, మరియు ఆఫర్‌ల పేరుతో ఇతర చెల్లింపు ఎంపికలతో ప్రజలను ఆకర్షిస్తారు. దీన్ని నివారించండి, ఎల్లప్పుడూ ప్రామాణికమైన క్రెడిట్, డెబిట్ కార్డ్ ద్వారా సురక్షిత చెల్లింపు గేట్‌వేని ఉపయోగించండి. కస్టమర్ కేర్ నంబర్‌ను చెక్ చేయండి- షాపింగ్ చేయడానికి ముందు, విక్రేత గురించిన సమాచారం వ్రాయబడిందో లేదో తనిఖీ చేయండి. చాలా సార్లు మోసగాళ్లు తప్పుడు సమాచారం పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారు. అందువల్ల ఎల్లప్పుడూ విక్రేత సమాచారాన్ని ధృవీకరించండి.

## జనరిక్ షాపులతో లాభాల పంట..




ఎక్కడైనా లాభదాయకంగా జరిగే వ్యాపారాలు కొన్ని ఉంటాయి. వాటిలో మెడికల్ షాపు ఒకటి. అందులోనూ జనరిక్ మెడికల్ షాపులకు ప్రజల ఆదరణ చాలా బాగుంటుంది. సాధరణ దుకాణాలతో పోల్చితే ఇక్కడ మెడిసిన్ ధరలు చాలా తక్కువగా ఉంటాయి.అందుకే ప్రజలు జనరిక్ మెడికల్ షాపులను వెతు?క్కుంటూ వస్తారు. ఈ నేపథ్యంలో జనరిక్ మెడిసిన్ వ్యాపారం చేయాలనుకునే వారికి దవా ఇండియా మంచి అవకాశం కల్పిస్తోంది. దవా ఇండియా జనరిక్ ఫార్మసీ కంపెనీని దేశంలో 2017లో ప్రారంభించారు. జనరిక్ ఔషధాలు, ఆరోగ్య సంబంధ వాటిని ఈ కంపెనీ ఉత్పత్తి చేస్తుంది.ఈ కంపెనీ ఉత్పత్తులకు మార్కెట్ లో మంచి ఆదరణ ఉంది. దవా ఇండియా తన స్టోర్లను దేశ వ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోంది. దానిలో భాగంగా ఫ్రాంచైజీలను అత్యంత తక్కువ ధరలకే కేటాయిస్తోంది. జనరిక్ వ్యాపారంపై ఆసక్తి ఉన్నవారికి ఇది మంచి అవకాశం. ఈ కంపెనీకి ఇప్పటికే దేశంలో 1261 కంటే ఎక్కువ స్టోర్లు ఉన్నాయి. జనరిక్ ఔషధాలు, ఆరోగ్యం, ఓటీసీ, సౌందర్య సాధనాలు, న్యూట్రాస్యూటికల్స్, ప్రొటీన్ సప్లిమెంట్స్, ఆయుర్వేద ఉత్పత్తుల విభాగంలో దవా ఇండియా సేవలు అందిస్తోంది. ముఖ్యంగా జనరిక్ మెడిసిన్‌ను అత్యంత తక్కువ ధరకు అందించడం దీని ప్రధాన లక్ష్యం. మిగిలిన వాటితో పోల్చితే దవా ఇండియా ఫ్రాంచైజీలలో జనరిక్ మందుల ధరలు చాలా తక్కువగా ఉంటాయి. ధర తక్కువగా ఉంటే ప్రజల ఆదరణ బాగుంటుంది. దవా ఇండియా ఫ్రాంచైజీ తీసుకుంటే అనేక లాభాలు కలుగుతాయి. ఈ కంపెనీ నుంచి దాదాపు 3 వేలకు పైగా ఉత్పత్తులు విడుదలవుతున్నాయి. తద్వారా కస్టమర్ల ఆదరణ పెరిగి అమ్మకాలు, లాభాలు బాగుంటాయి. ఫ్రాంచైజీ తీసుకున్న వారికి కంపెనీ అధిక లాభాల మార్జిన్ అందిస్తోంది. దాదాపు 25 శాతం తగ్గింపుతో పాటు కొన్నిసార్లు 10 శాతం అదనపు లాభం కూడా ఇస్తోంది.

## ట్రంప్ విజయంతో బిట్ కాయిన్ పరుగులు..
## ఆల్ టైమ్ రికార్డు స్థాయికి ధర



బిట్ కాయిన్ అంటే 2009లో ప్రారంభమైన క్రిప్టో కరెన్సీ. దీన్ని ఎవరు కనిపెట్టారో తెలియదు. ఈ కరెన్సీ ద్వారా మధ్యవర్తులు లేకుండా లావాదేవీలు జరుగుతాయి. బిట్ కాయిన్ ధర 2017లో వేలల్లోకి దూసుకువెల్లింది. మొబైల్ యాప్ లు, కంప్యూటర్లను ఉపయోగించి ఒకరికొకరు బిట్ కాయిన్లను పంపుకోవచ్చు. ప్రస్తుతం నగదును పంపుతున్న విధానంలోనే ఇది కూడా ఉంటుంది. బిట్ కాయిన్లు ఏ దేశానికి సంబంధించినవి కావు. వాటిపై ఎటువంటి నియంత్రణ ఉండదు. అంతర్జాతీయ చెల్లింపులు సులభంగా, చౌకగా జరుగుతాయి. వర్చువల్ కరెన్సీ అయిన దీనిపై ఎటువంటి ట్యాక్స్ ఉండదు. ఇవి 21 మిలియన్లు మాత్రమే ఉండాలని పరిమితి ఉంది. 2016 నాటికి 16.4 మిలియన్లు ఉనికిలో ఉన్నట్టు సమాచారం. కొందరు బిట్ కాయిన్లను కొనుగోలు చేయడాన్ని పెట్టుబడిగా కూడా భావిస్తారు. దీన్ని క్రిప్టో కరెన్సీ అని కూడా అంటారు. ట్రంప్ విజయంతో బిట్ కాయిన్, ఇతర డిజిటల్ కరెన్సీ లు ముందుకు దూసుకుపోతాయని క్రిప్టో పరిశ్రమ నిపుణులు భావిస్తున్నారు. ఈ ఏడాది ఆగస్టులో జరిగిన ఒక కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ క్రిప్టో కరెన్సీ భవిష్యత్తును నిర్దేశిస్తుందని వ్యాఖ్యానించారు. ఆయన మద్దతుదారులలో ఒకరైన ప్రపంచ కుబేరుడు ఎలోన్ మాస్క్ కూడా క్రిప్టో కరెన్సీకి మద్దతు తెలుపుతున్నారు. డోనాల్డ్ ట్రంప్ మొదట్లో బిట్ కాయిన్ పై అనేక సందేహాలు వ్యక్తం చేశారు. ఆ తర్వాత తన ఆలోచనను మార్చుకుని దానికి మద్దతు తెలిపారు. ట్రంప్, అతడి పిల్లలు సెప్టెంబర్ లో వరల్డ్ లిబర్టీ ఫైనాన్సియల్ అనే కొత్త క్రిప్టో వ్యాపారాన్ని ప్రారంభించారు. దానిపై ట్రంప్ మాట్లాడుతూ క్రిప్టో పరిశ్రమ ప్రస్తుతం చిన్నగానే ఉన్నా భవిష్యత్తులో విస్తరిస్తుందని వ్యాఖ్యానించారు. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైన తర్వాత బిట్ కాయిన్ విపరీతంగా లాభపడింది. దాదాపు 30 శాతం దాని ధర పెరిగింది. యూఎస్ ఎన్నికల ఫలితాల నుంచి వారం రోజులో బిట్ కాయిన్ ట్రేడింగ్ వ్యాల్యూమ్ 350 శాతం పెరగడం విశేషం.

## ఫోన్‌లోని యాప్‌లతో ఇంత ప్రమాదమా..?



అనేక ప్రయోజనాలు ఉన్న స్మార్ట్ ఫోన్ తో ప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయి. ముఖ్యంగా మన వ్యక్తిగత సమాచారం తస్కరణకు గురయ్యే అవకాశం ఉంది. మీరు ఎంత జాగ్రత్తగా ఉన్నా ఈ సమస్య తప్పదు. అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం. స్మార్ట్ ఫోన్‌ను మనం మెలకువగా ఉన్నంత సేపూ వినియోగిస్తు?స్తాం. ఏ అర్ధరాత్రి సమయానికి నిద్ర పోతాం. ఆ సమయంలో ఫోన్‌కు రెస్ట్ ఇచ్చామని భావిస్తాం. అయితే మీ ఫోన్ అస్సలు నిద్రపోకుండా ఉంటే అవకాశం ఉంది. మీకు తెలియకుండా రహస్యంగా పనిచేస్తూ ఉండవచ్చు. మీ అనుమతి లేకుండా సమాచారం, వ్యక్తిగత వివరాలను వేరొకరి పంపే పని చేస్తూ ఉండవచ్చు. సాధారణంగా స్మార్ట్ ఫోన్ లో అనేక యాప్‌లు ఉంటాయి. వాటిని ఉపయోగించి వివిధ పనులు చేసుకుంటూ ఉంటాం. ఆర్థిక లావాదేవీలు, టిక్కెట్ల బుక్కింగ్, వినోదం, సంగీతం.. ఇలా అనేక రకాల యాప్ లను వినియోగిస్తాం. అయితే చాలా యాప్ లు ఫోన్ బ్యాక్ గ్రౌండ్ లో రన్ అవుతూనే ఉంటాయి. మీరు పడుకున్నా సరే అవి పనిచేస్తూనే ఉంటాయి. మీ సమాచారాన్ని ఎప్పటికప్పుడు స్టోర్ చేస్తాయి. మీ లొకేషన్ ట్రాకింగ్, మెసేజ్‌ల రీడింగ్, కాల్ లాగ్ యాక్సెస్ చేస్తూ ఉంటాయి. ఫోన్‌లో వివిధ యాప్ లను ఇన్ స్టాల్ చేసేటప్పుడు కొన్ని అనుమతులు అడుగుతారు. వాటిని మనం గుడ్డిగా ఓకే చేస్తాం. వాటిలో కెమెరా ఉపయోగించడానికి, మైక్రో ఫోన్ ఉపయోగించడానికి, కాంటాక్ట్స్ యాక్సెస్ చేయడానికి అనుమతులు కోరతారు. ఆ యాప్ ను తొందరగా ఇన్ స్టాల్ చేయాలనే కంగారులో అన్నింటికీ ఓకే చెప్పుకుంటూ వెళ్లిపోతాం. అదే అందరూ చేసే ముఖ్యమైన తప్పు. ఇలా అనుమతులు ఇవ్వడం వల్లనే మన డేటా అంతా తస్కరణకు గురవుతుంది. కొన్ని యాప్ లు మన అనుమతులను దుర్వినియోగం చేస్తాయి. ఈ సమస్య నుంచి బయటపడటానికి అప్రమత్తంగా వ్యవహరించాలి. ఏదైనా యాప్‌కు అనుమతి ఇచ్చేముందు జాగ్రత్తగా చదవాలి. మీరు ఉపయోగించని యాప్‌లను అన్ ఇన్‌స్టాల్ చేయాలి.

## స్టాక్ మార్కెట్ నుంచి రాబడి వరద..



ప్రస్తుతం వాటితో పాటు స్టాక్ మార్కెట్ పైనా శ్రద్ధ చూపుతున్నారు. అయితే ఇటీవల విడుదలైన ఒక నివేదిక ప్రకారం భారతీయ కుటుంబాలు గత పదేళ్లలో స్టాక్ మార్కెట్ ద్వారా ఒక ట్రిలియన్ డాలర్లు సంపాదించాయి.ఒక ట్రిలియన్ అంటే మన డబ్బులో లక్ష కోట్ల రూపాయలకు సమానం. దేశంలో స్టాక్ మార్కెట్ కు పెరుగుతున్న ఆదరణకు ఈ లెక్కలు ప్రమాణికంగా నిలుస్తున్నాయి. గతంలో పోల్చితే ఇప్పుడు స్టాక్ మార్కెట్ కు ఆదరణ పెరిగినందున పెట్టుబడులు, రాబడి కూడా పెరిగే అవకాశం ఉంది. గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకింగ్ సంస్థ అయిన మోర్గాన్ స్టాన్లీ ఈ నివేదికను వెల్లడించింది. దీని ప్రకారం.. భారతీయులు స్టాక్ మార్కెట్ నుంచి లాభాలు ఆర్జిస్తున్నారు. అయితే ఈక్విటీలలో మాత్రం ఇప్పటికీ తక్కువగానే పెట్టుబడి పెడుతున్నారు. ఇది వారి ఆదాయంలో మూడు శాతం మాత్రమే ఉంది. రాబోయే ఏడాదిలో ఈ సంఖ్య రెండింతలకు చేరుకుంటుంది. దేశంలో గత పదేళ్లలో జాబితా చేయబడిన అన్ని కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ మార్చి 2014 నాటికి 1.2 ట్రిలియన్ డాలర్ల నుంచి 5.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది ప్రపంచంలో ఐదో అతి పెద్ద మార్కెట్ గా మారింది. గ్లోబల్ కాపిటలైజేషన్ లో దేశం వాటా 2013లో కేవలం 1.6 శాతం మాత్రమే ఉండేది. ఇప్పుడు 2024 నాటికి 4.3 శాతానికి చేరుకుంది. గత దశాబ్దంగా బంగారం 22 శాతం పెరిగిన ఎక్కువ సంపదను తీసుకువచ్చింది. బంగారం, ఈక్విటీలలో పెట్టుబడులు ప్రస్తుతం ఆశాజనకంగానే ఉన్నాయి. పెట్టుబడి దారులకు రాబడిని అందిస్తున్నాయి. దీర్ఘకాలంలో సంపదను పోగుచేసే ముఖ్య సాధనాలుగా మారాయి. అయితే ఈ పెట్టుబడులు ప్రజల ఆదాయంలో మూడు శాతంగా మాత్రమే నమోదవుతున్నాయి. కాలక్రమీణా ఇవి బాగా పెరుగుతాయని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. మోర్గాన్ స్టాన్లీ అనే ఇన్వెస్ట్ మెంట్ బ్యాంకు ఈ నివేదకను వెల్లడించింది.

# సినిమా





## సందీప్ కిషన్‌కు రానా పెద్ద దిక్కట



దగ్గుబాటి రానా అంటే కేవలం నటుడు కాదు. తన తాత, తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్న నిర్మాత కూడా. ఐతే అతను పెద్ద పెద్ద బడ్జెట్ సినిమాలేమీ చేయడు.తనే ప్రొడక్షన్ అంతా చూసుకోడు. చిన్న సినిమాలకు తెర వెనుక ఉండి నడిపిస్తాడు. 35 లాంటి మంచి కథలకు సపోర్ట్ చేసి రీచ్ పెంచుతూ ఉంటాడు. గతంలో కేరాఫ్ కంచరపాలెం సహా పలు సినిమాలకు ఇలాంటి సహకారమే అందించాడు. ఎవరైనా మంచి కథతో వచ్చినా, మంచి సినిమా చేసినా రానా మద్దతు ఉంటుందనే అభిప్రాయం ఇండస్ట్రీలో ఉంది. అలాగే చిన్న సినిమాల ప్రమోషన్లకు కూడా రానా వచ్చి సాయం అందిస్తుంటాడు. ఈ నేపథ్యంలోనే అతడి మీద ప్రశంసల జల్లు కురిపించాడు యువ కథానాయకుడు సందీప్ కిషన్. ఇండస్ట్రీలో చాలామంది కొత్త వాళ్లకు రానా పెద్ద దిక్కు అని సందీప్ వ్యాఖ్యానించడం విశేషం. మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరోగా నటించిన దేవకీ నందన వాసుదేవ చిత్రం ప్రమోషనల్ ఈవెంట్‌కు రానాతో పాటు సందప్ అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా సందీప్ తన ప్రసంగం చివర్లో రానా మీద ప్రశంసల జల్లు కురిపించాడుచాలా రోజుల నుంచి వేదిక మీద మాట్లాడే అవకాశం వస్తే ఈ మాట చెబుదామని ఎదురు చూస్తున్నా. నిజంగానే చెబుతున్నా. చాలామందికి పెద్ద దిక్కు రానానే. వేరే వాళ్లకే కాదు.. నాకు కూడా అతనే పెద్ద దిక్కు. ఈ మధ్య కొందరుయంగ్ హీరోలు తమకు సరైన సపోర్ట్ సిస్టమ్ లేదని బాధ పడడం చూశా. అలాంటి వాళ్లందరికీ రానా నంబర్ ఇస్తా. ఒక్క ఫోన్ చేయండి చాలు. అతను వచ్చేస్తాడు. అంతే కాక మాలాంటి వాళ్లందరినీ కూడా ప్రమోషన్ కోసం తీసుకొస్తాడు అంటూ సందీప్ కిషన్ నవ్వేశాడు.

## దేవర ఎందుకు టార్గెట్ అవుతున్నాడు

బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ రన్ సాధించి నలభై రోజుల తర్వాత ఓటిటిలో వచ్చిన దేవర మీద సోషల్ మీడియాలో వస్తున్న స్పందన చూస్తే ఆశ్చర్యం కలగకమానదు. అధిక శాతం నెగటివ్ గా ఉండటమే కాక కొందరు ఏకంగా ట్రోలింగ్ కు పాల్పడుతున్నారు. థియేటర్లలో అంత భారీ రెస్పాన్స్ తెచ్చుకుని అయిదు వందల కోట్లకు పైగా వసూలు చేసిన ఒక సూపర్ హిట్ మూవీకి డిజిటల్ లో ఇలా జరగడం అనూహ్యం. ముఖ్యంగా సెకండాఫ్ గురించి కంప్లయింట్స్ తో పాటు దర్శకుడు కొరటాల శివ వదిలేసిన కొన్ని లాజిక్స్ గురించి అదే పనిగా వీడియోలు, స్క్రీన్ షాట్లు తీసి మరీ సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటున్నారు. ఉదాహరణకు చెల్లి పెళ్లికి దేవరని పిలవడం కోసం శ్రీకాంత్ వచ్చినప్పుడు ఆ అమ్మాయి నాకు కూడా చెల్లి లాంటిది నేనే అత్తారింటికి పంపిస్తానని తారక్ అంటాడు. ఆ లెక్కన దేవర కొడుకు వరకు శ్రీకాంత్ కూతురు జాన్వీ కపూర్ ఏమవుతుందో చిన్నపిల్లాడు అడిగినా చెబుతాడు.

## వెంకీ నాకు చెప్పాడు కానీ..



మొత్తానికి లక్కీ భాస్కర్ సినిమాతో దర్శకుడు వెంకీ అట్లూరి తన బ్రాండ్ ఇమేజ్ ను మార్చేసుకున్నాడు. మొదట్లో వరుసగా తొలిప్రేమ – మిస్టర్ మజ్ను – రంగ్ దే అంటూ ప్రేమ కథలు టచ్ చేసిన వెంకీ ఒకే రకమైన కథలు చేస్తాడనే మార్క్ ఉండేది.కానీ సార్ సినిమాతో ట్రాక్ మార్చి లక్కీ భాస్కర్ తో పర్ఫెక్ట్ కంటెంట్ ఉన్న డైరెక్టర్ అని ప్రూవ్ చేసుకున్నాడు. అయితే ఈ సినిమా కథలు మొదట మన హీరోలతో ఎందుకు చేయలేదు అనే చర్చ గట్టిగానే నడిచింది. ధనుష్ – దుల్కర్ సల్మాన్ తరహా ఇమేజ్ తో ఉండే హీరోలు టాలీవుడ్ లో కూడా ఉన్నారు. వరుణ్ తేజ్, నాని, నాగచైతన్య లాంటి హీరోలు ఆ కథలకు సూటవుతారు కదా అనే సందేహం రాకుండా ఉండదు. నిజానికి ఈ రెండు కథలు వరుణ్ తేజ్ ముందు చర్చల్లోకి వచ్చినవే. ఎందుకంటే తొలిప్రేమ కలయికతో డైరెక్టర్ హీరోకు మంచి ఫ్రెండ్షిప్ ఏర్పడింది. దీంతో ఏ కథ సిద్ధం చేసుకున్నా కూడా వెంకీ నాకు చెబుతాడు అని ఇటీవల మట్కా ప్రమోషన్ లో వరుణ్ చెప్పాడు. ఇక లక్కీ భాస్కర్ కథ కూడా నాకు చెప్పినప్పుడు బాగా అనిపించింది, కానీ సార్ కథ చేయాలని ఉండేది. అయితే అప్పటికే వెంకీ ధనుష్ తో చేయాలని ఫిక్స్ అయ్యాడు.

## రాబిన్ హుడ్ అంటే చిరంజీవి కొండవీటి దొంగే



నితిన్ హీరోగా వెంకీ కుడుముల దర్శకత్వంలో రూపొందుతున్న రాబిన్ హుడ్ డిసెంబర్ విడుదలకు రెడీ అవుతోంది. తొలుత 20 డేట్ ప్రకటించారు కానీ ఇప్పుడది 25కి మారొచ్చని ఫిలిం నగర్ టాక్. ఓవర్సీస్ లో ముఫాసా లాంటి హాలీవుడ్ మూవీ నుంచి వస్తున్న ఇబ్బందుల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నారని అంటున్నారు కానీ గురువారం రిలీజ్ కాబోయే టీజర్ ద్వారా స్పష్టత వస్తుంది. భీష్మ బ్లాక్ బస్టర్ తర్వాత రిపీట్ అవుతున్న కలయికగా రాబిన్ హుడ్ మీద పెద్ద అంచనాలున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏంటంటే దీనికి ఒకప్పటి చిరంజీవి సూపర్ హిట్ కొండవీటి దొంగకు పోలికలు ఉన్నాయట. ఎలా అంటే రాబిన్ హుడ్ కథాంశం హీరో దొంగతనాలు చేయడం మీద నడుస్తుంది. ఉన్నవాడిని దోచిపెట్టి లేనివాడికి పంచిపెట్టమనేది హీరో సిద్ధాంతం. కాకపోతే ఆ చోరీలు సరికొత్తగా, వినూత్నంగా గతంలో చూడని రీతిలో ఉంటాయి. కొండవీటి దొంగలో చిరంజీవి ముఖానికి నల్లని ముసుగు వేసుకుని విలన్లను దోచుకుంటూ ఉంటాడు. ఇప్పుడీ నితిన్ పోషిస్తున్న రాబిన్ హుడ్ ఫేసుకు అదే తరహాలో మాస్క్ ఉంటుంది. బ్యాక్ డ్రాప్ కొంచెం సీరియస్ గా అనిపిస్తున్నా ఫుల్ ఎంటర్ టైనర్ గా వెంకీ కుడుముల దీన్ని రూపొందిస్తున్నారట. హ్యాపెనింగ్ హీరోయిన్ శ్రీలీల నితిన్ కి జోడి కట్టడం మరో అట్రాక్షన్. సో నితిన్ అభిమానులు బోలెడు ఆశించేలా వెంకీ

## సమంత సిటాడెల్ హిట్టా



వరుణ్ ధావన్, సమంతా జంటగా నటించిన సిటాడెల్ హనీ బన్నీ వెబ్ సిరీస్ ఇటీవలే అమెజాన్ ప్రైమ్ లో విడుదలైన సంగతి తెలిసిందే. ఆరు ఎపిసోడ్లతో ఒక్కోటి సగటున యాభై నిముషాలు ఉన్న ఈ యాక్షన్ థ్రిల్లర్ మీద ఫ్యాన్స్ భారీ అంచనాలు పెట్టుకున్నారు. రివ్యూస్ కూడా డీసెంట్ గానే వచ్చాయి కానీ ప్రైమ్ ఆశించింది వేరు. తమ సంస్థకు గొప్ప బ్లాక్ బస్టర్స్ గా నిలిచిన ది ఫ్యామిలీ మ్యాన్, మీర్జాపూర్, బ్రీత్ స్థాయిని మించిపోయేలా హిట్టు కొడుతుందని భావించారు. కానీ సిటాడెల్ అంత చెప్పుకునే స్థాయిలో ట్రెండింగ్ కాకపోవడం అభిమానులను నిరాశపరుస్తోంది.ఇలా జరగడానికి కారణం లేకపోలేదు. దర్శక ద్వయం రాజ్ అండ్ డికెలు తీసుకున్న కథను డ్యూయల్ లేయర్ ఫార్మాట్ లో ప్రతి ఎపిసోడ్ ని వర్తమానం, ఫ్లాష్ బ్యాక్ అంటూ రెండు భాగాలుగా విభజించి చెప్పడం కామన్ ఆడియన్స్ కి అంతగా కనెక్ట్ కాలేదు. స్ట్రెయిట్ నెరేషన్ లో ముందు సామ్, వరుణ్ ల పరిచయం, ప్రేమతో మొదలుపెట్టి తర్వాత విడిపోయే కారణాలు చూపించి శత్రువులు వెంటపడే వైనాన్ని ఇంకొంచెం మోతాదు మించి డిజైన్ చేసి ఉంటే బాగుండేది. కానీ సిటాడెల్ లో ఆ డెప్త్ లేదు. సీన్లు ఫైట్లు వస్తూ వెళ్తుంటాయి తప్పించి మళ్ళీ ఇంకోసారి చూద్దామనిపించే స్థాయిలో లేవు. పర్వాలేదనిపించుకుంటే వెబ్ సిరీస్ పనవ్వదు. చాలా బాగుందనే టాక్ వస్తేనే జనం అదే పనిగా గంటల తరబడి వాటి మీద సమయాన్ని ఖర్చు పెడతారు. ప్రైమ్ మాత్రం ప్రమోషన్ కోసమే కోట్ల రూపాయలు ఖర్చు పెట్టింది. రెమ్యునరేషన్లు, బడ్జెట్ లు విపరీతంగా తడిసి

## ఫ్లాపుల దర్శకుడి మీద ధనుష్ నమ్మకం



స్వీయ దర్శకత్వంలో ఇటీవలే రాయన్ తో చెప్పుకోదగ్గ హిట్టు ఖాతాలో వేసుకున్నాడు ధనుష్. తమిళ వెర్షన్ బాగానే ఆడింది మిగిలిన భాషల్లో ఆ స్థాయి స్పందన తెచ్చుకోకపోయినా ఒక టెక్నీషియన్ గా మంచి ప్రశంసలే దక్కాయి. వచ్చే ఏడాది నిత్య మీనన్ తో కలిసి ఇడ్లీ కడాయ్ తో పలకరించబోతున్నాడు. ఇదిలా ఉండగా ధనుష్ బాలీవుడ్ దర్శకుడు ఆనంద్ ఎల్ రాయ్ కు మరో అవకాశం ఇచ్చాడు. ట్విస్ట్ ఏంటంటే ఈయన వరస ఫ్లాపుల్లో ఉన్నాడు. అక్షయ్ కుమార్ తో చేసిన గత చిత్రం రక్షా బంధన్ దారుణంగా బోల్తా కొట్టింది. అంతకు ముందు అత్ రంగీరే సైతం ఓటిటిలో యావరేజ్ ఫలితాన్ని దక్కించుకుంది. ధనుష్ ఆనంద్ రాయ్ ని ఇంతగా నమ్మడానికి కారణం లేకపోలేదు. బాలీవుడ్ డెబ్యూ రంఝానా తీసి మంచి హిట్టుతో పాటు గుర్తుండిపోయే తెరంగేట్రం చేయించాడు కాబట్టి ఆ కృతజ్ఞతతోనే అత్ రంగీరేలో అక్షయ్ తో కలిసి నటించాడు. అయినా ఋణం తీరలేదని భావించాడు కాబోలు మళ్ళీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. షారుఖ్ ఖాన్ ఇచ్చిన జీరో లాంటి బ్రహ్మాండమైన అవకాశాన్ని ఆనంద్ చేతులారా వృథా చేసుకున్నారు. కెజిఎఫ్ 1తో తలపడి దారుణమైన ఫలితం చూసిందా మూవీ. తను వెడ్స్ మను లాంటి క్లాసిక్ ఇచ్చిన డైరెక్టర్ ఆ స్థాయి కంటెంట్ మళ్ళీ ఇవ్వకపోయినా నిర్మాతగా హిట్లు కొడుతున్నారు. ఇప్పుడీ ధనుష్ సినిమాలో కృతి సనన్ హీరోయిన్ గా ఎంపికైనట్టు సమాచారం. తేరి ఇష్క్ మే టైటిల్ తో రూపొందబోయే ఈ రామ్ కామ్ కు ఏఆర్ రెహమాన్ సంగీతం సమకూర్చనుండటం విశేషం.

## అమరన్ ఆదరణకు కారణాలు



మాములుగా ఒక మీడియం రేంజ్ హీరో సినిమా ఒక వారం రోజులు స్ట్రాంగ్‌గా నిలబడితే బ్లాక్ బస్టర్ గా నిర్ణయించే రోజులివి. అలాంటిది మూడో వారంలో అడుగు పెడుతున్న టైంకే 250 కోట్లు అందుకుంటే దాన్నేమంటారు. శివ కార్తికేయన్ ఈ ఫీట్ సాధించిన పదకొండో ఇండియన్ స్టార్ గా నిలవడం చిన్న విషయం కాదు. అయితే అమరన్ ఇంత ప్రేమను అందుకోవడానికి 5 ప్రధాన కారణాలు ఏంటో చూద్దాం. మొదటిది సాయిపల్లవి. మేజర్ ముకుంద్ వరదరాజన్ భార్యగా తనిచ్చిన పెర్ఫార్మన్స్ ప్రేక్షకులను కట్టిపడేసింది. ముఖ్యంగా క్లైమాక్స్, ఫ్యామిలీ సన్నివేశాల్లో తనకు వేరెవరు సాటిరారని నిరూపించింది.రెండోది మణిరత్నం, గౌతమ్ మీనన్ తరహాలో దర్శకుడు రాజ్ కుమార్ పెరియస్వామి చూపించిన టేకింగ్. ఎక్కడా కమర్షియల్ వాసన లేకుండా, అలాని విసుగు తెప్పించకుండా నిజాయితీగా స్క్రీన్ ప్లే రాసుకున్న తీరు ఎన్ని అవార్డులు తీసుకొస్తుందో ఇప్పుడే ఊహించడం కష్టం. మూడోది జివి ప్రకాష్ కుమార్ సంగీతం. ఇటీవలి కాలం తన స్థాయి అవుట్ పుట్ ఇవ్వలేక కొంత నిరాశ పరుస్తున్న ఇతను అమరన్ కు మాత్రం అద్భుతమైన స్కోర్ ఇచ్చాడు. కథలో ఆత్మను గొప్పగా ఆవిష్కరించాడు. నాలుగో కారణం నిర్మాత కమల్ హాసన్ కమిట్ మెంట్. నిర్మాణంలో ఎక్కడా రాజీ పడకుండా కంటెంట్ నమ్మి ఖర్చు పెట్టారు.



# క్రీడలు



## ఢిల్లీ క్యాపిటల్స్ కొత్త బౌలింగ్ కోచ్‌గా మునాఫ్ పటేల్..



ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు కొత్త బౌలింగ్ కోచ్‌గా టీమిండియా మాజీ ఫాస్ట్ బౌలర్ మునాఫ్ పటేల్‌ను నియమించింది. ఈ విషయాన్ని ఢిల్లీ ఫ్రాంచైజీ మంగళవారం ప్రకటించింది. ప్రధాన కోచ్ హేమంగ్ బదానీ, క్రికెట్ డైరెక్టర్ వేణుగోపాలరావుతో పాటు ఢిల్లీ కోచింగ్ స్టాఫ్‌లో భాగంగా ఉంటారు. మునాఫ్ 2011 వన్డే ప్రపంచకప్ గెలిచిన జట్టులో సభ్యుడు. 2018లో క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఆ తర్వాత.. కొన్ని లీగ్ టోర్నమెంట్లలో పాల్గొన్నాడు. మునాఫ్ ఐపీఎల్‌లో కూడా ఆడాడు. 2008 నుండి 2010 వరకు రాజస్థాన్ రాయల్స్, 2011 నుండి 2013 వరకు ముంబై ఇండియన్స్, 2017 సీజన్‌లో గుజరాత్ లయన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు. 2013లో ఐపీఎల్ గెలిచిన ముంబై ఇండియన్స్ జట్టులో మునాఫ్ సభ్యుడు. బౌలింగ్ కోచ్‌గా నియమితులైన తర్వాత జట్టుతో కలిసి పని చేయడం ప్రారంభించాడు. న్యూఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో భారత మాజీ ఫాస్ట్ బౌలర్ ఢిల్లీ క్యాపిటల్స్ జెర్సీని ధరించి కనిపించిన వీడియోను ఢిల్లీ క్యాపిటల్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. గతంలో రికీ పాంటింగ్ స్థానంలో హేమంగ్ బదానీని ఢిల్లీ ప్రధాన కోచ్‌గా నియమించింది. జేమ్స్ హోప్స్ స్థానంలో మునాఫ్ ఢిల్లీ జట్టులోకి రానున్నాడు. పాంటింగ్ నిష్క్రమణ తర్వాత, హోప్స్ కూడా జట్టును విడిచిపెట్టాడు. ఐపీఎల్ 2025 కోసం ఆటగాళ్ల మెగా వేలం నవంబర్ 24, 25 తేదీలలో సౌదీ అరేబియాలోని జెడ్డాలో జరగనుంది. స్పిన్ ఆల్ రౌండర్ అక్షర్ పటేల్, మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్, దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మెన్ ట్రిస్టన్ స్టబ్స్, అన్‌క్యాప్డ్ వికెట్ కీపర్ బ్యాట్స్‌మెన్ అభిషేక్ పోరెల్‌లను ఐపీఎల్ తదుపరి సీజన్ కోసం ఢిల్లీ ఉంచుకుంది. వేలంలో ఢిల్లీకి రూ.73 కోట్ల పర్స్ అందుబాటులో ఉంటుంది. ఐపీఎల్ గత మూడు సీజన్లలో ఢిల్లీ జట్టు ప్లే ఆఫ్‌కు చేరుకోలేకపోయింది.

## అందరికంటే ముందొచ్చాడు.. కానీ ప్రాక్టిస్ మ్యాచ్లో కనిపించలేదు?

బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఇంకా ప్రారంభమే కాలేదు.. కానీ ఇప్పుడే ఓ టీమిండియా స్టార్ బ్యాట్స్‌మెన్ హెడ్‌లైన్స్‌లో నిలిచాడు. న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో విరాట్ వైఫల్యం చెందడంతో ఇటీవలే వార్తల్లో నిలిచాడు. ఇదిలా ఉంటే ఆస్ట్రేలియన్ మీడియాలో కోహ్లీ వస్తున్న స్పేస్ అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఆస్ట్రేలియాలోని ప్రముఖ వార్తాపత్రికల మొదటి పేజీలో విరాట్ ఫోటోనే కనిపించడం చర్చనీయాంశంగా మారింది. ఇదే కాకుండా టీమ్ ఇండియాలోని మిగిలిన ఆటగాళ్ల కంటే ముందే రావడంతో హెడ్‌లైన్స్‌లో నిలిచాడు. పెర్త్‌లో నేడు జరిగిన టీమ్ ఇండియా మొదటి ప్రాక్టీస్ సెషన్‌లో విరాట్ కోహ్లీ కనిపించలేదు. ఈ సిరీస్ కోసం టీమిండియా ఆస్ట్రేలియాలోని పెర్త్ చేరుకుంది. అక్కడ నవంబర్ 22 నుండి మొదటి టెస్ట్ మ్యాచ్ జరగనుంది. వివిధ బ్యాచ్‌లుగా టీమ్ ఇండియా ఇక్కడికి చేరుకుంది. కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్ సహా ఐదుగురు ఆటగాళ్లు ఇప్పటికే ఆస్ట్రేలియా చేరుకుని భారత్ ఎ తరపున ఆడుతున్నారన్నారు. విరాట్ మాత్రం అందరికంటే పెర్త్ కు చేరుకున్నాడు. భారతదేశం నుండి ఇతర ఆటగాళ్ళు కూడా గత 2 రోజుల్లో రెండు వేర్వేరు బ్యాచ్‌లలో ఆస్ట్రేలియా చేరుకున్నారు. వీరిలో కొందరు ఆటగాళ్లు ఈరోజు ప్రాక్టీస్ కూడా ప్రారంభించారు. అయితే టీమిండియా ప్రాక్టీస్ సెషన్ ప్రారంభం నుంచి విరాట్ కోహ్లీ కనిపిస్తాడని అంతా అనుకున్నారు. కానీ నెట్స్‌లో యశస్వి జైస్వాల్, ధృవ్ జురెల్, రిషబ్ పంత్ మరియు కెఎల్ రాహుల్ చాలా సేపు బ్యాటింగ్ చేస్తూ కనిపించగా, నవదీప్ సైనీ, ఆకాష్ దీప్, రవీంద్ర జడేజా కూడా జట్టుతో కలిసి నెట్స్‌లో సిద్ధమవుతున్నట్లు కనిపించారు. కానీ విరాట్ కోహ్లీ మాత్రం ఎక్కడా కనిపించలేదు. దీంతో కింగ్ ఫ్యాన్స్ కోహ్లీ ఎక్కడ? అని సోషల్ మీడియాలో కామెంట్లు పెడుతున్నారు. రెండో ప్రాక్టీస్ సెషన్‌లోనైనా విరాట్ పాల్గొనాలని పలువురు కోరుతున్నారు.



## ఛాంపియన్ ప్లేయర్‌పై కన్నేసిన రికీ పాంటింగ్, ప్రీతిజింటా



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 కోసం రిటెన్షన్ పేర్లు వెల్లడైన సంగతి తెలిసిందే. కేవలం ఇద్దరినే రిటైన్ చేసుకున్న పంజాబ్ కింగ్స్.. అత్యధిక పర్స్‌తో మెగా వేలంలోకి అడుగుపెట్టబోతోంది.అయితే, పంజాబ్ కింగ్స్ మెగా వేలంలో శ్రేయాస్ అయ్యర్‌పై కన్నేసినట్టు తెలుస్తోంది. మీడియా నివేదికల ప్రకారం, పంజాబ్ కింగ్స్ కొత్త ప్రధాన కోచ్ రికీ పాంటింగ్ శ్రేయాస్ అయ్యర్‌ను పంజాబ్ కెప్టెన్‌గా చేయాలని కోరుకుంటున్నాడు. రికీ పాంటింగ్, శ్రేయాస్ అయ్యర్ ఇంతకు ముందు కూడా కలిసి పనిచేశారు. ఆ సమయంలో అయ్యర్ ఢిల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా, రికీ పాంటింగ్ జట్టుకు ప్రధాన కోచ్‌గా ఉన్నారు. అయ్యర్ 2019 సంవత్సరంలో జట్టుకు కెప్టెన్ అయ్యాడు. అతను 2021 వరకు ఈ పాత్రను పోషించాడు. 2020 సంవత్సరంలో, అతను తన కెప్టెన్సీలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఫైనల్స్‌కు తీసుకెళ్లడంలో కూడా విజయం సాధించాడు. కానీ, 2021 సంవత్సరం తర్వాత, ఢిల్లీ అయ్యర్‌ను కెప్టెన్సీ నుంచి తొలగించింది. అతని స్థానంలో రిషబ్ పంత్‌కు జట్టు కెప్టెన్సీ ఇచ్చింది. దీని తర్వాత, అయ్యర్ కోల్‌కతా నైట్ రైడర్స్‌లో చేరాడు. అతని కెప్టెన్సీలో గత సీజన్‌లో, ఖఖ= మూడవసారి ఖూా ఛాంపియన్‌గా నిలిచాడు. శ్రేయాస్ అయ్యర్ అద్భుతమైన కెప్టెన్సీ లక్షణాలు కలిగి ఉన్నాడు. ఈ ఆటగాడు ముంబైకి కెప్టెన్‌గా ఉన్నాడు. అతని కెప్టెన్సీలో ఖఖ=ని ఖూా ఛాంపియన్‌గా చేశాడు. ఖఖ= జట్టు తన ఛాంపియన్ కెప్టెన్‌ను విడుదల చేస్తుందా అనేది ప్రశ్న. ఎందుకంటే ఇదే జరిగితే పంజాబ్ కింగ్స్ ఖచ్చితంగా అయ్యర్‌ను తమ జట్టులోకి తీసుకోవాలని కోరుకుంటుంది. పంజాబ్ కింగ్స్ జట్టు ఎప్పుడూ ఐపీఎల్‌ను గెలవలేదు. ప్రీతి జింటా జట్టుకు మంచి కెప్టెన్ కావాలి. గత సీజన్‌లో, శిఖర్ ధావన్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు. మిడిల్ సీజన్‌లో జితేష్ శర్మ ఈ బాధ్యతను స్వీకరించాడు. అయితే, ఈసారి పంజాబ్ కింగ్స్‌కు పూర్తి సమయం కెప్టెన్ కావాల్సి ఉంది.

## చరిత్రను తిరగరాసిన రోజు.. రోహిత్ రికార్డు దరిదాపుల్లోకి కూడా ఎవరూ రాలే!



'రోహిత్ శర్మ' పేరు చెప్పగానే ప్రతి క్రికెట్ అభిమానికి అతడి భారీ హిట్టింగే గుర్తుకొస్తుంది. భారీ సిక్సులు బాదే రోహిత్‌కు 'హిట్‌మ్యాన్' అనే ట్యాగ్ ఉంది. రోహిత్ తన దూకుడైన బ్యాటింగ్‌తో అంతర్జాతీయ క్రికెట్‌లో ఎన్నో రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ముఖ్యంగా వన్డే క్రికెట్‌లో అసాధారణమైన రికార్డులను తన పేరిట నమోదు చేశాడు. ఓ అరుదైన రికార్డు ఇప్పటికీ చెక్కుచెదరలేదు. అదే అత్యధిక వ్యక్తిగత స్కోరు. ఒకప్పుడు వన్డే క్రికెట్‌లో డబుల్ సెంచరీ చేయడం ఎవరి వల్ల కాలేదు. సయీద్ అన్వర్, చార్లెస్ కోవెంట్రీలు 194 రన్స్ వద్ద ఆగిపోయారు. 2010లో క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ డబుల్ సెంచరీ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. 2011లో వీరేంద్ర సెహ్వాగ్ డబుల్ కొట్టాడు. 2013లో ఆస్ట్రేలియాపై రోహిత్ శర్మ మొదటి ద్విశతకం (209) చేశాడు. 2014లో శ్రీలంకపై 264 పరుగులను సాధించాడు. శ్రీలంకపైనే 2017లో 208 పరుగులతో అజేయంగా నిలిచి.. మూడో ద్విశతకాన్ని ఖాతాలో వేసుకున్నాడు. ఇప్పటికీ వన్డేల్లో రోహిత్ పేరిటే అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డు ఉంది. కివీస్ మాజీ ఆటగాడు మార్టిన్ గప్తిల్ 2015లో వెస్టిండీస్ జట్టుపై 234 పరుగులు చేసినా.. రోహిత్ రికార్డును మాత్రం అందుకోలేకపోయాడు. వన్డేల్లో ఇప్పటివరకు 12 డబుల్ సెంచరీలు నమోదయ్యాయి. ఇందులో ఐదుగురు భారత బ్యాటర్లు ఉండడం విశేషం. 2014లో భారత పర్యటనకు శ్రీలంక వచ్చింది. ఐదు వన్డేల సిరీస్‌ను భారత్ 5-0 తేడాతో గెలిచింది. ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగిన నాలుగో వన్డేలో రోహిత్ శర్మ చెలరేగాడు. 173 బంతుల్లో 33 ఫోర్లు, 9 సిక్స్‌లతో ఏకంగా 264 రన్స్ చేశాడు. ఓపెనర్‌గా వచ్చిన హిట్‌మ్యాన్.. చివరి బంతికి ఔటై పెవిలియన్‌కు చేరాడు. రోహిత్ బాదుడుతో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 5 వికెట్ల నష్టానికి 404 పరుగులు చేసింది. ఛేదనలో శ్రీలంక 251 పరుగులకు ఆలౌటైంది. 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు రోహిత్‌ను వరించింది. హిట్‌మ్యాన్‌కు బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ రూ.2,64,000 చెక్ అందించింది.

## భారత్ పాక్ మ్యాచ్ రద్దైతే .. ఎవరికి నష్టం?



భారత్ పాకిస్థాన్ జట్ల మధ్య వివాదం రోజు రోజుకు ముదురుతుంది. పాకిస్థాన్‌లో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీ 2025పై భారత్ అభ్యంతరం చెబుతుంది. పాక్ వెళ్లేందుకు టీమ్ ఇండియా నిరాకరించింది. దీనిపై స్పందించిన పాకిస్థాన్ హైబ్రిడ్ మోడ్ కు సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. ప్రస్తుత పరిస్థితుల్లో కేవలం 8 జట్లతో జరిగే ఈ టోర్నీలో భారత్, పాకిస్థాన్ రెండూ లేకుండానే ఆడనున్నట్టు తెలుస్తోంది. దీని వల్ల టోర్నీలో పస ఉండదని చెప్పవచ్చు. ఎలిమినేట్ అయిన జట్టు కూడా ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్. అతిపెద్ద నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. గత కొన్నేళ్లుగా భారత్-పాకిస్థాన్ మధ్య వివాదం నడుస్తోంది, దీని కారణంగా గత 12-13 ఏళ్లుగా ఇరు జట్లు ఏ ద్వైపాక్షిక సిరీస్‌లో పాల్గొనలేదు. అయినప్పటికీ, భారత్ పాకిస్తాన్ ప్రపంచ కప్, ఆసియా కప్ వంటి టోర్నమెంట్లలో పోటీ పడుతున్నాయి. ఇది ఇరు దేశాల అభిమానులకు ఎంతోగాను ఉత్సహాన్ని ఇస్తుంది.భారతదేశం, పాకిస్తాన్ మధ్య ప్రపంచ కప్ లేదా మరేదైనా టోర్నమెంట్ మ్యాచ్ అంటే ఇరు దేశాల అభిమానులు ఎగిరి గంతేస్తారు. అలాగే భారత్-పాకిస్థాన్ మ్యాచ్ కు ఐసీసీ కూడా బాగానే డబ్బును సంపాదిస్తుంది. ×జజ ప్రసార ఒప్పందాల నుండి అత్యధికంగా సంపాదిస్తుంది. ఇండియా-పాకిస్థాన్ మ్యాచ్‌లో అడ్వర్టైజ్‌మెంట్ స్లాట్‌ల ధర అత్యధికంగా ఉంటుంది. ఈ ఏడాది జరిగిన టీ20 ప్రపంచకప్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌లో స్లాట్ సెకనుకు రూ.4 లక్షలు పలికింది. మొత్తం టోర్నీలో ఏ మ్యాచ్‌లోనూ ఇంత అత్యధిక ధర పలకపోవడం గమనార్హం. గతేడాది జరిగిన వన్డే ప్రపంచకప్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్‌ను టీవీల్లో 17.3 కోట్ల మంది వీక్షించగా, 22.5 కోట్లు మంది డిజిటల్ వీక్షకులు ఉన్నారు. భారత్-పాకిస్థాన్ మ్యాచ్ ప్రాముఖ్యత ఏమిటో చెప్పడానికి ఇది ఒక్కటి చాలు. సహజంగానే ఇది బ్రాడ్‌కాస్టర్‌కు భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టింది. ఇప్పుడు భారతదేశం-పాకిస్తాన్ మ్యాచ్ జరగకపోతే, అది ప్రసారకర్తపై ప్రభావం చూపుతుంది.

# కన్నెపల్లి గ్రామం ఐకెపి కేంద్రాని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్,వైస్ చైర్మన్ ఎండీ ఆరిఫ్



ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 12 : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు ఆదేశాల మేరకు దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రాని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్,వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్ తో పాటు,మాజీ ఎంపీటీసీ లు తోట మోహన్,ముత్తె నారాయణ,డిసిసి నెంబర్ చుంచు నగేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి బుధవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామంలో ఐకెపి కేంద్రాని ప్రారంభించడం జరిగిందని రైతులకు ఎలాంటి కష్టం కలగకుండా,ఐకెపి సెంటర్ వద్ద రైతు పండించిన వడ్లు ను కోనడం జరుగుతుంది, దళారులను నమ్మి వడ్లు అమ్మ వద్దని,రైతులకు సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, ఐకెపి సెంటర్ ఎపిఓ బ్రహ్మం తో పాటు వివిధ గ్రామాల రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠాను పట్టుకున్న పోలీసులు. ఇద్దరు అరెస్టు, రెండు సెల్ ఫోన్లు, 10.3 కిలోల గంజాయి స్వాధీనం.




తూప్రాన్, మనోహర బాద్, నవంబర్ 13. ప్రజాబలం న్యూస్ అంతర్ రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ ముఠాను మెదక్ జిల్లా మనోహర బాద్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ సుభాష్ గౌడ్, తన సిబ్బంది తో కలిసి చాక చక్యంగా వల పన్ని పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్ కై కోర్టుకు తరలించినట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మీడియా సమావేశంలో తెలిపారు.

ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి. మెదక్ జిల్లా మనోహర బాద్ మండలం జీడిపల్లి హైవే రోడ్డు అండర్ గ్రౌండ్ బ్రిడ్జి వద్ద ఒక 30 ఏళ్ల వయస్సు కలిగిన వ్యక్తి గంజాయి విక్రయిస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు తన సిబ్బంది, క్లూస్ టీం తో కలిసి వెళ్ళి చూడగా ఒక 30 ఏళ్లు కలిగిన వ్యక్తి ఒక నల్లని ప్లాస్టిక్ కవర్ పట్టుకొని ఉన్నాడు. అతను పోలీస్ లను చూడగానే అతని చేతిలోని కవర్ భ్యాగ్ ను చెట్ల పొదల్లోకి విసిరేసి పారిపోవడానికి ప్రయత్నించడం గమనించి అతన్ని పట్టుకుని విచారించగా గంజాయి విక్రయిస్తున్నట్లు ఒప్పుకోగా ఎక్కడి నుండి తెచ్చి అమ్ముతున్నావని అడుగగా శ్రీధర్ సాహు వద్ద నుంచి కిలో చొప్పున కొని ఇక్కడ అమ్ముతున్నానని తెలిపారు. అతన్ని వెంటపెట్టుకొని శ్రీధర్ సాహు వద్ద కు వెళ్లి విచారించగా మంచం కింద ఉన్న జిబ్ బ్యాగ్ నుంచి 6 బ్రౌన్ కలర్ ప్యాకెట్లు తీసి ఇచ్చాడని తెలిపాడు. అనంతరం రంజాన్ కుమార్, శ్రీధర్ సాహు లను అరెస్టు చేసి, రెండు సెల్ ఫోన్లు, 10.3 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి వ్యాపారం నిర్వహిస్తున్న ఇద్దరూ దండుపల్లి ఐటిసి పైపుల కంపని డ్రైవర్లు గా పని చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తోపాటు తూప్రాన్ డిఎస్పీ వెంకట్ రెడ్డి, సిఐ రంగ కృష్ణ, ఎస్ ఐ లు సుభాష్ గౌడ్, శివానందం, పోలీస్ కానిస్టేబుల్ లు ప్రసాద్, అనిల్, శ్రీనివాస్ గౌడ్, భిక్షపతి లు పాల్గొన్నారు . ఈ కేసులో పాల్గొన్న డీఎస్పీ వెంకట్ రెడ్డి, సీఐ రంగాకృష్ణ గౌడ్ ఎస్ఐ సుభాష్ గౌడ్ , శివానందములను , కానిస్టేబుల్ ప్రసాద్ అనిల్, శ్రీనివాస్ గౌడ్ పోలీస్ లను మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి గారు అభినందించారు.

## ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పై అసత్య ఆరోపణలు మానుకుని నియోజకవర్గం అభీవృద్ది కోసం సహకరించాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు రాఘునాథ్ వెరబెల్లికు కాంగ్రెస్ నేతలు సూచించారు



ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 12 : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుపై అసత్య ఆరోపణలు మానుకుని నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ రావుకు కాంగ్రెస్ నేతలు సూచించారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మంచిర్యాల, నస్పూర్ మున్సిపల్ చైర్మన్ లు రావుల ఉప్పలయ్య, సూరిమిల్ల వేణు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్,హాజిపూర్ మండల అధ్యక్షుడు తోట రవి మాట్లాడారు. రఘునాథ్ రావు ఎమ్మెల్యేపై తప్పుడు ఆరోపణలకు స్వస్తి పలకక పోతే మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు పట్టిన రాజకీయ సమాధి తప్పదన్నారు. ఎమ్మెల్యే కు చట్టంపై,ప్రభుత్వ నిబంధనలపై గౌరవం ఉందని తెలిపారు. ఇంజనీర్లా వ్యవహరిస్తున్నాడని విమర్శలు చేయడం తగదని,ఎమ్మెల్యే ఏ వన్ కాంట్రాక్టర్ గా పని చేసిన అనుభవం ఉందన్నారు. ఓటు వేయలేదనే అక్కసుతో మార్కెట్ రోడ్డు లో కూల్చివేతలు చేస్తున్నారనే ఆరోపణలు విడ్డురంగా ఉన్నాయని విమర్శించారు. ఓట్లు ఎవరికి వేశారో ఎలా తెలుస్తుందో విద్యావంతుడైన రఘునాథ్ రావు చెప్పాలని అన్నారు. రోడ్డుపై అక్రమ నిర్మాణాలు ఉన్నందునే వాటిని తొలగిస్తున్నారని తెలిపారు.

శ్రీరాంపూర్ లో పది ఎకరాల స్థలంలో డంప్ యార్డు నిర్మాణం కోసం అటవీశాఖ అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నారని చెప్పారు. 63వ జాతీయ రహదారి నిర్మాణం మాస్టర్ ప్లాన్ మార్పు వెనుక రఘునాథ్ రావు హస్తం ఉందని ఇదే విషయమై పలుమార్లు ఢిల్లీకి వెళ్లాడని ఆరోపించారు. మంచిర్యాల అభివృద్ధి కోసం ఎమ్మెల్యే కృషి చేస్తుంటే బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు కుమ్మక్కై తప్పుడు విమర్శలకు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు తుమ్మల నరేష్,మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్యుమరేటర్లు డాక్యుమెంట్లు చూసి తప్పులు జరుగకుండా ప్రొఫార్మాలను పూరించాలి జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్




ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నవంబర్ 13:సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో సర్వేకు వచ్చే సమయాన్ని ముందుగానే కుటుంబాలకు తెలిపి, అవసరమైన డాక్యుమెంట్లను అందుబాటులో %ణజ% ఉంచుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ మేడ్చేల్ మల్కాజిగిరి జిల్లా సర్వే నోడల్ అధికారులకు సూచించారు.

బుధవారం మేడ్చేల్ కలెక్టరేట్ జిల్లా విసి హాల్ లో కుటుంబ సర్వే, ధాన్య సేకరణ అంశాల పై మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం తో కలిసి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ప్రత్యేక అధికారి హెూదాలో దివ్యా దేవరాజన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అందుబాటులో లేని కుటుంబ సభ్యులకు ముందుగానే సర్వే సమయాన్ని, అవసరమైన డాక్యుమెంట్లను అందుబాటులో పెట్టు కునేలా ఎన్యుమరేటర్ల ద్వారా ఇంటింటికి తెలిపేందుకు చర్యలు తీసుకోవాలని సర్వే నోడల్ అధికారులకు సూచించారు. ఎన్యుమరేటర్లు డాక్యుమెంట్లు చూసి తప్పులు జరుగకుండా ప్రొఫార్మాలను పూరించాలని, ఏదైన సందేహం ఉంటే సూపర్ వైజర్, నోడల్ అధికారి దృష్టికి తీసుకురావలని సూచించారు. ఒక ప్రణాళిక ప్రకారం షెడ్యూల్ చేసుకొని సర్వే నిర్వహించాలన్నారు. ఈ జిల్లాలో వలసదారులు ఎక్కువగా ఉన్నందున వారు స్వచ్ఛంధంగా కోరిన చోట నమోదు చేయించాలన్నారు. ఎన్యుమరేటర్లు కుటుంబ సభ్యులతో సౌమ్యంగా మాట్లాడి సమాధానలు తెలుసుకుంటూ, ప్రత్యేక్షంగా పరిశీలించిన అంశాలను ప్రొఫార్మాలో కొంత వరకు పూరించాలని అన్నారు. సర్వే నిర్వహణలో కలిగే సమస్యలను నోడల్ అధికారులు చొరవ తీసుకొని పరిష్కరించాలన్నారు. అంతకు ముందు జిల్లా నోడల్ అధికారులతో తమ పరిధిలో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే వివరాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఎదురయ్యే ఇబ్బందులను, సమస్యలను నోడల్ అధికారులతో అడగి తెలుసుకున్నారు.

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సమగ్ర సమాచారాన్ని ప్రత్యేక అధికారి దివ్య దేవరాజన్ కు మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సవివరంగా వివరించారు. జిల్లాలో గ్రూప్ -3 పరీక్షలు ఉన్నందున, సర్వే పూర్తి కావడానికి ఇంకా కొంత సమయం అవసరమవుతుందని కలెక్టరు తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి, ఆర్డిఓలు సైదులు, శ్యాం ప్రకాష్, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖధికారి స్వర్ణలత, జిల్లా వ్యవసాయ శాఖాధికారి చంద్రకళ, జిల్లా పౌర సరఫరా డిఎం సుగుణబాయి, జిల్లాయువజన అధికారి గోపాల్ రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి, జిల్లా పరిశ్రమలశాఖాధికారి ప్రశాంత్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి బాబు మోసిస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టరేట్ లోని ఇందిరామహిళా శక్తి క్యాంటీన్ ను పరిశీలించి, పదార్ధాలను రుచి చూసారు.

## దండేపల్లిలో బిజెపి పార్టీ ఎన్నికల సంయుక్త సమావేశం



ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 12 : దండేపల్లి బిజెపి మండల అధ్యక్షుడు గోపతి రాజయ్య ఆధ్వర్యంలో పార్టీ ఎన్నికల సంయుక్త సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. బుధవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్ పాల్గొని మాట్లాడిన విషయాలు ఏమనగా అన్ని గ్రామాలలో బూత్ కమిటీలకు అరువత వచ్చేల చేయటానికి ప్రతి శక్తి కేంద్రానికి సమయోజకుడ్ని నియమించడం జరిగింది. సంయోజకులు బూత్ వైజ్ గా తిరిగి అన్ని బూతులకు కృషిచేసి బూత్ కమిటీలను నిర్మాణం చేయాలని పిలుపునియ్యడం జరిగింది. అంతేకాకుండా ఈ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాకముందు ఎన్నో మాయ మాటలు చెప్పి ప్రజల ఓట్లను దండుకొని ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ డిసెంబర్ నాటికి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఏ ఒక్క సమస్యను కూడా పరిష్కరించలందువలన దండేపల్లి మండలం నుంచి రైతుల పక్షాన కలెక్టర్ ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పి ఈ సందర్భంగా మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మండల సంయోజకులుమాధవరపు రమణ రావు,మండల ఇంచార్జి గుండా ప్రభాకర్, మండల ప్రధాన కార్యదర్శి సీపిరిశెట్టి శ్రీనివాస్,ఎంబడి సురేందర్,సభ్యత కన్వీనర్ కర్నాల కిషన్,కో కన్వీనర్ ప్రతిపాక సంతోష్, దుమ్మని సత్తయ్య, నాయకులు చిర్ల వెంకటేశ్వర్లు,చుంచు లక్ష్మీనారాయణ,బోడ నరిసింగ్ నాయక్, గడికొప్పుల సురేందర్, గుండా రవీందర్,మల్యాల రమేష్,బోర్లగుంట వెంకటేష్,బోడ సత్యనారాయణ,దొమ్మటి వెంకటేష్,కోడి రాజేష్, పంచెర్పుల సత్యం, మోర్పుటాల సంజీవ్,
జిల్లా అధ్యక్షులు సమక్షంలో వెలగనూరు గ్రామానికి చెందిన పంచెర్పుల బుచ్చన్న చుంచు నాగయ్య,చుంచు తిరుపతి,చుంచు రామలింగు,వారిని బిజెపి జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.

## ఏడు నెలల 10 రోజుల్లో రూ.12 లక్షల కోట్ల పన్ను

ముంబై నవంబర్ 13, (న్యూస్ పల్స్)దేశంలోని పన్ను చెల్లింపుదారులు తమ బాధ్యతలను చక్కగా నిర్వర్తిస్తున్నారు. అంతేకాకుండా పన్నుల చెల్లింపు విషయంలోనూ రికార్డుల మీద రికార్డులు సృష్టిస్తున్నారు. గణాంకాలను పరిశీలిస్తే.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 224 రోజుల్లో ప్రతి గంటకు సగటున రూ.225 కోట్లు జమ అయ్యాయి. అంటే ఏడు నెలల 10 రోజుల్లో రూ.12 లక్షల కోట్లకు పైగా పన్ను జమ అయింది. ఇందులో రూ. 5 లక్షల కోట్లకు పైగా కార్పొరేట్ పన్ను, రూ. 6.50 లక్షల కోట్ల కంటే ఎక్కువ నాన్-కార్పొరేట్ పన్నులు ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పన్ను రూపంలో ప్రభుత్వ ఖజానాలో ఎంత డబ్బు పెట్టుబడి పెట్టారో కూడా ఈ కథనంలో చూద్దాంఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి నవంబర్ 10 వరకు నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు 15.41 శాతం పెరిగి రూ.12.11 లక్షల కోట్లకు చేరుకున్నాయి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ టాక్సెస్ (అఃఆ) డేటా ప్రకారం? ఇందులో రూ. 5.10 లక్షల కోట్ల నికర కార్పొరేట్ పన్ను, రూ. 6.62 లక్షల కోట్ల నాన్-కార్పోరేట్ పన్ను (వ్యక్తులు, హెచ్ యూఎఫ్ లు, సంస్థలు చెల్లించే పన్నులతో సహా) ఉన్నాయి. ఇతర పన్నుల కింద రూ.35,923 కోట్లు వచ్చాయి. డేటా ప్రకారం.. ఏప్రిల్ నుండి నవంబర్ 10 వరకు స్థూల ప్రత్యక్ష పన్ను వసూళ్లు 21.20 శాతం పెరిగి రూ.15.02 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈ కాలంలో రూ.

2.92 లక్షల కోట్ల విలువైన రీఫండ్‌లు జారీ చేయబడ్డాయి. ఇది ఏడాది క్రితం కంటే 53 శాతం ఎక్కువ. రీఫండ్‌ల కోసం సర్దుబాటు చేసిన తర్వాత, నికర ప్రత్యక్ష పన్ను వసూళ్లు (కార్పొరేట్, నాన్-కార్పొరేట్, ఇతర పన్నులతో సహా) సుమారు రూ. 12.11 లక్షల కోట్లుగా ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో రూ. 10.49 లక్షల కోట్ల కంటే 15.41 శాతం ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ప్రత్యక్ష పన్నుల ద్వారా రూ.22.12 లక్షల కోట్లు సేకరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది గత ఆర్థిక సంవత్సరం కంటే 13 శాతం ఎక్కువ.

అదే సమయంలో, ప్రభుత్వం 2024 ఆర్థిక సంవత్సరానికి కేంద్రం స్థూల పన్ను ఆదాయాన్ని రూ. 34.4 లక్షల కోట్లకు సవరించింది. ఇది 2024 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనా కంటే దాదాపు రూ. 1 లక్ష

కోట్లు ఎక్కువ. 2025ఆర్థిక సంవత్సరం అంచనాలకు సంబంధించి, ప్రభుత్వం 11.7 శాతం పెరుగుదలతో రూ. 38.4 లక్షల కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. పన్నుల ద్వారా రాబడి లక్ష్యం ఆదాయపు పన్నులో 16.1 శాతం పెరుగుదల, కార్పొరేట్ పన్నులో 10.5 శాతం పెరుగుదల , కస్టమ్ డ్యూటీలో 8.7 శాతం పెరుగుదల కనిపిస్తుంది. 2024 ఆర్థిక సంవత్సరానికి సవరించిన అంచనాలతో పోలిస్తే, జీఎస్టీ వసూళ్ల లక్ష్యం 11 శాతం పెరిగి రూ.10.6 లక్షల కోట్లకు చేరుకుంది

# కొర్విచెల్మ గ్రామం ఐకెపి కేంద్రాని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్,వైస్ చైర్మన్ ఎండీ ఆరిఫ్



ప్రజాబలం దండేపల్లి మండల రిపోర్టర్ నవంబర్ 12 : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సాగర్ రావు ఆదేశాల మేరకు దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో ఐకెపి కేంద్రాని ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రేమ్ చంద్,వైస్ చైర్మన్ ఎండి ఆరిఫ్ తో పాటు,మాజీ ఎంపీటీసీ,ముత్తె రాజన్న,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముద్దసాని వేణు, యూత్ కాంగ్రెస్ యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ముత్తె వేంకటేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి బుధవారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...దండేపల్లి మండలంలోని కొర్విచెల్మ గ్రామంలో ఐకెపి కేంద్రాని ప్రారంభించడం జరిగిందని రైతులకు ఎలాంటి కష్టం కలగకుండా,ఐకెపి సెంటర్ వద్ద రైతు పండించిన వడ్లు ను కోనడం జరుగుతుంది, దళారులను నమ్మి వడ్లు అమ్మ వద్దని,రైతులకు సూచించారు.ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐకెపి సెంటర్ సభ్యులు, గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనకు సమాచారం ఇవ్వండి - జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి




మెదక్ తూప్రాన్ నవంబర్ 13 ప్రాజబలం న్యూస్ :-మెదక్ జిల్లాలో గంజాయి మత్తు పదార్థాల వాడకాన్ని నిర్మూలించడానికి ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి కోరారు. తల్లిదండ్రుల పర్యవేక్షణ లేక చాల మంది మైనారిటీ తీరని పిల్లలు గంజాయికి అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని చెప్పారు. తూప్రాన్, మనోహర బాద్ మండలాల్లో ఇటీవల పెద్ద మొత్తంలో గంజాయి పట్టుబడటం, దాన్ని వాడుతున్న వారు మైనారిటీ తీరని 18 ఏళ్ల లోపు వయసున్న పిల్లలే ఉండడం విచారించాల్సిన విషయమన్నారు. గంజాయితాగుతున్న విషయం పిల్లల తల్లితండ్రులకు, బస్తివారికి తెలిసినా బయటకు చెప్పకుండా దాచేస్తున్నారని,ముదిరిన తర్వాత పోలీసులను సంప్రదిస్తున్నారని అన్నారు. యువకులు చాలా మంది పనీ పాటా లేకుండా తిరుగుతున్నారని,విద్యారులు కాలేజి అయిన తర్వాత ఇంటివద్ద ఊరికనే ఉంటూ ఇలాంటి మత్తు పదార్థాలకు ఆకర్షితులవుతున్నారని ఎస్పి తెలిపారు.ఒకరు అలవాటు చేసుకొని మిగతా స్నేహితులకు కూడా అలవాటు చేస్తుండడం వల్ల గంజాయి వాడకం వ్యాపిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం గంజాయి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, అరికట్టడానికి ప్రత్యేక బృందాలు కూడా పనిచేస్తున్నాయని ఆయన తెలిపారు. గంజాయి నిర్మూలన అందరి బాధ్యత అని భావించి పోలీసులకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చే వ్యక్తుల పేర్లను గోప్యంగా ఉంచుతామని జిల్ల ఎస్పీ తెలిపారు.గంజాయి మత్తు పదార్థం వ్యవహారంలో ఎంతటి స్థాయి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకట్ రెడ్డి,
సీ ఐ రంగ క్రిష్ణ, ఎస్ ఐ శివానందం,సుభాష్ గౌడ్ పోలీస్ సిబ్బంది కూడా ఉన్నారు.

# సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 13** : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మున్సిపల్ పరిధిలో గల 11, 23 వార్డులలో సర్వే ప్రక్రియ కొనసాగుతున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రక్రియలో భాగంగా ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన బ్లాక్లలోని అన్ని కుటుంబ సభ్యుల వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు.సర్వే కొరకు ప్రభుత్వం నిర్ధేశించిన నమూనాలోని ప్రతి అంశానికి సంబంధించి వివరాలు సేకరించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నమోదు చేయాలని తెలిపారు.సామాజిక, ఆర్థిక, విద్య, వైద్య, రాజకీయ, కుల సర్వే ప్రక్రియలో భాగంగా పూర్తి స్థాయిలో కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని తెలిపారు. సర్వే నిర్వహించే ప్రాంతంలో ముందు రోజు సంబంధిత కుటుంబ సభ్యులకు సమాచారం అందించాలని, ఇంటి యజమానులు అవసరమైన పత్రాలతో హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం 23వ వార్డులో కొనసాగుతున్న అమృత్ 2.0 పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు తూప్రాన్ పట్టణంలో ఫూట్ పాత్ పై పెట్టిన వస్తువులను తొలగించిన మున్సిపల్ సిబ్బంది.




**తూప్రాన్, నవంబర్, 13.** **ప్రజాబలం న్యూస్ మెదక్** జిల్ల తూప్రాన్ పట్టణంలో దుకాణాల ముందు యజమానులు పెట్టిన వస్తువులను మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది బుధవారం ఉదయం తొలగించారు. ఇక మీదట ఎవరైనా దుకాణాల ముందు గల ఫూట్ పాత్ పై ఎలాంటి వస్తువులు పెట్టిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి షాప్ తిరిగి యజమానులకు తగిన విధంగా సూచనలు సలహాలు ఇచ్చారు. ఇక మీదట ఎవరు కూడా ఫూట్ పాత్ లపై ఎలాంటి వస్తువులు కానీ, చిన్న చిన్న దుకాణాలు పెట్టవద్దని కమిషనర్ ఆదేశాలు జారీ చేయడం తోపాటు చర్యలు తీసుకుంటారని తెలిపారు. అలాగే వ్యాపారులు ఫూట్ పాత్ పై వస్తువులు పెట్టితే వాటిని సీజ్ చేసి ట్రాక్టర్ లో మున్సిపల్ ఆఫీస్ కు తరలించడం తో పాటు జరిమాన విధిస్తారని తెలిపారు. అలాగే వ్యాపారులు ప్లాస్టిక్ కవర్లు వాడితే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది మధు, వెంకటేష్, ఇర్ఫాన్ , వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించి రైతులు లబ్ధి పొందాలి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 13 :** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం జిల్లాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు వారి వరి పంటను విక్రయించి కనీస మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, తహశిల్దార్ శ్రీనివాస్, నస్పూర్ మున్సిపల్ కమీషనర్ సతీష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు అదనంగా 500 రూపాయల బోనస్ ఇవ్వడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో సన్నరకం, దొడ్డురకం వడ్లను వేర్వేరుగా కొనుగోలు చేయడం జరుగుతుందని, ధాన్యం కొనుగోలు చేసిన రైతులకు కొనుగోలు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. క్వింటాల్ ఏ గ్రేడ్ రకానికి 2 వేల 320 రూపాయలు, సాధారణ రకానికి 2 వేల 300 రూపాయలు చెల్లించడం జరుగుతుందని, కొనుగోలు చేసిన వెంటనే రైతుల వివరాలు ట్యాబ్లలో నమోదు చేసి 48 గం?ల లోగా నగదు సంబంధిత రైతు ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే సమయంలో నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, కొనుగోలు కేంద్రాలలో రైతుల సౌకర్యార్థం మౌళిక వసతులు కల్పించడం జరిగిందని, కొనుగోలు కేంద్రాలలో తూకం, తేమ యంత్రాలు, త్రాగునీరు, నీడ, గన్ని సంచులు, టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం తీగల్ పహాడ్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా రంగంలో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. ఉన్నత విద్యను 10వ తరగతి పునాది లాంటిందని, పోటీ పరీక్షలలో వచ్చే కొన్ని ప్రశ్నలు 10వ తరగతి పాఠ్యాంశాలలోనివే అని అన్నారు. విద్యార్థులు ఇష్టపడి ఏకాగ్రతతో చదివి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం నిర్వహించినప్పుడు విద్యార్థులు వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యేలా చూడాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని సదుపాయాలతో నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉపాధ్యాయులు విధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కార్యచరణ ప్రకారంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో పాఠ్యాంశాలు బోధించాలని, చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొత్త ప్రకాశ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి** కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొత్త ప్రకాశ్ ను 2024-2026 సంవత్సరాల పదవి కాలానికి గాను ఆర్గనైజింగ్ సెక్రటరీ గా కొత్త ప్రకాశ్ ను జిల్లా అధ్యక్షులు కన్న కృష్ణ నియమిస్తూ నియామక పత్రం తొడుపునూరి తిరుపతి ద్వార బుదవారం అందచేసారు. తన నియామకానికి సహకరించిన అద్యక్షులు కన్న కృష్ణ, ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వేంకటేశం, కోశాధికారి పడమటింటి శ్రీనివాస్, అవోప రాష్ట్ర సలహా దారుడు గంజి స్వరాజ్ బాబు లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సంఘ అభివృద్ధి కి కృషి చేస్తానని ప్రకాశ్ తెలిపారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి లు పీవి రాజ్ కుమార్, బెతి మహేందర్ రెడ్డి, జిల్లా అవోప అధ్యక్ష, కార్యదర్శులు పివి రామకృష్ణ, కొండూరి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాదులు ఎస్ జనార్ధన్ గౌడ్, యన్ నరేందర్, జి శ్రీనివాస్ గౌడ్, కె శ్రవణ్ కుమార్, డివి రమణ, జి విలాస్ రావ్, కె నర్సింహ రెడ్డి, వేణు గోపాల్, కె పర్శరాములు, శ్రీనివాస్ తదితరలు కొత్త ప్రకాశ్

